TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక




శనివారం ఫిబ్రవరి 7, 2026 | సంపుటి :01 | సంచిక :22 | రంగారెడ్డి | గున్నాల లావణ్య | పేజీలు -12 | వెల-5

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

## ప్రజలే మిమ్మల్ని వద్దనుకున్నారు..

**ప్రశాంత్ కిశోర్‌కు సుప్రీం చురకలు**



ప్రశాంత్ కిశోర్ కు చెందిన జన్ సురాజ్ పార్టీకి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. గతేడాది బిహార్‌లో జరిగిన ఎన్నికల ఫలితాన్ని సవాల్ చేస్తూ ఆ పార్టీ వేసిన పిటిషన్‌ను అత్యున్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ సందర్భంగా ప్రజలే మీ పార్టీని వద్దనుకున్నారంటూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చురకలంటించారు. ఇప్పుడు ఈ న్యాయవేదికను ప్రచారానికి వాడుకుంటున్నారా అని ప్రశ్నించారు.అసెంబ్లీ ఎన్నికల్లో 238 స్థానాల్లో పోటీకి దిగిన ప్రశాంత్ కిశోర్ పార్టీ.. ఒక్క సీటు కూడా దక్కించుకోలేకపోయింది.

2లో..

## ఇంటర్నెట్ చీప్ అని..

### సమయం వృథా చేసుకోకండి: విద్యార్థులతో మోదీ



పరీక్షల ముందు ఒత్తిడిలో ఉండే విద్యార్థుల్లో సరికొత్త ఉత్సహాన్ని నింపేలా పరీక్షాపే చర్చా కార్యక్రమం ద్వారా ప్రధానమంత్రి నరేంద్రమోదీ వారితో మాట్లాడుతున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది కూడా ఆయన విద్యార్థులతో ముచ్చటించారు. ఆ సందర్భంగా వారు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. ఆ కార్యక్రమానికి సంబంధించిన వీడియోను శుక్రవారం మోదీ ఎక్స్ వేదికగా షేర్ చేశారు. "పరీక్షలను సానుకూలంగా, ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవడం గురించి విద్యార్థులతో అద్భుతమైన చర్చ జరిగింది" అని రాసుకొచ్చారు. అలాగే ఈ వీడియోను అందరూ చూడాలని సూచించారు.

2లో..

### చైనాకు వెళ్తున్న నౌక.. మర్చంట్ నేవీ అధికారి అదృశ్యం..!



మారిషస్ సమీపంలో ఓ నౌకలో విధుల్లో ఉన్న భారత్‌కు చెందిన మర్చంట్ నేవీ అధికారి అదృశ్యమయ్యారు. ఈ విషయంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే జోక్యం చేసుకోవాలని బాధితుడి కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఆ అధికారిని ఒడిశాకు చెందిన సార్థక్ మహాపాత్రోగా గుర్తించారు. బాధితుడి కుటుంబసభ్యులు పేర్కొన్న వివరాల ప్రకారం.. గతేడాది జులైలో ఒక ప్రైవేట్ షిప్పింగ్ కంపెనీలో సార్థక్ ఉద్యోగంలో చేరారు.

2లో..

## 800 మంది మిస్సింగ్ వార్తలు.. స్పందించిన దిల్లీ పోలీసులు

దిల్లీలో 800 మందికి పైగా మిస్ అయ్యారంటూ ఆంగ్ల మీడియాలో పెద్దఎత్తున కథనాలు వచ్చాయి . 15 రోజుల వ్యవధిలోనే వారంతా అదృశ్యమయ్యారని వాటి సారాంశం. ఆ వార్తలపై తాజాగా దిల్లీ పోలీసులు స్పందించారు. "దిల్లీలో వ్యక్తులు తప్పిపోతున్నారనే వార్తలకు పెయిడ్ ప్రమోషన్స్ కారణమని మేం గుర్తించాం.



2లో..

## జిన్నారంను మున్సిపాలిటీ చేసి భారం మోపిన కాంగ్రెస్

- పన్నుల భారం మోపినోళ్లకు ఓటేద్దామా చెప్పండి
- కాంగ్రెస్‌ను ఓడిస్తేనే బతుకుల బాగుపడతాయి
- మున్సిపల్ ప్రచారంలో నిలదీసిన హరీష్ రావు



2లో..

## హైదరాబాదు నగర అభివృద్ధికి రెండేళ్లలో 20వేల కోట్లు



- మహానగరం ప్రపంచంలో మేటి నగరాలతో పోటీ పడుతుంది
- 27 మునిసిపాలిటీల విలీనం చారిత్రాత్మక నిర్ణయం
- ప్రాపర్టీ ఎగ్జిబిషన్ షో లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాదు నగరాభివృద్ధికి ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాల వ్యవధిలోనే 20వేల కోట్లు కేటాయించాం, ఇందులో అనేక పనులు పూర్తికాగా మరికొన్ని పనులు ప్రగతిలో ఉన్నాయని, ఈ తరహాలో హైదరాబాదు నగర అభివృద్ధికి నిధులు కేటాయించడం రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ జరగలేదని డిప్యూటీ సీఎం తెలిపారు. శుక్రవారం హైటెక్స్ లో క్రెడాయ్ ప్రాపర్టీ ఎగ్జిబిషన్ షో సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. జిహెచ్ఎంసి పరిధిలో 1950.52 కోట్లు, మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు పరిధిలో 12,500 కోట్లు, నగర పరిధిలో 4,3365 కోట్ల రూపాయలు కేటాయించినట్లు తెలిపారు. హైదరాబాదు నగరం పెట్టుబడులు, ప్రతిభ, జీవన ప్రమాణాల్లో నాణ్యత విషయంలో దేశంలోని నగరాలతోనే మాత్రమే కాదు ప్రపంచంలోని అగ్ర నగరాలతో హైదరాబాద్ మహానగరం పోటీ పడుతుందని డిప్యూటీ సీఎం వివరించారు.హైదరాబాద్ మహానగరం చుట్టుపక్కల ఉన్న 27 పట్టణ స్థానిక సంస్థలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేయడం ఓ చారిత్రాత్మక నిర్ణయమని డిప్యూటీ సీఎం అభివర్ణించారు. ఈ గొప్ప నిర్ణయం ద్వారా నగరంలోని పౌరులకు ఒకే విధమైన పౌర సేవలు, సమగ్ర ప్రణాళిక, ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఒకే అభివృద్ధి దృక్పథం సాధ్యం అయ్యాయి అన్నారు. ఈ రోజు హైదరాబాద్ దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న, పెట్టుబడులకు అనుకూలమైన నగరాలలో ఒకటిగా నిలుస్తోంది. ఇది యాదృచ్ఛికంగా జరిగినది కాదు. దశాబ్దాల పాటు సాగిన సంస్థాగత నిర్మాణం, ప్రజాస్వామ్య పాలన, మరియు సమగ్ర అభివృద్ధిపై ప్రజా ప్రభుత్వం నిబద్ధత ఫలితమే ఇది అన్నారు. ఈ రోజు మన అభివృద్ధి గతంలోని దూరదృష్టి గల నాయకత్వం వేసిన బలమైన పునాదులపై నిలబడి ఉంది, ప్రస్తుత ప్రభుత్వం పారదర్శకత, బాధ్యతాయుత పాలన, ప్రజాకేంద్రిత పాలనపై పెట్టిన దృష్టి ఈ పునాదులను మరింత బలోపేతం చేస్తుందని

### మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రచారం యాక్టివ్‌గా లేదు: కవిత



హైదరాబాద్: బీసీల అంశంలో బీఆర్ఎస్ పార్టీ ఏనాడూ చిత్తశుద్ధితో వ్యవహరించలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో ఆ పార్టీకి ఓటు వేయాలో.. వద్దో.. బీసీలు ఆలోచించుకోవాలన్నారు. హైదరాబాద్‌లో మీడియాతో కవిత మాట్లాడారు. పెద్ద నాయకులు బీఆర్ఎస్ పార్టీని గాలికి వదిలేశారా? అని ప్రశ్నించారు.

2లో..

### శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ నెయ్యితో అపవిత్రం చేశారు

- జగన్ పాలనలో అడుగడుగునా కల్తీ రాజ్యమేలింది
- భక్తుల మనోభావాలను వైకాపా దారుణంగా దెబ్బతీసింది
- ప్రసాదంలో రసాయనాలు, జంతువుల కొవ్వు వాడినట్లు నివేదికలు
- టీటీడీ టెండర్ నిబంధనలను తమకు నచ్చినట్లు మార్చుకున్నారు




2లో..

### ఆరు రోజులుగా హడలెత్తించిన పెద్దపులి ఎట్టకేలకు చిక్కింది



కడియం: ఆరు రోజులుగా స్థానికులకు కంటి మీద కునుకు లేకుండా చేసిన పెద్దపులి ఎట్టకేలకు చిక్కింది. తూర్పుగోదావరి జిల్లా రాయవరం మండలంలోని కూర్మాపురంలో అటవీ సిబ్బందికి పెద్ద పులి చుక్కలు చూపించింది. శుక్రవారం ఉదయం కూర్మాపురంలోని పాడుబడిన ఇంట్లో పులి గాండ్రింపులు వినిపిస్తున్నట్లు స్థానికులు చెప్పడంతో అటవీ శాఖ సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. పులిని బంధించేందుకు నిపుణులు, అటవీశాఖ సిబ్బంది తుపాకీలో మత్తు ఇంజక్షన్ లోడ్ చేసి షూట్ చేసేందుకు యత్నించారు. ఈ క్రమంలో అది బెదిరిపోయి పాడుబడిన ఇంటి నుంచి సమీపంలోని పొలాల్లోకి వెళ్లింది. పెద్ద పులి సంచారం, గాండ్రింపులతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఎట్టకేలకు సాయంత్రానికి కొత్త చెరువు వద్ద.. మత్తు ఇంజక్షన్‌తో షూట్ చేసి పులిని బంధించారు.

### హిందూ ధర్మంపై దాడి జరిగితే హిందువులంతా గొంతెత్తాలి: పవన్



అమరావతి: మన హిందూ ధర్మాన్ని మనమే రక్షించుకోవాలని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ప్రతి భక్తుడికీ ధర్మాన్ని కాపాడే బాధ్యత ఉందని 'ఎక్స్'లో పోస్టు చేశారు.

"దేవుళ్లను ఎవరైనా అవమానిస్తే హిందువులు వ్యక్తిగతంగానే బాధపడతారు. ఎవరు చేసిన కర్మ వారే అనుభవిస్తారని భావిస్తారు. హిందువుల్లో ఈ ఉదాసీన వైఖరి మారాలి. కుల, ప్రాంత, భాష విభేదాలున్నా హిందూ ధర్మం ఒక్కటే. హిందూ ధర్మంపై దాడి జరిగితే హిందువులంతా గొంతెత్తాలి. మన ధర్మాన్ని మనమే రక్షించుకోవాలి. హిందూ ధర్మాన్ని కాపాడుకోవడం ఎవరికీ వ్యతిరేకం కాదు" అని పవన్ సంచలన ట్వీట్ చేశారు.

### రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో పడకండి

**కార్యకర్తలకు కెటిఆర్ పిలుపు**



2లో..

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శనివారం ఫిబ్రవరి 7, 2026

# సంపాదకీయం

## వాణిజ్యం సరే.. విజ్ఞానం సంగతేమిటి?

కొన్ని కీలక ఘటనలను గుర్తుంచుకోవటం అందరికీ అవసరమే! వ్యక్తుల జీవితాల్లోనూ, దేశాల చరిత్రల్లోనూ అలాంటి ఘటనలు తప్పనిసరిగా ఉంటాయి. స్వేచ్ఛ, సమానత్వం, సౌహార్ధం అనే భావాలు రాజకీయాలకు పునాదులు కావాలని చాటిచెప్పిన ఫ్రెంచ్ విప్లవం (1789) అలాంటిదే. బ్రిటీషు వలసపాలనను ఎదిరించి స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్న అమెరికన్ విప్లవమూ (1776) అలాంటిదే. రష్యన్ అక్టోబర్ (1917) విప్లవమూ అదే కోవలోదే. ఆ మూడు విప్లవాలు కలిగించిన భావాలు ఎన్నో ఎగుడుదిగుడులను చూసినా ప్రపంచాన్ని ఇప్పటికీ ప్రభావితం చేస్తూనే ఉన్నాయి. ఆధునిక రాజ్యాంగాలన్నీ ఈ భావాల ఆధారంగానే రూపొందాయి. ఇవన్నీ అందరికీ తెలిసిన అసాధారణ సంఘటనలు.ఎంతో ప్రాచుర్యాన్ని సంపాదించుకున్న ఈ ఘటనలకు భిన్నమైనవీ ఉంటాయి. వాటికి ఇప్పుడిప్పుడే ప్రాధాన్యం లభిస్తోంది. 1820వ సంవత్సరం అలాంటి ఘటనకు సూచికగా మిగిలిపోయింది. ఆ ఏడాదిలో ప్రజలు విస్తృతంగా పాల్గొని ఎలాంటి విప్లవాన్నీ విజయవంతం చేయలేదు. కానీ ఒక మహా ఆర్థిక పరిణామానికి కొండగుర్తుగా మాత్రం అది నిలిచిపోయింది. ఆ ఏడాది నాటికి చైనా, భారత్ ఆర్థిక వ్యవస్థలు ప్రపంచంలో అగ్రస్థానాన్ని కోల్పోయాయి. యూరప్ ఆధిపత్యం అన్నింటా మొదలైంది. అమెరికా ఆ దిశగా అడుగులు వేయటమూ ఆరంభమైంది. ఎంతో ప్రగతితో, ఎన్నో యుద్ధాలతో, ఎన్నో విధాల దోపిడీలతో కాలచక్రం గిర్రున తిరిగింది. రెండు వందల ఏళ్లు గడిచాయి. 2020 నాటికి చైనా తన ఆర్థిక అగ్రస్థానాన్ని తిరిగి సంపాదించుకుంది. భారత్ కూడా ఆ దిశగా అడుగులు వేస్తోందనే అంచనాలే ఎక్కువగా ఉన్నాయి. ప్రపంచ వస్తుసేవల ఉత్పత్తిలో కాస్త అటూఇటుగా 60శాతం వాటాను ఆసియా ఖండం మళ్లీ సంపాదించుకుంది. కరెన్సీ కొనుగోలు శక్తిలో తేడాలను (పర్చేజింగ్ పవర్ పారిటీ) పరిగణనలోకి తీసుకుని లెక్కగట్టిన ఈ అంచనాలు ఎక్కువగా కనపడొచ్చు. ఇతరత్రా ప్రమాణాల ప్రకారం చూసినా ఆ పరిణామమే స్పష్టమవుతుంది. అందుకే ఆర్థికరంగాన ఆసియా జైత్రయాత్రపై ఇప్పుడెవరికీ అనుమానాల్లేవు. అధిక జనాభా (450 కోట్లు) వల్ల ఆసియా తలసరి ఆదాయాలు అమెరికా, యూరప్‌లతో పోల్చితే తక్కువగా కనపడొచ్చు. అవి కూడా వేగంగా మారుతున్నాయి. రోజుకు మూడు డాలర్ల కంటే తక్కువ ఆదాయం ఉన్న వ్యక్తులు ఆసియాలో ప్రస్తుతం 5శాతం లోపుగానే ఉన్నారు. చైనాలో 1980 నాటికి 75 నుంచి 80 శాతం ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువున ఉండేవారు. 2010 వచ్చేసరికి వారి సంఖ్య 10 శాతానికి దిగువకు పడిపోయింది. 30 ఏళ్లలో ప్రజల జీవితాల్లో ఇంతటి మార్పు వచ్చిన సంఘటన ప్రపంచ చరిత్రలోనే లేదు. అమెరికా, యూరప్ చరిత్రల్లో ఏ దశలోనూ దీన్ని చూడలేం. ప్రజాస్వామ్య దేశాల్లో మాదిరి రాజకీయ, భావప్రకటనా హక్కులు లేకపోయినా, ప్రజల నుంచి వచ్చే నిరంతర ఒత్తిళ్లు నాయకులను ప్రభావితం చేసే పరిస్థితులు లేకపోయినా అనూహ్యమైన ఆర్థికప్రగతి అక్కడ సాధ్యమైంది.ఒకవైపు ఆసియా ప్రజల నిజవేతనాలు గణనీయంగా పెరుగుతూ ఉంటే అమెరికాలో మాత్రం వాటిల్లో పెద్దగా ప్రగతిలేదు. ముఖ్యంగా 1973 నుంచి 2015 మధ్యకాలంలో నిజవేతనాల్లో (ద్రవ్యోల్బణ ప్రభావాన్ని తీసివేసిన తర్వాత లెక్కకట్టే నికర వేతనాలు) పెరుగుదల చాలా తక్కువగా నమోదైంది. 1973 వరకూ నిజవేతనాల్లో 91.3శాతం పెరుగుదల ఉంటే ఆ తర్వాత అది 11.1శాతానికే పరిమితమైంది. 1973 వరకూ ఉత్పాదకతలో (ప్రొడక్టివిటీ) పెరుగుదల 96.7 ఉంటే వేతనాల్లో ప్రగతి 91.3శాతంగా నమోదైంది. మనం ఘనంగా చెప్పుకునే ప్రపంచీకరణ యుగంలో (1973--2015) ఉత్పాదకతలో 73.4శాతం పెరుగుదల ఉంటే వేతనాలకు వచ్చేసరికి అది 11.1 శాతానికి పరిమితమవ్వటంతో.. ఎంతో అశాంతికీ అసంతృప్తికీ దారితీసింది. తయారీ రంగం కుంగిపోయింది. లక్షల ఉద్యోగాలు పోయాయి. విదేశీ ఉత్పత్తుల దిగుమతులు పెరిగాయి. ఉద్యోగాల కోసం వలసవచ్చిన ప్రజల నుంచి గట్టి పోటీ వచ్చింది. ఐటీ, ఫైనాన్స్, ఇన్సూరెన్స్, డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో వేతనాల్లో పెరుగుదల ఉన్నా ఆసియా ప్రజలు వాటిల్లో ముందుండటం స్థానిక యువతను ఒత్తిళ్లకు గురిచేసింది. 2015 నాటికి అమెరికా అంతటా అభద్రతా భావమూ అసంతృప్తీ అలముకున్నాయి. అసమానతలూ విపరీతంగా పెరిగాయి.

## రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో పడకండి

మొదటిపేజీ తరువాయి

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల వేళ తమ ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి కేసీఆర్‌పై, ఆయన వ్యక్తిత్వం మీద రేవంత్ రెడ్డి విషం చిమ్ముతున్నాడని మండిపడ్డారు. ఇది కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదు.. తెలంగాణ పోరాట చరిత్ర మీద జరుగుతున్న దాడి అని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల వేళ రేవంత్ రెడ్డి తిట్ల ట్రాప్‌లో పడకండి అని తెలంగాణ ప్రజలకు పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చర్చ జరగాల్సింది మన వార్డుల్లో మౌలిక వసతుల మీద, రోడ్ల మీద, డ్రైనేజీల మీద, ఇంటింటికీ అందాల్సిన పథకాల మీద అని తెలిపారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. పద్నాలుగేళ్ల సుదీర్ఘ పోరాటంతో, ఢిల్లీ పీఠాన్ని గడగడలాడించి మన స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన నాయకుడు కేసీఆర్. ఒక తండ్రిలా ఈ రాష్ట్రాన్ని అక్కున చేర్చుకుని, పడావు పడ్డ తెలంగాణను ప్రగతి బాటలో నడిపించిన మహోన్నత శిల్పి కేసీఆర్. కానీ, నేడు అధికారం చేతిలో ఉందనే అహంకారంతో, తన వైఫల్యాలను, తన ప్రభుత్వ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ మీద, ఆయన వ్యక్తిత్వం మీద విషం చిమ్ముతున్నాడు. ఇది కేవలం ఒక వ్యక్తి మీద దాడి కాదు.. తెలంగాణ పోరాట చరిత్ర మీద జరుగుతున్న దాడి అన్నారు. రేవంత్ రెడ్డి 'తిట్ల ట్రాప్'లో పడకండి! మున్సిపల్ ఎన్నికల సందర్భంగా చర్చ జరగాల్సింది మన వార్డుల్లో మౌలిక వసతుల మీద, రోడ్ల మీద, డ్రైనేజీల మీద, ఇంటింటికీ అందాల్సిన పథకాల మీద. కానీ రేవంత్ రెడ్డి తెలివిగా తన బూతు పురాణంతో అసలు చర్చను పక్కదోవ పట్టిస్తున్నాడు. ఈ విషపు వలలో మనం పడకూడదు. మన చర్చ, మన నిలదీత కేవలం ప్రజల కన్నీటి మీదనే ఉండాలి.ఒక్కటంటే ఒక్కటి కూడా పూర్తిగా అమలు కాని ఆరు గ్యారంటీల గురించి నిలదీయండి. ఆ నమ్మకద్రోహం మీద యుద్ధంలా చర్చను మార్చండి అంటూ పిలుపునిచ్చారు. మన దృష్టిని ప్రజల సమస్యల మీదనే ఉంచుదాం.. మనకు ప్రాణసమానమైన తెలంగాణను ప్రజాస్వామ్యాన్ని కంటికి రెప్పలా కాపాడుకుందాం అని కెటిఆర్ అన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రచారం యాక్టివ్‌గా లేదు: కవిత

మొదటిపేజీ తరువాయి

తమ రాజకీయ పార్టీ ఆవిర్భావానికి మంచి ముహూర్తం కోసం చూస్తున్నామని.. ఏర్పాటు ప్రక్రియ మూడు నెలల్లో పూర్తయ్యే అవకాశముందని ఈ సందర్భంగా కవిత తెలిపారు.
"మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రచారం అంత యాక్టివ్‌గా లేదు. ఆ పార్టీ నేతలెవరూ కిందిస్థాయిలో క్రియాశీలంగా లేరు. కృష్ణార్జునులు రాష్ట్రమంతా ఎందుకు పర్యటించడం లేదు? అలా ప్రచారం చేయడం లేదంటే.. వారు రాష్ట్రస్థాయి నేతలు కారా?. బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ తన విధానాన్ని స్పష్టంగా చెప్పలేదు. ఆ సామాజిక వర్గానికి వారు అనుకూలమా?, లేదా? అనేది వెల్లడించాలి. బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పిటిషన్ వేసిన మాధవరెడ్డికి ఆ పార్టీ టికెట్ ఎలా కేటాయిస్తుంది? బీసీలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేయాలి. సబ్‌ప్లాన్‌కు నిధులు కేటాయించాలి. సీఎం రేవంత్ ఓ వర్గాన్ని లక్ష్యంగా చేసుకోవడం సరికాదు. నేను అసంబద్ధంగా మాట్లాడితే ప్రజలే ప్రశ్నిస్తారు. ఎవరు సమాధానాలు దాటవేస్తున్నారో వారు గమనిస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ చరిత్ర చెరిపేస్తే చెరిగిపోయేది కాదు" అని కవిత అన్నారు.

## భూ వివాదాలు లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దుతాం

మొదటిపేజీ తరువాయి





భవిష్యత్తులో ఎవరూ ట్యాంపరింగ్ చేయకుండా, అవినీతికి తావు లేకుండా క్యూఆర్ కోడ్ తో కూడిన పుస్తకాలు ఇస్తున్నామని స్పష్టం చేశారు. ఎవరైనా రికార్డులను మార్చాలని చూస్తే నేరుగా జైలుకే వెళతారని, అవసరమైతే పీడీ యాక్టు కింద కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు.
గత పాలకులు లోపభూయిష్టమైన ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని తెచ్చి ప్రజలను ఇబ్బందులకు గురిచేశారని ముఖ్యమంత్రి విమర్శించారు. పట్టాదారు పాసు పుస్తకాలపై, పొలం సరిహద్దు రాళ్లపై తమ ఫొటోలు ముద్రించుకోవడం శాడిజమని ధ్వజమెత్తారు. తాడేపల్లి ప్యాలెస్ పక్కన హెలీప్యాడ్ కోసం 70 ఏళ్లుగా పక్కా డాక్యుమెంట్లు ఉన్న ప్రైవేటు భూమిని బలవంతంగా తీసుకుని ప్రభుత్వ భూమిగా మార్చారని, ప్రశ్నిస్తే 22ఏలో పెట్టి వేధించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేశామని, ప్రజల ఆస్తులకు పూర్తి భద్రత కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి పాస్ పుస్తకానికి ప్రత్యేక క్యూఆర్ కోడ్, యూనిక్ నెంబర్ ఉంటాయని, దీని ద్వారా భూమి వివరాలను వెంటనే తెలుసుకోవచ్చని వివరించారు.
బ్లాక్ చైన్ లాంటి పటిష్ట వ్యవస్థను తీసుకువస్తున్నామని, ఈకేవైసీ ధృవీకరణ ద్వారా తప్పులు దొర్లేందుకు వీలుండదని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 37.40 లక్షల పాస్ పుస్తకాలు సిద్ధమయ్యాయని, ఏప్రిల్ నాటికి మిగిలిన వాటిని పంపిణీ చేస్తామని తెలిపారు. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీయే కారణమని, హంద్రీనీవా, గాలేరు-నగరి వంటి ప్రాజెక్టుల ద్వారా సీమను సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. సీమను హార్టికల్చర్ హబ్ గా మారుస్తున్నామని, రాబోయే రోజుల్లో పండ్ల ఉత్పత్తిని 500 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచుతామని వెల్లడించారు.
భవిష్యత్తులో విద్యుత్ చార్జీలు పెంచబోమని, కడప స్టీల్ ప్లాంట్ పనులను మూడేళ్లలో పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టును 2027 పుష్కరాల కంటే ముందే పూర్తి చేస్తామని తెలిపారు. ఎమ్మిగనూరులో టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపిందని, దీనివల్ల 2వేల మంది చేనేతలకు ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో గత ప్రభుత్వం రసాయనాలు వాడి కల్తీ చేసిందని, ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక టీటీడీ ప్రక్షాళన మొదలుపెట్టిందని చెప్పారు. శాంతిభద్రతల నిర్వహణలో కఠినంగా ఉంటానని, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, టీజీ భరత్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ నెయ్యితో అపవిత్రం చేశారు

మొదటిపేజీ తరువాయి

**మంగళగిరి, ఫిబ్రవరి 06 (సదా మీకోసం) :**
గత ఐదేళ్ల జగన్ మోహన్ రెడ్డి పాలన రాష్ట్రానికి ఒక పీడకలని, అడుగడుగునా కల్తీకి కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిందని హోం మంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కోట్లాది మంది భక్తుల సెంటిమెంట్ అయిన తిరుమల లడ్డూ ప్రసాదానికి వాడే నెయ్యిని కల్తీ చేయడం ద్వారా వైకాపా ప్రభుత్వం మహా పాపానికి ఒడిగట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీ జరగలేదని బుకాయిస్తున్న నాయకులకు ఆమె నాలుగు కీలక నివేదికలను సవాల్‌గా విసిరారు. 2022లోనే నెయ్యిలో పామాయిల్ కల్తీ జరిగిందని మైసూర్ రిపోర్ట్, ఎన్డీడీబీ నివేదిక ప్రకారం జంతువుల కొవ్వు ఉన్నట్లు తేలిందని స్పష్టం చేశారు. ప్రసాదానికి వాడింది నెయ్యి కాదు, రసాయనాల ముద్దని ఎన్డీఆర్ఐ నిర్ధారించిందని తెలిపారు.
వైకాపా హయాంలో వాడిన నెయ్యిలో 60 లక్షల కిలోల పామాయిల్, ఎసిటిక్ యాసిడ్, ఫుడ్ గ్రేడ్ కెమికల్స్ ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయని అనిత పేర్కొన్నారు. 254 కోట్ల స్కామ్ వెనుక వైవీ సుబ్బారెడ్డి పీఏ హస్తం ఉందని, 4.50 కోట్ల లావాదేవీలు జరిగాయని సిట్ నివేదికలు వెల్లడిస్తున్నాయని చెప్పారు. అయోధ్య రామాలయానికి కూడా ఈ కల్తీ లడ్డూలనే పంపడం సనాతన ధర్మానికి జరిగిన ఘోరమైన అపచారమని మండిపడ్డారు. భక్తులు పవిత్రంగా భావించే ప్రసాదంలో బాత్రూమ్ క్లీనర్లకు వాడే లబ్సా వంటి కెమికల్స్‌ను కలపడం దారుణమని ధ్వజమెత్తారు. తప్పు చేసిన వారు పశ్చాత్తాపం ప్రకటించాల్సింది పోయి, తిరిగి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్ పై నిందలు వేయడం సిగ్గుచేటని అన్నారు.
నెయ్యి కొనుగోలు ప్రక్రియలో గత ప్రభుత్వం భారీ కుంభకోణానికి పాల్పడిందని అనిత వివరించారు. పాలతో సంబంధం లేని కంపెనీలకు టెండర్లు ఇచ్చారని, రోజుకు 4 లక్షల లీటర్ల పాలు ఉండాలనే నిబంధనను తొలగించారని ఆరోపించారు. మూడు ఏళ్ల అనుభవం ఉండాలనే కండిషన్‌ను ఒకే ఏడాదికి తగ్గించి, టర్నోవర్ పరిమితిని 250 కోట్ల నుండి 150 కోట్లకు తగ్గించారని వెల్లడించారు. చివరకు ఎఫ్ఎస్ఎస్ఏఐ సర్టిఫికేషన్ నివేదికను కూడా పక్కన పెట్టారని విమర్శించారు. 2022లోనే కల్తీపై నివేదిక వచ్చినా అప్పటి పర్చేస్ కమిటీ చైర్మన్‌గా ఉన్న వైవీ సుబ్బారెడ్డి ఎందుకు చర్యలు తీసుకోలేదని నిలదీశారు. కల్తీ వస్తువులు దొరికితే యజమానిదే బాధ్యత అని, మరి టీటీడీలో జరిగిన ఈ అక్రమాలకు చైర్మన్ బాధ్యత వహించరా అని ప్రశ్నించారు.
తమ పాపాలు బయటపడతాయని తెలిసి ప్రజల దృష్టి మళ్లించడానికి వైకాపా నేతలు పరామర్శ యాత్రల పేరుతో డ్రామాలు ఆడుతున్నారని హోం మంత్రి విమర్శించారు. అనుమతి లేకుండా యాత్రలు చేస్తూ ట్రాఫిక్ జామ్ చేయడం వల్ల సామాన్యులు ఇబ్బంది పడుతున్నారని, అంబులెన్స్‌లు ఆగిపోయి ఎవరైనా ప్రాణాలు కోల్పోతే దానికి జగన్ మోహన్ రెడ్డిదే బాధ్యత అని స్పష్టం చేశారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని, ప్రజలను ఇబ్బంది పెడితే కేసులు తప్పవని హెచ్చరించారు. దైవద్రోహానికి పాల్పడ్డారు కాబట్టే ప్రజలు 151 సీట్ల నుంచి 11 సీట్లకు తగ్గించి బుద్ధి చెప్పారని, దేవుడితో పెట్టుకున్న ఎవరూ బాగుపడలేదని ఆమె తెలిపారు.

## ఇంటర్నెట్ చీప్ అని

### సమయం వృథా చేసుకోకండి: విద్యార్థులతో మోదీ

మొదటిపేజీ తరువాయి

ఈ వీడియోలో మోదీ విద్యార్థులతో మాట్లాడుతూ.. "నేను ప్రధానిని అయ్యాను. కానీ పనితీరు గురించి ప్రజలు ఎన్నో విషయాలు చెప్తుంటారు. ఆ సలహాలు అన్నీ తీసుకోవాలి. కానీ అందులో మనకు సరిపోయేది ఎంచుకోవాలి. నేను కూడా కొన్ని సూచనలు తీసుకొని, పనిలో మార్పులు చేసుకున్నాను. నా విలువలను మాత్రం వదులుకోలేదు. చదువు, విశ్రాంతి, అలవాట్లు, నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడంలో ఒక బ్యాలెన్స్ ఉండేలా చూసుకోవాలి. అదే ఎదుగుదలకు కీలకంగా మారుతుంది. ఆటలు ఆడటం అనేది ఒక నైపుణ్యం. వాటిని ఒక సరదాగా మాత్రమే చూడకండి. జూదం జోలికి వెళ్లకండి. బెట్టింగ్‌ల వంటి వాటికి వ్యతిరేకంగా మన దేశంలో చట్టాలు ఉన్నాయి. అలాగే గతం దగ్గరే ఆగిపోకుండా.. మీ ముందున్న దాన్ని చూసేందుకు ప్రయత్నించండి. ఇంకా చేయాల్సిన వాటి గురించి ఆలోచించండి. ఇంటర్నెట్ తక్కువ ధరకే లభిస్తుందని సమయం వృథా చేసుకోకండి. పరీక్షలను పండుగలా చేసుకోవాలి.. మీతో మీరు పోటీపడాలి" అంటూ పలు సూచనలు చేశారు. ప్రతిఒక్కరి ఆలోచనా విధానానికి తేడా ఉంటుందని గుజరాత్ విద్యార్థి సాన్య అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. ఈసారి పరీక్షా పే చర్చా కార్యక్రమంలో పాల్గొనేందుకు 4.5 కోట్ల మంది నమోదయ్యారు.

## ప్రజలే మిమ్మల్ని వద్దనుకున్నారు..

మొదటిపేజీ తరువాయి

ఇందులో ఎన్డీయే కూటమి ఘన విజయాన్ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే, గెలిచిన కూటమి సభ్యులు ఎన్నికల్లో ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించి.. ఒక్కో మహిళకు రూ.10వేలు పంపిణీ చేశారని జన్ సురాజ్ పార్టీ పిటిషన్‌లో ఆరోపించింది. ఈ క్రమంలో కూటమి గెలుపు చెల్లదని ప్రకటించాలని ఆ పార్టీ కోరింది. అయితే జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించేందుకు నిరాకరించింది.
కరవు భత్యం ఉద్యోగుల హక్కు
ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. 'మేము ఇలాంటి నోటీసులు జారీ చేయలేం. ఎన్నికల్లో ఓడిపోయారు కాబట్టి.. మొత్తం ఫలితాన్ని పక్కన పెట్టాలని మీరు కోరుతున్నారు. ఇలాంటి అంశాలపై రాజకీయ పార్టీలు కాకుండా.. సామాన్యులు కోర్టుకు రావడాన్ని మేం స్వాగతిస్తాం. ఒకవేళ.. మీ పార్టీ అధికారంలోకి వచ్చినా మీరూ అదే చేస్తారు' అని వ్యాఖ్యానించారు. ఇంకా ఏమైనా ఫిర్యాదులు ఉంటే బిహార్ హైకోర్టును ఆశ్రయించాలని ధర్మాసనం సూచించింది. అతడు ప్రయాణిస్తున్న నౌక సింగపూర్ నుంచి చైనాకు తిరిగివస్తోంది. ఫిబ్రవరి 2న తల్లిదండ్రులు, స్నేహితులతో అతడు వీడియో కాల్‌లో మాట్లాడాడు. తర్వాత రోజు అతడిని సంప్రదించేందుకు బాధితుడి తల్లి ప్రయత్నించగా సాధ్యపడలేదు. సార్థక్ కన్పించడం లేదని ఆ తర్వాత షిప్పింగ్ కంపెనీ కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చింది. అతడి కోసం గాలింపు చర్యలు ప్రారంభించినట్లు వెల్లడించింది. ఈ ఘటనపై బాధితుడి తల్లి స్పందిస్తూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే జోక్యం చేసుకుని, తమ కుమారుడిని త్వరగా ఇంటికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాన్ని కేంద్రంలోని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లామని రాష్ట్ర ప్రభుత్వ అధికార వర్గాలు పేర్కొన్నాయి. దీనిపై త్వరగా విచారణ ప్రారంభించాలని కోరినట్లు వెల్లడించాయి. ఇక, సార్థక్ ఫిబ్రవరి 3న తన క్యాబిన్‌లోకి వెళ్లినట్లు రికార్డుల్లో ఉందని కంపెనీ అధికారులు తెలిపారు. నౌక మొత్తం గాలించినా అతడి ఆచూకీ తెలియరాలేదన్నారు. సముద్ర ప్రాంతంలో తనిఖీలు ప్రారంభించామన్నారు.

## 800 మంది మిస్సింగ్ వార్తలు.. స్పందించిన దిల్లీ పోలీసులు

మొదటిపేజీ తరువాయి

స్వార్థ ప్రయోజనాల కోసం చేసే ఇలాంటి ప్రచారాలను ఎట్టి పరిస్థితుల్లోను సహించబోం. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని పోలీసులు ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టారు.గత ఏడాదితో పోలిస్తే.. కనిపించకుండా పోయినవారి సంఖ్యలో ఎలాంటి పెరుగుదల లేదని పేర్కొన్నారు. 2026లో నమోదైన కేసుల సంఖ్యలో తగ్గుదల కనిపించిందని చెప్పారు. అలాగే తప్పుడు వార్తల విషయంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. కానీ తాజా గణాంకాలను మాత్రం వెల్లడించలేదు.
దిల్లీ పోలీసు విభాగం డేటాను ఉటంకిస్తూ కొన్ని జాతీయ మీడియాల్లో కథనాలు ప్రచురితమయ్యాయి. ఈ ఏడాది జనవరి 1 నుంచి 15 మధ్యలో సగటున రోజుకు 54 మంది కనిపించకుండా పోయారని ఆ కథనాలు పేర్కొన్నాయి. ఆ లెక్కన 800 మందికిపైగా మిస్ అయ్యారని.. అందులో 509 మంది మహిళలు ఉన్నట్లు వెల్లడించాయి. కొంతమందిని గుర్తించినట్లు తెలిపాయి. దీనిపై ఆమ్‌ఆద్మీపార్టీ విమర్శలు చేసింది. తప్పిపోయిన వ్యక్తుల నగరంగా దిల్లీ మారిందని అధికార భాజపాను దుయ్యబట్టింది. భాజపా ఈ విమర్శలను తోసిపుచ్చింది.

## జిన్నారంను మున్సిపాలిటీ చేసి భారం మోపిన కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి

:కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే జిన్నారంను మున్సిపాలిటీ చేసి మీ మీద పన్నుల భారం మోపిందని, ఇప్పుడు ఎవరికి ఓటేద్దాం..? అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీష్‌రావు ఓటర్లను ప్రశ్నించారు. మనల్ని మంచిగా చూసుకున్న వాళ్ళకు, మన భారాన్ని తగ్గించే వాళ్ళకే ఓటేద్దామని అన్నారు. హరీష్‌రావు పటాన్‌చెరువు నియోజకవర్గంలోని జిన్నారం మున్సిపాలిటీలో శుక్రవారం పర్యటించారు. జిన్నారం గ్రామం వాకిటి వద్ద స్థానికులతో ముచ్చటించిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్న తీరును ఎండగట్టారు. తాము అధికారంలో ఉన్నప్పుడు జిన్నారం గ్రామం గ్రామపంచాయతీగానే ఉండాలని కోరుకున్నామని, మున్సిపాలిటీ అయితే ప్రజల మీద పన్నుల భారం పడుతుందని ఆపామని చెప్పారు. కానీ కేసీఆర్ రూ.200 ఉన్న పెన్షన్‌ను రూ.2000 చేస్తానని హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే ఆ హామీని నెరవేర్చారని చెప్పారు. రేవంత్ రెడ్డి రూ.4000 ఇస్తానని చెప్పి రెండేళ్లు గడిచినా ఇవ్వడం లేదని విమర్శించారు. ఏపీలో చంద్రబాబు రూ.4000 ఇస్తానని చెప్పి ఇస్తున్నాడు కదా? మరి ఇక్కడ రేవంత్ రెడ్డికి ఎందుకు చేతులు రావడం లేదు..? అని ప్రశ్నించారు. మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2500 ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మోసం చేశాడని హరీష్‌రావు విమర్శించారు. ఈ 24 నెలల్లో ఒక్కో మహిళకు ప్రభుత్వం రూ.60,000 చొప్పున బాకీ పడిందని అన్నారు. కేసీఆర్ ఉన్నప్పుడు బతుకమ్మకు ప్రతి మహిళకు చీర ఇచ్చేదని, రేవంత్ రెడ్డి వచ్చాక చీర లేదు, గాజులు లేవని చెప్పారు. ఏదో గ్రూపులో ఉన్న కొద్దిమందికి ఇచ్చి చేతులు దులుపుకున్నాడని అన్నారు. ఫ్రీ బస్సు అని చెప్పి మగవాళ్లకు టికెట్ రేట్ డబుల్ చేశాడని తెలిపారు. ఆడోళ్ళకు సీటు దొరక్క తిప్పలు పడుతున్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి వచ్చాక 5 పంటలు వస్తే.. రెండింటికి ఇచ్చి మూడింటికి రైతుబంధు ఎగ్గొట్టాడని విమర్శించారు. నాటేసిన వాళ్లకే రైతుబంధు ఇస్తా, శాటిలైట్‌లో చూసి ఇస్తా అని కొత్త నిబంధనలు పెట్టి రైతులను గోస పెడుతున్నాడని రేవంత్‌రెడ్డిపై హరీష్‌రావు మండిపడ్డారు. దేవుడి మీద ఒట్టు వేసి రుణమాఫీ చేస్తానని చెప్పి మాట తప్పిన పాపాత్ముడు రేవంత్ రెడ్డి అని విమర్శించారు. ఏ ఊర్లో చూసినా సగం మందికి కూడా రుణమాఫీ కాలేదన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో మీరు కారు గుర్తుకు ఓటు గుద్దితే.. రేవంత్ రెడ్డికి గూబ గుయ్యిమనాలె అని పిలుపునిచ్చారు. అప్పుడే భయపడి హామీలైనా అమలు చేస్తాడని అన్నారు. ఓటుకు 5 వేలు ఇస్తామంటారని, అవి తీసుకొని మోసపోవద్దని హెచ్చరించారు. మహిళలకు రావాల్సిన రూ.60,000, అవ్వ తాతలకు రూ.4000 పెన్షన్ రావాలంటే బీఆర్ఎస్ గెలవాలని అన్నారు. అవ్వతాతలు పెన్షన్ అడిగితే లాగుల తొండలు ఇడిసిపెడతా అంటాడని, మహిళలు హామీల గురించి అడిగితే మెడలో పేగులు వేసుకుంటా అంటాడని, తులం బంగారం ఏదని అడిగితే గుడ్లు పీకి గోటీలు ఆడుతా అంటాడని హరీష్‌రావు సీఎంను విమర్శించారు. ప్రశ్నిస్తే కళ్లు నెత్తికెక్కి మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. ఈ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పి సీఎం అహంకారాన్ని దించాలని పిలుపునిచ్చారు.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
శనివారం ఫిబ్రవరి 7, 2026

# వేలాది మంది భక్తులతో 8న శ్రీ శ్యామ్ బాబా రథయాత్ర

**– బాబా శ్యామ్ రథశోభ యాత్ర కమిటీ చైర్మన్ ఇంద్రకరణ్ అగర్వాల్**



**భారతీయ వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 06:** బాబా శ్యామ్ కు అత్యంత ఇష్టమైన ఫాల్గుణ మాసం ఫిబ్రవరి 8, 2026 న వేలాదిమంది భక్తులతో శ్రీ బాబా శ్యామ్ భారీ రథ్ యాత్రను నిర్వహిస్తున్నట్లు బాబా శ్యామ్ రథశోభ యాత్ర కమిటీ చైర్మన్ ఇంద్రకరణ్ అగర్వాల్, వైస్ చైర్మన్‌లు రామ్‌దేవ్ అగర్వాల్, పురుషోత్తం దాస్ గోయల్ లు తెలిపారు. హైదరాబాద్, బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కమిటీ సలహాదారు చంద్రకాంత్ దకోటియా. కన్వీనర్‌లు అమిత్ అగర్వాల్, రాంనిరంజన్ అగర్వాల్, సంతోష్ అగర్వాల్, నర్సింగ్ జైస్వాల్, జీవన్ భాటి, అభిషేక్ శర్మ, సుశీల్ అగర్వాల్, గోవింద్ పొద్దార్, శ్రీ శ్యామ్ మందిర్ సేవా సమితి అధ్యక్షులు చంద్రకాంత్ దకోటియా, ఉపాధ్యక్షులు కృష్ణ కుమార్ బడేగావ్‌వాలే, కార్యదర్శి ఇంద్రకరణ్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శులు రామ్‌దేవ్ అగర్వాల్, రాజ్‌కుమార్ విగ్, కోశాధికారి కపిల్ అగర్వాల్ లతో కలసి వారు మాట్లాడారు. మహాభారతంలోని పాండవులలో ఒకరైన భీముని మనవడైన బర్బరీకుడికి అంకితం చేయబడిన ఖాటు శ్యామ్ జీ ఆలయం భారతదేశంలోని రాజస్థాన్ రాష్ట్రం, సికర్ జిల్లా, ఖాటు గ్రామంలో ఉందని, దక్షిణ భారతదేశంలో మొదటి ఖాటు శ్యామ్ జీ ఆలయం హైదరాబాద్‌లోని కాచిగూడ, వీరన్న గుట్ట పై ప్రసిద్ధి చెందిందని వారు తెలిపారు. ఈ ఆలయాన్ని శ్రీ కంచి కామకోటి పీఠం, శ్రీ శ్యామ్ మందిర్ సేవా సమితి నిర్వహిస్తుందని, ఇక్కడ నిత్యం పూజలు, అభిషేకం, భక్తులకు శ్యామ్ జల్ (పవిత్ర జలం), ప్రసాదాలు పంపిణీ చేస్తున్నామని, శ్రీ శ్యామ్ సంకీర్తన, దీనితోపాటు ప్రతిరోజూ ఆలయ ప్రాంగణంలో ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తుల అన్ని రకాల కోరికలను తీరుస్తున్న బాబా శ్యామ్ కు అత్యంత ఇష్టమైన ఫాల్గుణ మాసంలో శ్రీ శ్యామ్ మందిర్ సేవా సమితి ఆధ్వర్యంలో బాబా శ్యామ్ రథ్ శోభ యాత్ర, జెండాల ఊరేగింపు ను ఫిబ్రవరి 8, 2026న ఉదయం చార్మినార్, మహాదేవ్ ఆలయం నుండి ప్రారంభమై, అఫ్జల్ గూంజ్, గౌలిగూడ, చాదర్ ఘాట్, నింబోలి అడ్డా మీదుగా కాచిగూడ లోని వీరన్న గుట్ట శ్రీ శ్యామ్ మందిర్ కు చేరుకుంటుందని, అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించబడుతాయని చెప్పారు. హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల నుండి వేలాదిమంది భక్తులు ప్రత్యేక ప్రాముఖ్యత ఉన్న జెండా (నిషాన్) లతో పాల్గొని రథయాత్ర అనంతరం ఆలయంలో జెండాలను సమర్పిస్తారని అన్నారు. ఈ రథయాత్రలో భక్తులు జండాలు చేతబూని సంగీత వాయిద్యాలతో వచ్చి, భజనలు, కీర్తనలు పాడుతూ, నృత్యాలు చేస్తూ బాబాను ప్రసన్నం చేసుకుని, ఆలయంలో జెండాలను సమర్పిస్తారని, జెండాలు తీసుకువచ్చే భక్తుల కోసం ఆలయ కమిటీ భోజన ఏర్పాట్లను చేసిందని తెలిపారు. అత్యంత వైభవోపేతంగా జరిగే ఈ రథయాత్రను కనులారా వీక్షించడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబా శ్యామ్ ను ప్రసన్నం చేసుకోవాలని వారు కోరారు.

# 80 లక్షలతో మిన్నీ ఫంక్షన్ హాల్ ఏర్పాటు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



**భారతీయ వెలుగు కొండాపూర్ ప్రతినిధి** న్యూ ఆఫీజ్ పెట్ ప్రేమనగర్ ఏ బ్లాక్ లో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ నిర్మాణం 80 లక్షల రూపాయలతో చేపట్టినట్లు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ వెల్లడించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మిన్నిపంచనాలను నిర్మించడం జరుగుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న కాలనీ సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్, ప్రేమ్ నగర్ బి బ్లాక్ కమిటీ సభ్యులు శారదా, అమిన్యుద్దీన్, ఇమామ్, ఉస్మాన్ ,నదీమ్, మగ్దుం భాయ్ ,మక్బూల్, రూప రెడ్డి ,సైదులు ,యాదగిరి గౌడ్, మహేష్ తో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# గోదావరి మహా పుష్కరం-2027 సమీక్ష సమావేశం

**– సమైక్య జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రాల రహదారులు అభివృద్ధి చేయాలి: ఎమ్మెల్యే నల్లమిల్లి**



**భారతీయ వెలుగు, తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):** పుష్కర స్నానం అంటే కేవలం రాజమహేంద్రవరం గోదావరికే పరిమితం కాదని అఖండ గోదావరి కాలువల నుంచి గోదావరి ప్రవహిస్తుందని అందువలన గోదావరి కాలువల వెంబడి ఉన్న స్థాన ఘట్టాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కోరారు. శుక్రవారం తూ.గో.జిల్లా రాజమహేంద్రవరం కలెక్టరేట్లో జరిగిన "గోదావరి మహా పుష్కరం 2027" సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ గోదావరి కెనాల్స్ ను కూడా స్నాన ఘట్టాలుగా అభివృద్ధి చేస్తే పుష్కరాల్లో రాజమహేంద్రవరం పై యాత్రికుల రద్దీ బాగా తగ్గుతుందని అన్నారు. పుష్కరాల ప్రణాళికలో ఈ ప్రతిపాదన పొందుపరచాలని అనపర్తి ఎమ్మెల్యే సూచించారు.

గోదావరి ఘాట్లలోకి పరిశ్రమల కాలుష్యం రాకుండా నివారించాలని, గోదావరి పుష్కరాలకు ముందే గోదావరి కెనాల్స్ స్నాన ఘట్టాలు గా అభివృద్ధి చేయాలని అన్నారు. పుష్కరాలకు వచ్చే భక్తులు రెండు మూడు రోజులు ఉండి సమీపంలో ఉన్న పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారని కనుక ఆ క్షేత్రాలు కూడా అనుసంధానించి ఉన్న రోడ్లు అధ్వానంగా ఉన్నచోట పునః నిర్మించాలని ఆయన కోరారు. కాకినాడ–రాజమహేంద్రవరం కెనాల్ రోడ్ అనపర్తి పరిధిలో అభివృద్ధి చేయడం జరిగిందని మిగిలిన రోడ్డు కూడా అభివృద్ధి చేయాలని సూచించారు. ఉమ్మడి తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు నిర్ధారణ చేసుకుని వాటిని అభివృద్ధి చేయాలని రాజమహేంద్రవరం కు ఐదు కిలోమీటర్ల పరిధిలో ఉన్న ఆలయాల కోసమే ప్రతిపాదనలు చేస్తున్నారని ప్రతిపాదనలు చేస్తున్నారని ఆ విధంగా కాకుండా సమైక్య జిల్లాల అంతట ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రాలను పరిగణనలోకి తీసుకుని రహదారులను అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే నల్లమిల్లి కోరారు. టూరిజం మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యేలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి (అనపర్తి), గోరంట్ల బుచ్చియ్య చౌదరి (రాజమహేంద్రవరం రూరల్) వేగుళ్ల జోగేశ్వరరావు (మండపేట) జ్యోతుల నెహ్రూ (జగ్గంపేట), ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఏపీ ఎస్ ఎస్ డి సి చైర్మన్ బూరుగుపూడి శేషరావు, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, రాజమహేంద్రవరం మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా తదితరులు సమీక్ష సమావేశంలో పాల్గొని కీలక అంశాలపై చర్చించారు.

# బీజేపీకి షాక్

**జహీరాబాద్ భారతీయ వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 6**



ఈరోజు మాజి బీజేపీ పట్టణ అధ్యక్షులు విశ్వనాథ్ స్వామి తొపాటు 25 మంది బీజేపీ పార్టీ కి రాజీనామా చేసి, బి ఆర్ ఎస్ పార్టీ శాసనసభ్యుడు కొనింటి మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్,జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు తట్టు నారాయణ, నాయకులు ఆర్ సుభాష్ సమక్షంలో చేరడం జరిగింది
వారికి గులాబీ కండువాలతో పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే చైర్మన్ నాయకులు.

# వికారాబాద్ జిల్లాలోని నాలుగు స్థానాలు మనవే

**– మీడియా సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు**



**భారతీయ వెలుగు:చీఫ్ బ్యూరో/ వికారాబాద్, ఫిబ్రవరి:6,** వికారాబాద్ జిల్లాలోని నాలుగు మున్సిపల్ చైర్మన్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని, జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా తాండూర్ మున్సిపల్ పరిధిలోని పాత తాండూర్,గాంధీ చౌక్ స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జిల్లా ఇంచార్జి మంత్రి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు ధారాసింగ్ నాయక్ తో కలసి పాల్గొన్నారు.అనంతరం వికారాబాద్ జిల్లా కేంద్రంలో స్పీకర్ ప్రసాద్ కుమార్,స్థానిక నాయకుల తో కలిసి మీడియాతో మాట్లాడారు. విద్యావంతులకు, యువకులకు, పార్టీ కోసం కష్టపడ్డ వారికీ పార్టీ అభ్యర్థులుగా అవకాశం ఇచ్చారు. సామాజిక న్యాయం పాటిస్తూ బీసిలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని,
రెండేళ్ళ కాంగ్రెస్ పాలనలో ప్రతి కుటుంబంకు ప్రభుత్వం నుంచి ఏదో ఒక సంక్షేమ పథకం అందించడం జరిగింది.గతంలో కరెంటు చార్జీలు పెరిగితే రోడ్లపై ధర్నాలు చేస్తే మన ప్రభుత్వంలో ఉచిత విద్యుత్ అందిస్తున్నాం అన్నారు. ప్రజాప్రభుత్వంలో దాదాపు 50 వేల పైగా ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం జరిగింది. త్వరలో ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్స్ విడుదల కానున్నాయి. నూతన రేషన్ కార్డులు ఇచ్చి సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుంది. బీజేపీ,బిఆర్ఎస్ చీకటి ఒప్పందం చేసుకున్నాయని ఆరోపించారు. మళ్ళీ దొంగల చేతికి ఇస్తే మున్సిపాలిటీలను సర్వనాశనం చేస్తారని, కావున ప్రజలు ఆలోచించి అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఈ సమావేశంలో శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు బొంతు రామ్మోహన్, జిల్లా అధ్యక్షుడు ధారాసింగ్, చైర్మెన్ అభ్యర్థి గడ్డం అనన్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్ధ సుధాకర్ రెడ్డి, కొండల్ రెడ్డి, సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంగారెడ్డి ఇంద్రేశంలో బిజెపి నాయకుల ప్రచారం...



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం ఇంద్రేశం మున్సిపాలిటీ సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం, ఇంద్రేశం మున్సిపాలిటీ ఎలక్షన్స్ ఇన్‌చార్జ్ చేదురుపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో చిన్న కంచర్ల గ్రామంలో ఉన్న 16వ నంబర్ వార్డులో అభ్యర్థి శివకుమార్ తో కలిసి శుక్రవారం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఇంటింటా తిరుగుతూ ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, అలాగే స్థానిక ఎంపీ రఘునందన్ రావు చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు తెలియజేశారు. గడపగడపకు తిరుగుతూ అభ్యర్థి శివకుమార్ ని గెలిపించాల్సిందిగా ప్రజలను కోరారు.
ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు శంకర్ రెడ్డి, విష్ణు, కృష్ణ, వెంకటేష్, మల్లేష్, రాములమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో భూముల విలువల పెంపు కసరత్తు



**భారతీయ తెలుగు ప్రతినిధి హైదరాబాద్** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భూముల మార్కెట్ విలువల సవరణపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత కొంతకాలంగా స్థిరాస్తి రంగంలో చోటు చేసుకున్న మార్పులు, పెరుగుతున్న డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకుని రిజిస్ట్రేషన్ల శాఖ ద్వారా సమగ్ర అధ్యయనాన్ని చేపట్టింది. ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న బహిరంగ విలువలకి, ప్రభుత్వ రికార్డుల్లో ఉన్న విలువలకి మధ్య భారీ వ్యత్యాసం ఉండటంతో, ఆదాయ వనరులను పెంచుకోవడంతో పాటు భూముల రేట్లను క్రమబద్ధీకరించడమే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది.
రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులు ఇప్పటికే జిల్లాల వారీగా క్షేత్రస్థాయి నివేదికలను సిద్ధం చేస్తున్నారు. ముఖ్యంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాలైన రంగారెడ్డి, మేడ్చల్–మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాలతో పాటు ప్రధాన పట్టణాలు, జిల్లా కేంద్రాల్లో భూముల ధరలు అమాంతం పెరిగినట్లు ప్రభుత్వం గుర్తించింది. వ్యవసాయ భూములు, ప్లాట్లు, అపార్ట్‌మెంట్‌ల విలువలపై వేర్వేరుగా అధ్యయనం చేసి, ప్రాంతాల వారీగా 10 శాతం నుండి 30 శాతం వరకు పెంపు ఉండవచ్చని సమాచారం. హైవేల వెంట ఉన్న భూములకు ప్రత్యేక రేట్లు ఖరారు చేయనున్నట్లు తెలుస్తోంది.
ఈ మార్కెట్ విలువల సవరణ ప్రక్రియ ఫిబ్రవరి నెలాఖరుకల్లా పూర్తి చేసి, మార్చి లేదా ఏప్రిల్ నెల నుండి కొత్త రేట్లను అమల్లోకి తీసుకురావాలని సర్కార్ భావిస్తోంది. రిజిస్ట్రేషన్ విలువ పెరగడం వల్ల సామాన్యులపై భార పడనుండగా, ప్రభుత్వం మాత్రం మౌలిక సదుపాయాల కల్పనకు ఈ ఆదాయం అవసరమని భావిస్తోంది. కొత్త రేట్లు అమల్లోకి వస్తాయన్న వార్తలతో, ఈ లోపే రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకోవాలని జనం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు క్యూ కడుతుండటంతో రాష్ట్రవ్యాప్తంగా రిజిస్ట్రేషన్ల సందడి పెరిగింది.

# జహీరాబాద్ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల వాతావరణం వేడెక్కుతున్న వేల బి.ఆర్.ఎస్ పార్టీ తరఫున కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎండి జాకీర్ ప్రచారం జోరు.





**జహీరాబాద్ భారతీయ వెలుగు ప్రతినిధి జనవరి 6**

జహీరాబాద్ పట్టణంలోని 27వ వార్డు అభ్యర్థి ప్రతి వీధి ప్రతి కాలనీ ప్రతి ఇంటిని కలుపుకుంటూ డోర్ టు డోర్ ప్రచారం నిర్వహిస్తూ గతంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు మౌలిక సదుపాయాలు సంక్షేమ పథకాలను వివరంగా ప్రజలకు తెలియజేస్తూ మరొకసారి బీ.ఆర్.ఎస్ కి ఓటు వేయాలని ప్రజలను కోరారు ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న దగ్గర ఉండి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు ప్రచారంలో ఎండి జాకీర్ రోజు రోజుకు ప్రజల్లో మరింత ఆధారణ సంపాదించుకుంటూ విజయం దిశగా దూసుకెళ్తున్నారు ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ వాడు సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

# ఏడుపాయలలో శివరాత్రి జాతర 15 నుంచి 17 వరకు నిర్వహణ

అత్యంత వైభవంగా జరిగే రెండో అతిపెద్ద జాతరగా గుర్తింపు పొందిన మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని ఏడుపాయల వనదుర్గా భవాని మాత మహాజాతరకు ముహూర్తం ఖరారైంది. ఏడు పాయల మధ్య వెలిసిన ఆ వనదుర్గమ్మ కు శివరాత్రి సందర్భంగా జాతర నిర్వహిస్తారు. ఫిబ్రవరి 15 నుంచి 17 వరకు మూడు రోజుల పాటు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం , ఆలయ కమిటీ సర్వ సిద్ధం చేస్తోంది. మంజీరా నది ఏడు పాయలుగా విడిపోయి, అమ్మవారి పాదాల చెంత నుంచి ప్రవహించే ఈ పవిత్ర క్షేత్రానికి ఏటా కోట్లాది మంది భక్తులు తరలివస్తుంటారు. ఈ ఏడాది కూడా జాతరలో భాగంగా మొదటి రోజు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు మంజీరా నది పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి, అమ్మవారిని దర్శించుకోనున్నారు. రెండో రోజైన ఫిబ్రవరి 16న జాతరలోనే ప్రధాన ఘట్టమైన 'బండ్ల ఉత్సవం' అత్యంత కోలాహలంగా సాగుతుంది. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తమ ఎడ్లబండ్లను రంగురంగుల పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించి ఆలయ ప్రాంగణం చుట్టూ ప్రదర్శనగా తిరుగుతూ మొక్కులు తీర్చుకుంటారు. ఆఖరి రోజైన ఫిబ్రవరి 17న రథోత్సవంతో ఈ మహా క్రతువు ముగుస్తుంది. ఈ జాతరకు కేవలం మెదక్ జిల్లా నుంచే కాకుండా సంగారెడ్డి, సిద్దిపేట, నిజామాబాద్, కామారెడ్డి, వికారాబాద్ జిల్లాలతో పాటు గ్రేటర్ హైదరాబాద్ , పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక, మహారాష్ట్రల నుండి కూడా సుమారు 15 లక్షల మందికి పైగా భక్తులు తరలివస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ భారీ జనసమూహానికి అనుగుణంగా ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. భక్తులకు స్నానాల సమయంలో ఇబ్బంది కలగకుండా మంజీరా నదిలోకి నీటిని విడుదల చేయడంతో పాటు, ఘాట్ రోడ్ల మరమ్మతులు, బారికేడ్ల నిర్మాణం , తాగునీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించారు. రవాణా సౌకర్యం కోసం తెలంగాణ ఆర్టీసీ వివిధ ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులను నడపనుంది. భక్తుల భద్రత దృష్ట్యా ఆలయ పరిసరాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, భారీ పోలీస్ బందోబస్తును కూడా మోహరిస్తున్నారు. వనదుర్గమ్మ ఆశీస్సుల కోసం వచ్చే భక్తులందరికీ అన్ని సౌకర్యాలు కల్పిస్తూ, ఈ జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించేలా అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు జరుగుతున్నాయి.

# ప్రజలు తిరస్కరించినా ప్రచారం కోసం పాకులాట..

- » ప్రశాంత్ కిశోర్ పై సుప్రీంకోర్టు ఆగ్రహం
- » బీహార్ ఎన్నికల ఫలితాలను రద్దు చేయాలంటూ జన్ సురాజ్ పార్టీ పిటిషన్
- » విచారణకు తిరస్కరిస్తూ పీకే పై సీజేఐ ఫైర్
- » 238 అసెంబ్లీ స్థానాల్లో ఒక్క సీటూ గెలవలేదని వ్యాఖ్య



**భారతీయ వెలుగు ప్రతినిధి న్యూఢిల్లీ**
బీహార్ ప్రజలు మిమ్మల్ని తిరస్కరించారనేది స్పష్టంగా తెలిసిపోయింది.. ఇప్పుడు మీరేమో ఈ కోర్టును మీ ప్రచారం కోసం వాడుకుని లబ్ది పొందాలని చూస్తున్నారా..?" అంటూ జన్ సురాజ్ పార్టీ చీఫ్ ప్రశాంత్ కిశోర్ పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను రద్దు చేయాలంటూ జన్ సురాజ్ పార్టీ తరఫున దాఖలు చేసిన పిటిషన్ ను విచారించేందుకు సీజేఐ తిరస్కరించారు. ఈ పిటిషన్ ను బీహార్ హైకోర్టుకు పంపుతూ ఆదేశాలు జారీ చేశారు.
ఈ సందర్భంగా జన్ సురాజ్ పార్టీ తరఫున హాజరైన లాయర్లకు ఆయన పలు ప్రశ్నలు సంధించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార జేడీయూ, బీజేపీ కూటమి అవకతవకలకు పాల్పడిందని, ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో సంక్షేమ పథకం పేరుతో మహిళలకు రూ.10 వేలు పంచిందని జన్ సురాజ్ పార్టీ ఆరోపించింది. రాష్ట్రంలోని ప్రతీ ఇంట్లో ఒక మహిళకు రూ.10 వేలు అందజేసిందని, అసెంబ్లీ ఎన్నికల్లో జేడీయూ, బీజేపీ కూటమి ఘన విజయానికి ఇదే కారణమని విమర్శించింది.
ఎన్నికలు నిష్పక్షపాతంగా జరగాలన్న న్యాయ సూత్రాలకు ఇది విరుద్ధమని ఆరోపిస్తూ ఆర్టికల్ 32 ప్రకారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అసెంబ్లీ ఫలితాలు చెల్లవంటూ తీర్పు వెలువరించాలని జన్ సురాజ్ పార్టీ కోరింది. ఈ పిటిషన్ ను పరిశీలించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం.. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 238 సీట్లలో పోటీచేసిన జన్ సురాజ్ పార్టీ ఒక్క స్థానంలోనూ గెలవలేదనే విషయాన్ని గుర్తుచేసింది. దీనిని బట్టి బీహార్ ప్రజలు మిమ్మల్ని (ప్రశాంత్ కిశోర్) తిరస్కరించారని స్పష్టంగా అర్థమవుతోందని వ్యాఖ్యానించింది. ప్రస్తుతం న్యాయవ్యవస్థ ద్వారా ప్రచారం పొందేందుకే ఈ పిటిషన్ దాఖలు చేశారని విమర్శిస్తూ పిటిషన్ ను బీహార్ హైకోర్టుకు రీడైరెక్ట్ చేసింది.

## ఘనంగా శివ స్వాముల పడి పూజ్య కార్యక్రమం....



**జహీరాబాద్ భారతీయ వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 6**
జహీరాబాద్ పట్టణ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ పోచమ్మ గుడి వద్ద వినోద్ స్వామి నివాసంలో శివ స్వాముల పడి పూజ ఘనంగా నిర్వహించారు. వేద మంత్రోచ్చారణాల మధ్య శివుడికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గణపతి పూజ, కలశ పూజ, సంకల్పం నిర్వహించి అనంతరం శివలింగానికి పంచామృత అభిషేకం, జలాభిషేకం చేశారు. శివ స్వాములు భక్తి శ్రద్ధల తో భజన కార్యక్రమం నిర్వహించారు. శివ భక్తులు చేపట్టిన భజనలు, కీర్తనలు తో వినోద్ స్వామి నివాసం శివనామ స్మరణం తో మారుమోగింది పూజ అనంతరం 12 మెట్లు వెలిగించి శరణు ఘోష పాడారు. భజనానంతరం శివ స్వాములకు పూజా కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల శివ స్వాములు, జహీరాబాద్ వివిధ ప్రాంతంలో చెందిన శివ స్వాములు పాల్గొన్నారు.

## ఉస్మానియా యూనివర్సిటీలో ప్రొఫెసర్స్ దిక్కు లేక విద్య దూరం అవుతుంది.

**భారతీయ తెలుగు ఫిబ్రవరి 6**
అలాగే రీసెర్చ్ బ్రస్ట్ పట్టిందని దీజ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వద్ల క్రిష్ణ తీవ్రంగా మండి పడ్డారు. తక్షణమే ఉనివేర్సిటీలో టీచర్లను ఏర్పాటు చేయాలనీ వైస్ చాన్సలర్ కు డిమాండ్ చేసారు. ముఖ్యమంతితో మాట్లాడి తక్షణమే టీచర్లను బర్తి చేయాలనీ డిమాండ్ చేసారు.



## కవిత ను కలిసిన మధినాగుడా గ్రామ ప్రజలు...




**భారతీయ వెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి**
శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన మదినాగుడా డివిజన్ పరిధి నుండి కొంతమంది కల్వకుంట్ల కవిత ను తెలంగాణ జాగృతి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలసి శాలువతో సత్కరించరు.ఈ కార్యక్రమంలో కొల్లూరు కుమార్ కుర్మ, యాదగిరి, ఠాకూర్ సింగ్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్ గౌడ్, ప్రభాకర్, పుల్లారావు, జగదీష్, కృష్ణ, విగ్నేష్, నవీన్, నిఖిల్ రెడ్డి, నరేష్, బాగయ్య, మహిళలు కొల్లూరు భారతి కుర్మ, జి. లావణ్య, రేణుక, రాములమ్మ, సావిత్రి, అరుణ, లక్ష్మీ, స్వప్న, నిర్మల, పి.లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీ ముహూర్తం కోసం ఎదరుచూస్తున్న

మరో మూడు నెలల్లో కొత్త రాజకీయ పార్టీని ప్రకటించనున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత వెల్లడించారు. తన రాజకీయ భవిష్యత్తుకు సంబంధించిన కీలక నిర్ణయాన్ని సరైన సమయంలో తీసుకుంటానని చెప్పారు. తనకు సెంటిమెంట్ ఎక్కువన్న ఆమె.. మంచి మూహూర్తం కోసం ఎదురు చూస్తున్నానని తెలిపారు. కొంత కాలం గడిచిన తర్వాత తన బలం ఏంటో అందరికీ అర్థమవుతుందని కవిత వ్యాఖ్యానించారు. ప్రజలే తనను నాయకురాలిగా తీర్చిదిద్దాలని, వారి మద్దతే తనకు అసలైన బలమని పేర్కొన్నారు. బీఆర్ఎస్‌తో తనకు ఒరిగిందేమీ లేదని స్పష్టం చేసిన కవిత.. భవిష్యత్తులో తన రాజకీయ ప్రయాణం పూర్తిగా ప్రజల మద్దతుపైనే ఆధారపడి ఉంటుందన్నారు.ఈ క్రమంలోనే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు ఎందుకు ప్రచారం చేయడం లేదని కవిత ప్రశ్నించారు. జాగృతి సంస్థ పోటీ చేస్తున్న ప్రాంతాల్లో హరీశ్ రావు ఎందుకు తిరుగుతున్నారని నిలదీశారు. అలాగే కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గానికే ఎందుకు పరిమితమయ్యారని ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు. తనపై విమర్శలు చేస్తున్న వారిపై కవిత ఘాటు వ్యాఖ్యలు చేశారు. 'గుంటనక్క, గూఢచారి' వంటి పేర్లు వారికి నప్పుతాయి కాబట్టే అలా పిలుస్తున్నాన న్నారు. రాజకీయాల్లో విమర్శలు సహజమేనని, కానీ వ్యక్తిగత ఆరోపణలు చేస్తే తాను కూడా మౌనంగా ఉండబోనని స్పష్టం చేశారు.

## క్రిప్టో ప్రపంచంలో 'మహా పతనం'..
## బిట్‌కాయిన్ ఇన్వెస్టర్ల కొంపముంచిన ఫెడ్ భయం!

- **కనిష్ఠానికి పడిపోయిన బిట్‌కాయిన్**
- **ఒక్కరోజులోనే 100 కోట్ల డాలర్ల ఆవిరి**
- **టెక్ షేర్ల అమ్మకాలతో క్రిప్టో విలవిల**

డిజిటల్ బంగారంలా వెలిగిపోతుందనుకున్న క్రిప్టో మార్కెట్ ఒక్కసారిగా కుప్పకూలింది. గురువారం ట్రేడింగ్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద క్రిప్టో కరెన్సీ 'బిట్‌కాయిన్' విలువ 13 శాతం మేర క్షీణించి, సుమారు 63,295 డాలర్ల వద్ద 15 నెలల కనిష్ఠ స్థాయిని తాకింది. 2024 నవంబర్‌లో అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ గెలిచినప్పటి నుంచి కొనసాగుతున్న జోష్‌ను ఈ తాజా పతనం పూర్తిగా తుడిచిపెట్టేసింది. గత అక్టోబర్‌లో 1.26 లక్షల డాలర్ల రికార్డు స్థాయిని తాకిన బిట్‌కాయిన్, ఇప్పుడు ఆ గరిష్ఠాల నుంచి సగానికి పైగా విలువను కోల్పోవడం గమనార్హం.
కేవలం 24 గంటల వ్యవధిలోనే క్రిప్టో మార్కెట్లో సుమారు బిలియన్ డాలర్ల (సుమారు రూ. 8,300 కోట్లు) విలువైన పొజిషన్లు లిక్విడేట్ అయ్యాయి. అక్టోబర్ నుంచి ఇప్పటి వరకు ప్రపంచ క్రిప్టో మార్కెట్ ఏకంగా 2 ట్రిలియన్ డాలర్ల సంపదను కోల్పోయింది. రెండో అతిపెద్ద కరెన్సీ అయిన



'ఇథీరియం' కూడా 13 శాతానికి పైగా నష్టపోయి 1,854 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. బిట్‌కాయిన్ మైనింగ్ చేసే కంపెనీలు సైతం తమ వద్ద ఉన్న నిల్వలను అమ్మకానికి పెట్టవచ్చనే వార్తలు ఇన్వెస్టర్లలో మరింత గుబులు రేపుతున్నాయి.
క్రిప్టో పతనానికి కేవలం ఒక్క కారణం మాత్రమే కాదు, అంతర్జాతీయంగా చోటుచేసుకున్న పరిణామాలు తోడయ్యాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ తదుపరి చైర్మన్‌గా కెవిన్ వార్ష్‌ను ట్రంప్ నామినేట్ చేయడం మార్కెట్‌పై ప్రతికూల ప్రభావం చూపింది. ఆయన కఠినమైన ద్రవ్య విధానాలను అనుసరిస్తారనే భయం ఇన్వెస్టర్లలో మొదలైంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంపై అంచనాలు తగ్గడంతో నాస్‌డాక్ వంటి అంతర్జాతీయ టెక్ ఇండెక్స్‌లు కుప్పకూలాయి. బిట్‌కాయిన్ కదలికలు టెక్ షేర్లతో ముడిపడి ఉండటంతో ఈ సెగ క్రిప్టోకు తగిలింది. బంగారం, వెండి ధరల్లో కనిపిస్తున్న విపరీతమైన అస్థిరత కూడా ఇన్వెస్టర్లను రిస్క్ అసెట్స్ నుంచి వెనక్కి తగ్గేలా చేసింది.
ప్రస్తుత పతనం స్వల్పకాలిక సర్దుబాటు కాదని, మార్కెట్ పూర్తిగా గడ్డు కాలంలోకి ప్రవేశించిందని మార్కెట్ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. సంస్థాగత పెట్టుబడిదారులు క్రిప్టో ఈటీఎఫ్‌ల నుంచి బిలియన్ల కొద్దీ నిధులను వెనక్కి తీసుకుంటుండటం మార్కెట్ బలహీనతను స్పష్టం చేస్తోంది. బిట్‌కాయిన్ 60 వేల డాలర్ల స్థాయిని నిలబెట్టుకోకపోతే, అది మరింత దిగువకు జారుకునే ప్రమాదం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఏఐ పెను ముప్పు..

### - భారత్ పైనా ప్రభావం..!

ఆర్థిక రంగంలో ఏఐ వినియోగంపై నిఘా పెంచిన రెగ్యులేటర్లు
ఏఐ గొప్ప సాధనమే అయినా, ప్రమాదకారి కూడా అని స్కాట్ బెస్సెంట్ హెచ్చరిక చేసింది.
అమెరికా నిర్ణయాలు భారత టెక్ కంపెనీలపై ప్రభావం చూపే అవకాశం
ఏఐతో పాటు సైబర్ సెక్యూరిటీ కూడా మరో పెద్ద సవాల్ అని వెల్లడిచింది.
అమెరికా ఆర్థిక వ్యవస్థకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఒక ముప్పుగా పరిణమించిందని, ఈ టెక్నాలజీ వినియోగంపై రెగ్యులేటర్లు నిఘాను కఠినతరం చేస్తున్నారని యూఎస్ ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ వెల్లడించారు. సెనేట్ బ్యాంకింగ్ కమిటీ ముందు ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.
ఫైనాన్షియల్ స్టెబిలిటీ ఓవర్‌సైట్ కౌన్సిల్ 2025 వార్షిక నివేదికలో ఏఐని నాలుగు ప్రధాన దృష్టి సారించాల్సిన



అంశాల్లో ఒకటిగా చేర్చినట్లు బెస్సెంట్ తెలిపారు. "ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేసేందుకు ఏఐని బాధ్యతాయుతంగా వినియోగించడానికి కౌన్సిల్ ప్రాధాన్యత ఇస్తోంది. ఏఐ అనేది ఒక గొప్ప సాధనం, కానీ అదే సమయంలో ప్రభుత్వ, ప్రభుత్వేతర శక్తుల ద్వారా ప్రమాదకరంగా కూడా మారగలదు" అని ఆయన హెచ్చరించారు. ఫ్రాడ్ గుర్తింపు, రిస్క్ మేనేజ్‌మెంట్ వంటి వాటిలో ఏఐ వినియోగం పెరుగుతోందని చెప్పారు.
పెరుగుతున్న ముప్పులను పర్యవేక్షించేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వాములతో పాటు అంతర్జాతీయ సంస్థలతో కలిసి ఎఫ్ఎస్ఓసీ పనిచేస్తోందని బెస్సెంట్ వివరించారు. ఏఐతో పాటు సైబర్ సెక్యూరిటీ కూడా ఆర్థిక సంస్థలకు, కీలక మౌలిక సదుపాయాలకు పెను సవాల్‌గా మారిందని పేర్కొన్నారు. ఈ విచారణలో రిపబ్లికన్లు ఆవిష్కరణలకు ప్రాధాన్యత ఇవ్వడాన్ని స్వాగతించగా, డెమొక్రాట్లు మాత్రం తగిన రక్షణ చర్యలు లేకుండా ఆర్థిక ఆవిష్కరణలు ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు.
భారత్‌లో బ్యాంకులు, ఫిన్‌టెక్ సంస్థలు రుణాల జారీ, కస్టమర్ సర్వీస్ కోసం ఏఐని వేగంగా వినియోగిస్తున్న తరుణంలో అమెరికా రెగ్యులేటరీ సంకేతాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈ పరిణామాలు సరిహద్దు కార్యకలాపాలున్న భారత టెక్ కంపెనీలు, ఆర్థిక సంస్థలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. సంక్షోభాలు వచ్చాక స్పందించడం కాకుండా వ్యవస్థలో బలహీనతలను ముందుగానే గుర్తించి, వాటిని పరిష్కరించడమే తమ లక్ష్యమని బెస్సెంట్ స్పష్టం చేశారు. 2008 ఆర్థిక సంక్షోభం తర్వాత ఆర్థిక వ్యవస్థలో ప్రమాదాలను పర్యవేక్షించేందుకు ఎఫ్ఎస్ఓసీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

## గ్రావెల్ అక్రమ త్రవ్వకాల ప్రాంతాల్లో అధికారుల ఆకస్మిక తనిఖీ

- **అక్రమ రవాణాకు ఉపయోగించిన వాహనాలు సీజ్**

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి (సత్తి వెంకటరెడ్డి, అనపర్తి/బిక్కవోలు/గోకవరం):**
తూర్పుగోదావరి జిల్లాలో జరుగుతున్న అక్రమ గ్రావెల్ తవ్వకాలను నియంత్రించేందుకు జిల్లా గనులు, భూగర్భ శాఖాధికారి డి ఫణి భూషణ్ రెడ్డి ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బిక్కవోలు మండలం కాపవరం పరిధిలో సర్వే నెంబర్ 15/1 ఏ లో గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాన్ని తనిఖీ చేయగా సదరు భూమికి గతంలో సిహెచ్ వెంకటేష్ అనే వ్యక్తి పేరున లీజు మంజూరై ఉన్నట్లు అయితే ప్రస్తుత లీజు కాలపరిమితి ముగిసినందున అక్కడ జరుగుతున్న త్రవ్వకాలు అక్రమమైనవిగా గురువారం చేసిన తనిఖీల్లో నిర్ధారించడం జరిగిందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అక్రమ తవ్వకాల్లో ఉపయోగించిన ఒక ప్రొక్లైన్, అక్రమ రవాణాకు ఉపయోగించిన మూడు లారీలు సీజ్ చేసినట్లు తెలిపారు. శుక్రవారం గోకవరం మండలం సూదికొండ, గంగంపాలెం పరిధిలో జరుగుతున్న అక్రమ గ్రావెల్




త్రవ్వకాల ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టి అక్కడ అనుమతులు లేకుండా తవ్వకాలు జరుగుతున్నట్లు నిర్ధారించి ఆ ప్రాంతంలో ఉపయోగిస్తున్న ప్రొక్లైన్ లు గుర్తించడం జరిగిందని ప్రకటనలో తెలిపారు. అనుమతి లేకుండా గ్రావెల్ త్రవ్వకాలు చేయడం ఏపీ చిన్న తరహా ఖనిజ నియమావళి, 1966 విరుద్ధంగా భావించి సూదికొండ, గంగంపాలెం గ్రామాల్లో గుర్తించిన మూడు ప్రొక్లైన్లు ఫీజు చేసి తదుపరి చర్యలు తీసుకునే వరకు సంరక్షణ నిమిత్తం స్థానిక రెవిన్యూ శాఖ సిబ్బందికి అప్పగించడం జరిగింది. కాపవరంలో గుర్తించిన అక్రమ రవాణా వాహనాలను సీజ్ చేసి బిక్కవోలు పోలీస్ స్టేషన్ కి అప్పగించడం జరిగిందని తెలిపారు. జిల్లాల అనుమతి లేకుండా త్రవ్వకాలు చేస్తున్న వారిపై భవిష్యత్తులో కూడా ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు హెచ్చరించారు. తనిఖీల్లో జిల్లా గనులు, భూగర్భ శాఖ అధికారి డి ఫణి భూషణ్ రెడ్డి (రాజమహేంద్రవరం), అసిస్టెంట్ జియాలజిస్ట్ జి విగ్నేశ్వరుడు, రాయల్టీ ఇన్స్పెక్టర్ జ్యోతిర్మయి, టెక్నికల్ అసిస్టెంట్లు శైలజ, మనిషా, సర్వేయర్ శ్రీనివాస్, స్థానిక రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## సిగాచీ మృతుల కుటుంబాలకు మోసం

సిగాచీ బాధిత కుటుంబాలకు కోటి ఇచ్చినట్లు రుజువు చూపితే తాను రాజకీయాల నుంచి వైదొలుగతానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు సవాల్ విసిరారు. సంగారెడ్డి జిల్లాలోని సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో 54 మంది మృతి చెందిన విషయాన్ని గుర్తుచేస్తూ.. ఆ బాధిత కుటుంబాలకు రేవంత్ రెడ్డి ఒక్క రూపాయి కూడా పరిహారం ఇవ్వలేదని ఆరోపించారు. 'సిగాచి ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు కోటి రూపాయల పరిహారం ఇస్తే నేను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా' అని ఛాలెంజ్ చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే తాను ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా, మరుసటి రోజు మాత్రమే సీఎం వచ్చారన్నారు. కంపెనీ రూ.25 లక్షలు ఇచ్చినా.. రేవంత్ ఒక్క రూపాయి ఇవ్వలేదని విమర్శించారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అనేక హామీలను గుర్తుచేస్తూ మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు గుప్పించారు. పెన్షన్‌ను 4 వేల రూపాయలకు పెంచుతామని బాండ్ పేపర్‌పై రాసిచ్చినా అమలు కాలేదన్నారు. కళ్యాణ లక్ష్మి కోసం కేసీఆర్ ఇచ్చిన లక్షా 116 రూపాయల కంటే రేవంత్ తులం బంగారం అదనంగా ఇస్తానని చెప్పి మోసం చేశారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఫ్రీ బస్సు పేరు చెప్పి ఓట్లు అడుగుతున్నారని.. పురుషుల బస్సు ఛార్జీలను డబుల్ చేశారని విమర్శించారు. ఇస్నాపూర్‌లో గత రెండేళ్లలో గజం రోడ్డు కూడా వేయలేదని, చిన్న డ్రైనేజీ కూడా కట్టలేదన్నారు. కరోనా సమయంలో కేసీఆర్ ప్రజలను కాపాడారని హరీశ్ రావు పేర్కొన్నారు. కేసీఆర్ లేని లోటు ఇప్పుడు అందరికీ తెలుస్తోందన్నారు. పనులు ఎవరు చేస్తారో గమనించి ఓటు వేయాలని హరీశ్ సూచించారు. బీజేపీని కార్మికులు, పేదల వ్యతిరేక పార్టీ అని మాజీ మంత్రి విమర్శించారు. రేవంత్ సీఎం అన్న విషయాన్ని మర్చిపోయి ఏదేదో మాట్లాడుతున్నారని.. సీఎం మాట్లాడే భాష తగినది కాదన్నారు. కేసీఆర్‌ను బూతులు తిడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌ను జైలుకు పంపాలని చెబుతున్నారని విమర్శించారు. రెండేళ్ల తర్వాత మళ్లీ కేసీఆర్ సీఎంగా, తాను మంత్రిగా వస్తానన్నారు. అందరి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో డబ్బులు పంచితే
తీసుకోవాలని.. ఓటు మాత్రం కారు గుర్తుకే వేయాలని ప్రజలను మాజీ మంత్రి హరీశ్ రావు కోరారు.
ఇూగా.. శుక్రవారం ఇస్నాపూర్ మున్సిపాలిటీలో పర్యటించిన హరీశ్ రావు.. అక్కడి మహిళలతో నిర్వహించిన ముఖాముఖి సమావేశంలో పాల్గొన్నారు. మహిళలతో ముచ్చటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

# చర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని చర్ల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధుల కేసులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. తనిఖీల్లో భాగంగా ఓపీ విభాగం, రిజిస్ట్రేషన్ కౌంటర్, ల్యాబ్, ఇన్‌పేషెంట్ వార్డు, వ్యాక్సినేషన్ రూమ్, మందుల గది, డయాలసిస్ కేంద్రం తదితర అన్ని విభాగాలను జిల్లా కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. డయాలసిస్ కేంద్రంలో ప్రస్తుతం 23 మంది రోగులు చికిత్స పొందుతున్నట్లు సిబ్బంది జిల్లా కలెక్టర్‌కు వివరించారు. రోగులకు అవసరమైన వైద్య సదుపాయాలు, సేవలు ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతరంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అటెండెన్స్ రిజిస్టర్లు, ఓపీ రిజిస్టర్లు, స్టాక్ రిజిస్టర్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి, నిర్వహణ తీరుపై సమీక్ష నిర్వహించారు. విధుల్లో ఉన్న మెడికల్ ఆఫీసర్‌తో పాటు ఇతర సిబ్బంది హాజరును కూడా పరిశీలించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి, వారికి అవసరమైన మందులు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాన్ని





తెలుసుకున్నారు. జ్వరం, జలుబు, దగ్గు వంటి సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని రోగులకు సూచించారు. అలాగే పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆరోగ్య కేంద్రంలో మందుల సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని, అవసరమైన మందుల కోసం ఒక నెల ముందుగానే మెడిసిన్ ఇండెంట్ సమర్పించాలని మెడికల్ ఆఫీసర్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అన్ని రకాల అవసరమైన మందులు, వ్యాక్సిన్లు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా ఆసుపత్రి పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, వైద్యులు రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని ఆయన అన్నారు. ఆసుపత్రికి అవసరమైన పరికరాలు, కల్పించవలసిన వసతులపై సమగ్ర నివేదిక అందించాలని, వాటిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ సాయి వర్ధన్, వైద్యులు కాంత్, రవికుమార్, నర్సులు, ఫార్మసిస్ట్‌తో పాటు విధుల్లో ఉన్న ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మన అందరి భాధ్యత......

- సరాపు ప్రభాకర్.ఇందిరా దంపతులకు ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలిపి మొక్కను బహూకరించిన
- హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు. దైద వెంకన్న..

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పాత కలెక్టర్ ఆఫీసులో ఉన్న జిల్లా ఆఫీసులో జరిగిన కార్యక్రమంలో

పశు వర్ధకశాఖలో వెటర్నరీగా ఉద్యోగం చేసి నేడు పదవీ విరమణ పొందిన సందర్భంగా వారికి



శుభాకాంక్షలు తెలిపి మందర మొక్కను బహూకరించిన ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న.

**వెంకన్న మాట్లాడుతూ....**

ఉద్యోగం చేస్తున్న ప్రతి ఒక్కరూ పదవి విరమణ పొందాల్సిందేనని అన్నారు. ఒక పర్యావరణ వేతగా రాబోయే భావితరాల కోసం మొక్కలు నాటుతూనే. ఇలాంటి కార్యక్రమాలల్లో కూడా మొక్కలు ఇచ్చే ఒక సంప్రదాయాన్ని పాటించి మొక్కలు ఇస్తున్నాను ఎందుకంటే ఒక పక్కన సర్వేలు రాబోయే రోజు లల్లో తాగు నీరు దొరికే పరిస్థితి లేదని చెపుతున్నారు వీటి నుంచి మనవులమైన మన మందరం ఏదో ఒక సందర్భంలో కాకుండా ఒక నిరంతర ప్రక్రియగా మొక్కల నాటితే సకాలంలో వర్షాలు కురుస్తాయి దీని వల్ల భూగర్భ జలాల సమస్య నుంచి మనలని మనం. తరువాతా తరం వారికి కూడా నీరు అందించిన వరంగా చిరస్థాయిగా నిలిచిపోతామని అన్నారు. ఈ కార్యక్రమంలోముఖ్య అతిథిగా జిల్లా అధికారి. బి. కిరణ్ కుమార్. విశిష్ట అతిథి టీఎన్జీవో. జిల్లా అధ్యక్షులు వడ్డేబోయిన శ్రీనివాస్. బింగి సురేష్ వివిధ వెటర్నరీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె -- టీఎన్‌టీయూసీ పిలుపు.

కార్పొరేట్ మతతత్వ శక్తులు భారత కార్మిక వర్గంపై సాగిస్తున్న దాడులకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు కలిసి ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహించేందుకు సిద్ధం కావాలని టీఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి పిలుపునిచ్చారు

హుజూర్‌నగర్‌లో టీఎన్‌టీయూసీ అనుబంధ కార్మిక నాయకులతో నిర్వహించిన విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 2014లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న ఇది 8వ దేశవ్యాప్త సమ్మె అని తెలిపారు. ప్రతి పరిశ్రమ, ఫ్యాక్టరీ, కార్యాలయం, వ్యవసాయ క్షేత్రం, ప్రతి ఇంట్లో ఈ సమ్మెను విజయవంతం చేయాల్సిన బాధ్యత శ్రమజీవులపై ఉందన్నారు.

సంస్కరణల పేరుతో కేంద్ర ప్రభుత్వం నయా ఉదారవాద విధానాలను అమలు చేస్తూ కార్మికులు గతంలో సాధించుకున్న హక్కులను హరించుతోందని విమర్శించారు. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి సంఘం పెట్టుకునే హక్కు, ఉమ్మడి బేరసారాల హక్కును తొలగించారని, 8 గంటల



పనిదినాన్ని రద్దు చేసి పని గంటలు పెంచే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు.

**ప్రధాన డిమాండ్లు :**

కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

స్కీం వర్కర్లకు (అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం తదితరులు) కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలి

ఈఎస్ఐ, పీఎఫ్, గ్రాట్యుటీ బెనిఫిట్లు అమలు చేయాలి

ప్రభుత్వ రంగ సంస్థల వాటాల అమ్మకాన్ని నిలిపివేయాలి

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి

కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దు చేసి ప్రభుత్వమే కార్మికుల జీతాలు చెల్లించాలి

ఈ డిమాండ్ల సాధన కోసం జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పార్టీలకతీతంగా అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇవ్వాలని, ప్రతి కార్మికుడు, శ్రమజీవి, రైతు, స్కీం వర్కర్, వ్యవసాయ కూలీ పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయూసీ నాయకులు వెంకన్న, రామయ్య, స్వరూప, భవాని, లింగమ్మ, అజార్, నాగరాజు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో పెద్దల సమక్షంలో సొంతగూటికి చేరిన ఉబ్బనపల్లి ప్రసాద్

- సేవ చేసిన చోట ఫలితం దక్కని కారణంతో..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం సుజాతనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 22వ వార్డు కాంగ్రెస్ పార్టీ పెద్దల సమక్షంలో సొంత గూటికి చేరిన ఉబ్బనపల్లి ప్రసాద్ తను సేవా చేసిన పార్టీలో ఫలితం దక్కని కారణంతో జెండాలు మోసినచోట విలువలు లేక తన సొంత గూటికి చేరారు ఈ సందర్భంగా చింతలపూడి రాజశేఖర్ లింగం పిచ్చి రెడ్డి సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు ప్రసాద్ మాట్లాడుతూ తాను ఎక్కడున్నా ఎవరితో ఉన్న నిజాయితీ నిబద్ధతతో క్రమశిక్షణతో నమ్ముకున్న నాయకుడితో పని చేశానని అలాగే నా సొంత గూడు అయినా కాంగ్రెస్ పార్టీ నా



చిన్నతనం నుండి మా నాన్న ఉబ్బనపల్లి లాలయ్య కాంగ్రెస్ పార్టీకి లో ఎన్నో మరువలేని సేవలు చేశారని అది సొంతగూటికి మరల తిరిగి వచ్చిన నేను కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తానని ఈ సందర్భంగా అన్నారు నాయకులు రాజశేఖర్ పిచ్చి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పనిచేసిన కార్యకర్తలకు నాయకులకు పార్టీ జెండా ఏనాడు అన్యాయం చేయదని జెండా నీడన చేరిన వారిని కన్న బిడ్డలు లా చూసుకుంటుందని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గురజాల సీతయ్య పెద్ద మల్ల భద్రయ్య మడిపల్లి శ్రీనివాస్ ఎస్.కె ఆబిద్ మొగలా సాహెబ్ అల్లా బక్సు సాదుల నరసింహారావు ఎస్.కె అజ్మత్ భాష

# బయ్యారం మండల అధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచ్ ల ఫోరం

మహబూబాబాద్ జిల్లా

బయ్యారం మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు చింత ప్రసాద్ ఆధ్వర్యంలో ఎంపీడీవో దీపికా ఎంఆర్ఓ నాగరాజు ,గార్ల బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ , సబ్ ఇన్స్పెక్టర్ తిరుపతి గార్లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి మండలంలోని కొన్ని సమస్యలను వారికి విన్నవించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షులు దరావత్ శివాజీ, ప్రధాన కార్యదర్శి వజ్జ భద్రయ్య, సర్పంచులు:బొల్లి జయంతివెంకటకృష్ణ జగ్గుతండ,కాయం వరలక్ష్మీ కోటగడ్డ, వర్స దీపప్రకాష్ దొర నామాలపాడు, కొర్స సుమలతనరేష్ కొత్తగూడెం, గూగులోత్ శాంతికిషన్ నాయక్ బయ్యారం, యాలం రేవతి కాచనపల్లి,బొర్రా కృష్ణ వెంకటాపురం, సొలం బాలకృష్ణ నారాయణపురం,హలవత్ నీలమ్మబాలు కంబాలపల్లి, బిజ్జా సాంబయ్య మెట్లతిమ్మాపురం,సవలం కృష్ణకుమారి ఇసుకమేది, భూక్య కవితశ్రీను



మిర్యాలపెంట, గూగులోత్ లలితమహేష్ గౌరారం,అజ్మీరా దేవుజా బాల్యతండ, ఎట్టి సరోజినీ ఇర్సులపురం తదితరులు పాల్గొన్నారు.

# 21 వార్డ్ లో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రుబీన బేగం ఖాజా పాషా

మహబూబాబాద్ మున్సిపాలిటీ 21 వార్డు కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రూబీనబేగం కాజపాషను చేతి గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని 21 వార్డు ఓటర్లను రూబీనబీగం గడపగడపకు తిరుగుతూ ఓటర్లను కోరుతున్నారు. నన్ను గెలిపిస్తే 21 వార్డులోని సమస్యలన్నీ డ్రైనేజీ, సైడ్ కాలువ, స్ట్రీట్ లైట్లు తదితర పనులను తక్షణమే చేస్తానని ఈ సందర్భంగా కోరారు. నన్ను మీ ఇంటి ఆడబిడ్డగా గుర్తించి చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఇందిరం ఇల్లు, రేషన్ కార్డులు, రైతు రుణమాఫీ, అని ఇందిరమ్మ రాజ్యం అంటే సంక్షేమ పథకాలు ఇచ్చే రాజ్యం. ఈ కార్యక్రమంలో ఎండి వాహెద్,ఎండి అఖిల్,రబ్బాని, చౌకత్, సాదిక్



తదితరులు పాల్గొన్నారు.

# వల్భాపుర్ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం పరిశీలన

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్భాపుర్ గ్రామ సర్పంచ్ పొనగంటి శ్వేత, ఉప సర్పంచ్ అంబాల అనిల్ కుమార్ శుక్రవారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని వారు పరిశీలించారు. భోజనం నాణ్యత, శుభ్రత, విద్యార్థులకు సరిపడా ఆహారం అందుతున్నదా అనే అంశాలపై వారు సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు పోషకాహారం అందించడంలో ఎలాంటి లోపాలు ఉండకూడదని పాఠశాల నిర్వాహకులకు వారు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సక్రమంగా



అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లింగం పుష్పావతి కి ప్రచారంలో

**స్వీట్లు తినిపించి ఆనందం వ్యక్తపరిచిన ఓటరు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం పరిధిలో సుజాతనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా 22వ వార్డు లో సిపిఎం పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి లింగం పుష్పవతి అభ్యర్థికి స్వీట్లు తినిపించి ఆనందం వ్యక్తపరిచిన ఓటరు జయ స్వీట్స్ ఓనర్ వరయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ అభివృద్ధి బాటలో కాంగ్రెస్ పార్టీ ముందుంటూ ప్రతి పేదవాడికి నేస్తంగా హస్తం గుర్తు ఉంటుందని అభ్యర్థికి



నాయకులకు స్వీట్లు పంచడం తనకు ఆనందంగా ఉందని ఈ సందర్భంగా వారు అన్నారు

# 21 వ వార్డులో కారు జోరుకి చేయి గుర్తు విలవిల

మహబూబాబాద్ పట్టణ పరిధిలో మున్సిపాలిటీ 21 వ వార్డు కౌన్సిలర్గా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జరీనా బేగం జాకీర్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జరిన బేగం జాకిర్ ఈ సందర్భంగా 21 వార్డు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. జరీనా బేగం జాకీర్ ఓటు వేసి గెలిపిస్తే 21 వార్డులోని సమస్యలు పార్టీలకతీతంగా అభివృద్ధి కోసం పాటుపడతానని మీ ఆడబిడ్డగా ఆశీర్వదించి నన్ను ఓటు వేసి గెలిపించాలి. వార్డులో ఉన్న సమస్యలు సైడ్ కాలవలు, డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు, సీసీ రోడ్లు,మోడల్ స్ట్రీట్ గా మారుస్తానని మనస్ఫూర్తిగా ప్రతిజ్ఞ చేయుచున్నాను. ఈ కార్యక్రమంలో బి సబీర్, జె



గోపి, మమ్మద్ రియాజ్, ఏ పుల్లయ్య, నవాజ్, ఇస్మాయిల్, మోయిన్, అబ్రు .ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి స్వర్గీయ శ్రీ అజిత్ పవార్ చితాభస్మం దివ్య క్షేత్రం భద్రాద్రి పున్య గోదావరి లోనిమజ్జనం.

మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ విమాన ప్రమాదంలో మృతి చెందిన అజిత్ ప వార్ చితా భస్మాన్ని దివ్య క్షేత్రం లో ప్రవహిస్తున్న పవిత్ర గోదావరి పున్య నదిలో శుక్రవారం నాడు ఎన్సిపి (ఎన్ డి ఏ) ఢిల్లీ నేత శ్రీ అజిత్ దేవ్ శర్మ చితాభస్మానికి పూజా దికాలు నిర్వహించి పుణ్య గోదావరి నదిలో చితాభస్మం నిమజ్జనం చేశారు. తెలంగాణ ఎన్సిపిరాష్ట్ర అధ్యక్షులు మధు యాదవ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యకర్తలు వెంటరాగా స్వర్గీయ అజిత్ పవార్ కు ఘన నివాళులు సమర్పించారు.

అజీత్ పవార్ అమర్ రహేఅంటూ నినదించారు.



# ఎం-ప్యానల్ లేకుండా అక్రిడేషన్ నోటిఫికేషన్ నా.?

**- జర్నలిస్టులపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు ఈ చిన్నచూపు.?**
**- అర్హత ఉన్న అన్ని పత్రికలను వెంటనే ఎం--పానల్ చేయాలి**
**- నిజమైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డ్ ఇవ్వకుంటే ఉద్యమిస్తాం: టీజేఎస్ఎస్**
**- పెద్ద పత్రికలకు ఒక్కరోజు ఇచ్చే అడ్వటైజ్మెంట్లతో వందల్లో చిన్న పత్రికలు బాగుపడతాయి**
**- రిపోర్టర్ల పై సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి కక్ష కట్టారా.?**

**భారతీయ తెలుగు ప్రతినిధి హైదరాబాద్:**
రాష్ట్రంలో అర్హత ఉన్న పత్రికలను ఎం-ప్యానల్ చేయకుండానే అక్రిడేషన్‌కు అప్లై చేసుకోవాలని నోటిఫికేషన్ ఇవ్వడం అనేక అనుమానాలకు తావిస్తోంది.
ఇది కేవలం పరిపాలనా నిర్ణయమా.?
లేదా చిన్న పత్రికలు, నిజమైన రిపోర్టర్లను పక్కన పెట్టే కుట్రానా.? అనే ప్రశ్నలు తీవ్రంగా వినిపిస్తున్నాయని జర్నలిస్టు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.
ఎన్నికల ముందు మీడియా, ముఖ్యంగా చిన్న పత్రికలు, ఫీల్డ్ రిపోర్టర్లు కాంగ్రెస్‌కు అండగా నిలిచారు. ప్రజా సమస్యలను ముందుకు తీసుకెళ్లారు. టిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. అలాంటి జర్నలిస్టులే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనగదొక్కబడుతున్నారా.? అంటే కాంగ్రెస్ ప్రభుత్వం రిపోర్టర్లను పూర్తిగా పక్కన పెట్టేయడం జరుగుతుందన్నారు.

**- ఎం-ప్యానల్ లేకుండా అక్రిడేషన్ అంటే ఎవరికీ లాభం.?**

ఎం-ప్యానల్ అనేది కేవలం ఒక అధికారిక ప్రక్రియ కాదు. పత్రిక నిజమైనదా.? క్రమం తప్పకుండా ప్రచురణ జరుగుతుందా.?
ఫీల్డ్‌లో పని చేసే రిపోర్టర్లు ఉన్నారా.? ప్రజా సమస్యలపై కథనాలు వస్తున్నాయా.? ఈ విషయాలన్నిటిని డిపిఆర్వోలు ఐ అండ్ పి ఆర్ పర్యవేక్షించాలి. కానీ వాళ్ళ పర్యవేక్షణ ఎక్కడ.? జిల్లా డిపిఆర్ఓల వద్ద జిల్లాల్లో పనిచేసే రిపోర్టర్ల సమాచారం ఉందా.? ఎం పానెల్ చేయకుండా అక్రిడేషన్ ఇస్తే పేపర్ మీద మాత్రమే ఉన్న పత్రికలు, అధికార పార్టీకి అనుకూలంగా పనిచేసే బినామీ మీడియా సంస్థలకే దారితీయదా.?
దీని వల్ల నిజంగా రోడ్డెక్కి వార్తలు తెచ్చే గ్రౌండ్ రిపోర్టర్లు తీవ్రంగా నష్టపోతారు. ఈ విషయం సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఎందుకు గుర్తించడం లేదు.

**చిన్న పత్రికలు అంటే సీఎం రేవంత్ రెడ్డికి గిట్టదా...?**

గత కెసిఆర్ ప్రభుత్వంలో చిన్న పత్రికలకు తీవ్ర అన్యాయం జరిగిందని ప్రతిపక్షంలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలుమార్లు మీడియా ముఖంగా ప్రశ్నించారు. ప్రస్తుతం రేవంత్ సర్కార్ అధికారంలో ఉంది మరి చిన్న పత్రికలకు మీడియాకు ఎందుకు అన్యాయం చేస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పిన మాటలు అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరిచిపోయారా.? పెద్ద పత్రికలకు ఒక్కరోజు ఇచ్చే అడ్వటైజ్మెంట్ ఖర్చులలో దాదాపు చిన్న పత్రికలు అన్ని బతికి బట్ట కడతాయి. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి ఎందుకు అర్థం చేసుకోవడం లేదు అధికారంలోనికి రావడానికి చిన్న పత్రికల సహాయం కావాలి వచ్చిన తర్వాత తొక్కి వేయాలి ఇదేనా.?
ఈ నిర్ణయంతో ఒక ప్రశ్న స్పష్టంగా వినిపిస్తోంది,
"చిన్న పత్రికలు అంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గిట్టదు అని"
పెద్ద పత్రికలకు కోట్ల రూపాయల ప్రకటనలు, చిన్న పత్రికలకు మాత్రం ఎంపానెల్ లేదు. భరోసా లేదు. గుర్తింపు లేదు,
ఇదేనా ప్రజా పాలన.?
ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వం మీడియాకు ఇచ్చిన గౌరవం.?
జర్నలిస్టులతోనే అధికారంలోకి వచ్చి,
మీడియా స్వేచ్ఛ గురించి మాట్లాడిన కాంగ్రెస్ ప్రభుత్వం,
ఈరోజు అదే మీడియాను నియంత్రించే ప్రయత్నం చేస్తోందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**- నచ్చినవారికి అక్రిడేషన్, ప్రశ్నించేవారికి నిరాకరణ..**

జర్నలిస్టుల విషయంలో సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిర్ణయాలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతం కాదా.? మొదటగా అర్హత ఉన్న చిన్న పత్రికలకు ఏం ప్యానల్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్న పట్టించుకోకపోవడం బాధాకరంగా మారింది.
కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ముందుగా అర్హత ఉన్న పత్రికలను వెంటనే ఎం-ప్యానల్ చేయాలి. ఆ తర్వాతే అక్రిడేషన్ ప్రక్రియ చేపట్టాలి. చిన్న పత్రికలు, నిజమైన రిపోర్టర్లకు న్యాయం చేయాలి. లేకపోతే ఇది మీడియాపై దాడిగా, స్వేచ్ఛను హరించే చర్యగా చరిత్రలో మిగిలిపోతుందని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం పేర్కొంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టులను చిన్నచూపు చూడడం ద్వారా కాదు వారికి గౌరవం ఇవ్వడం ద్వారా మాత్రమే ప్రభుత్వం బలపడుతుందని టీజేఎస్ఎస్ సూచించింది.

## మంత్రి చేతుల మీదుగా ఆర్ఎక్స్ హెల్త్ క్లినిక్ ప్రారంభం






**భారతీయ తెలుగు వరంగల్ ఫిబ్రవరి 6**
వరంగల్ లెబర్ కాలని నర్సంపేట రొడ్ లొ ఆర్.ఎక్స్. హెల్త్ క్లినిక్ హాస్పిటల్ ను శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అడవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా సయ్యద్ మెసిన్ కాంటెస్ట్ కార్పొరేటర్ 25వ డివిజన్ డాక్టర్ సయ్యద్ అబ్దుల్ రహ్మాన్ మీడియాతో మాట్లాడుతూ.. లెబర్ కాలొని, అబ్బానికుంట. క్రిస్టియన్ కాలనీ,గొర్రె కుంట,జూన్ పాక్ షహీద్ లొని పేద మరియు మధ్యతరగతి ప్రజలకు శ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని,అతి తక్కువ ఫిజు తో సంప్రదించగలరు. మరియు రక్త పరీక్షలు,షుగర్,బిపి వంటి ఆరోగ్య పరీక్షలు నిర్వహించబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్,మీసాల ప్రకాష్,సయ్యద్ వసీం.మాజీ కార్పొరేటర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు సయ్యద్ మోసిన్ కుటుంబానికి అందరూ శుభాకాంక్షలు తెలిపారు మోసిన్ కార్యకర్తలకు అభిమానులకు అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు, అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## కరీంనగర్ 9 వ వార్డులో బీజేపీ గెలుపు కోసం గీతా మూర్తి విస్తృతంగా ప్రచారం

**భారతీయ తెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 6**



మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కరీంనగర్ 9 వ వార్డులో బీజేపీ అభ్యర్థి గాయత్రి దేవికి మద్దతుగా బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు కె.గీతా మూర్తి శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ప్రచారం సందర్భంగా ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని గీతా మూర్తి తెలిపారు. మహిళా నేతలు సుష్మిత, మానస, రమ్య, మమత, అంజలి దేవి, కరుణ శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## పాపం చేసిన వారు ప్రాయశ్చిత్తం చేసుకోవాల్సిందే

తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీలో తప్పులు చేసిన వారికి శిక్షలు తప్పవని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, టిటిడి మాజీ ఇవో ఎల్వీ సుబ్రహ్మణ్యం హెచ్చరించారు. తాను ఒక సామాన్య భక్తుడిగా కోరుతున్నానని.. తప్పు చేసినవారు అంగప్రదక్షిణ చేస్తారో? కోనేటిలో మునుగుతారో తేల్చుకోవాలని అన్నారు. తిరుమలలో శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగంపై శుక్రవారం నాడు టీటీడీ మాజీ ఈవో ఎల్వీ సుబ్రహ్మణ్యం స్పందించారు. 2024లో లడ్డూ ప్రసాదంలో జంతు కొవ్వు కలిసినట్లు సీఎం చంద్రబాబు తనకు చెప్పారని గుర్తు చేసుకున్నారు. లడ్డూ వ్యవహారంపై కూటమి ప్రభుత్వం విచారణ కమిటీ వేసిందన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీబీఐ, సిట్ దర్యాప్తు చేపట్టిందని వివరించారు ఎల్వీ సుబ్రహ్మణ్యం. భవిష్యత్‌లో ఇలాంటి తప్పిదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ఇది కేవలం తప్పిదమే కాదు.. అత్యంత దుర్మార్గమని ఆయన అభివర్ణించారు. వాస్తవాలు త్వరలోనే నిరూపితమవుతాయని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. అక్రమార్కులు శిక్ష అనుభవించా ల్సిందేనని స్పష్టం చేశారు. ఈ పాపాన్ని ఇప్పటికైనా రాజకీయ కోణంలో ఆలోచించొద్దని నిందితులకు హితవు పలికారు. చేసిన పాపాలను ఒప్పుకోండంటూ ఈ చర్యలకు పాల్పడిన వారికి ఎల్వీ సుబ్రహ్మణ్యం సూచించారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధిలో పని చేసే వారిలో చిత్తశుద్ధి లోపించిందని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుమల ప్రసాదంలో రసాయనాలు కలిపి మహాపాపం చేశారని పేర్కొన్నారు. ఈ వ్యవహారంలో అసలు తప్పే జరగలేదన్నట్లు మాట్లాడటం శోచనీయమన్నారు. తప్పు చేసిన వారిలో చిత్తశుద్ధి ఇంకా రావడం లేదని పేర్కొన్నారు. తమకు శిక్షలు పడవనే ధైర్యంతో కొందరు ఉన్నారని ఎల్వీ సుబ్రహ్మణ్యం మండిపడ్డారు. తిరుమల లడ్డూ ప్రసాదం తయారీ కోసం.. రోజూ 13 నుంచి 18 వేల కిలోల నెయ్యి వినియోగిస్తారని టీటీడీ మాజీ ఈవో ఎల్వీ సుబ్రహ్మణ్యం గుర్తు చేశారు.


## ఎం-ప్యానల్ లేకుండా అక్రిడేషన్ నోటిఫికేషన్ నా.?

**» అర్హత ఉన్న అన్ని పత్రికలను వెంటనే ఎం--పానల్ చేయాలి**
**» నిజమైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డ్ ఇవ్వకుంటే ఉద్యమిస్తాం: టీజేఎస్ఎస్**

**భారతీయ తెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 6**
రాష్ట్రంలో అర్హత ఉన్న పత్రికలను ఎం-ప్యానల్ చేయకుండానే అక్రిడేషన్‌కు అప్లై చేసుకోవాలని నోటిఫికేషన్ ఇవ్వడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఇది కేవలం పరిపాలనా నిర్ణయమా.? లేదా చిన్న పత్రికలు, నిజమైన రిపోర్టర్లను పక్కన పెట్టే కుట్రానా.? అనే ప్రశ్నలు తీవ్రంగా వినిపిస్తున్నాయని జర్నలిస్టు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.
ఎన్నికల ముందు మీడియా, ముఖ్యంగా చిన్న పత్రికలు, ఫీల్డ్ రిపోర్టర్లు కాంగ్రెస్‌కు అండగా నిలిచారు. ప్రజా సమస్యలను ముందుకు తీసుకెళ్లారు. టిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. అలాంటి జర్నలిస్టులే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనగదొక్కబడుతున్నారా.? అంటే కాంగ్రెస్ ప్రభుత్వం రిపోర్టర్లను పూర్తిగా పక్కన పెట్టేయడం జరుగుతుందన్నారు.

**ఎం-ప్యానల్ లేకుండా అక్రిడేషన్ అంటే ఎవరికీ లాభం.?**

ఎం-ప్యానల్ అనేది కేవలం ఒక అధికారిక ప్రక్రియ కాదు. పత్రిక నిజమైనదా.? క్రమం తప్పకుండా ప్రచురణ జరుగుతుందా.?
ఫీల్డ్‌లో పని చేసే రిపోర్టర్లు ఉన్నారా.? ప్రజా సమస్యలపై కథనాలు వస్తున్నాయా.? ఈ విషయాలన్నిటిని డిపిఆర్వోలు ఐ అండ్ పి ఆర్ పర్యవేక్షించాలి. కానీ వాళ్ళ పర్యవేక్షణ ఎక్కడ.?
జిల్లా డిపిఆర్ఓల వద్ద జిల్లాల్లో పనిచేసే రిపోర్టర్ల సమాచారం ఉందా.? ఎం పానెల్ చేయకుండా అక్రిడేషన్ ఇస్తే పేపర్ మీద మాత్రమే ఉన్న పత్రికలు, అధికార పార్టీకి అనుకూలంగా పనిచేసే బినామీ మీడియా సంస్థలకే దారితీయదా.?
దీని వల్ల నిజంగా రోడ్డెక్కి వార్తలు తెచ్చే గ్రౌండ్ రిపోర్టర్లు తీవ్రంగా నష్టపోతారు. ఈ విషయం సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఎందుకు గుర్తించడం లేదు.

**చిన్న పత్రికలు అంటే సీఎం రేవంత్ రెడ్డికి గిట్టదా.?**

గత కెసిఆర్ ప్రభుత్వంలో చిన్న పత్రికలకు తీవ్ర అన్యాయం జరిగిందని ప్రతిపక్షంలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలుమార్లు మీడియా ముఖంగా ప్రశ్నించారు. ప్రస్తుతం రేవంత్ సర్కార్ అధికారంలో ఉంది మరి చిన్న పత్రికలకు మీడియాకు ఎందుకు అన్యాయం చేస్తున్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పిన మాటలు అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరిచిపోయారా.? పెద్ద పత్రికలకు ఒక్కరోజు ఇచ్చే అడ్వటైజ్మెంట్ ఖర్చులలో దాదాపు చిన్న పత్రికలు అన్ని బతికి బట్ట కడతాయి. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి ఎందుకు అర్థం చేసుకోవడం లేదు అధికారంలోనికి రావడానికి చిన్న పత్రికల సహాయం కావాలి వచ్చిన తర్వాత తొక్కి వేయాలి ఇదేనా.?.ఈ నిర్ణయంతో ఒక ప్రశ్న స్పష్టంగా వినిపిస్తోంది,
"చిన్న పత్రికలు అంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గిట్టదు అని" పెద్ద పత్రికలకు కోట్ల రూపాయ ప్రకటనలు, చిన్న పత్రికలకు మాత్రం ఎంపానెల్ లేదు. భరోసా లేదు. గుర్తింపు లేదు,
ఇదేనా ప్రజా పాలన.?
ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వం మీడియాకు ఇచ్చిన గౌరవం.?
జర్నలిస్టులతోనే అధికారంలోకి వచ్చి, మీడియా స్వేచ్ఛ గురించి మాట్లాడిన కాంగ్రెస్ ప్రభుత్వం,
ఈరోజు అదే మీడియాను నియంత్రించే ప్రయత్నం చేస్తోందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.
నచ్చినవారికి అక్రిడేషన్,
ప్రశ్నించేవారికి నిరాకరణ..
జర్నలిస్టుల విషయంలో సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నిర్ణయాలు ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతం కాదా.? మొదటగా అర్హత ఉన్న చిన్న పత్రికలకు ఏం ప్యానల్ చేయాలని, ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్న పట్టించుకోకపోవడం బాధాకరంగా మారింది.
కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ముందుగా అర్హత ఉన్న పత్రికలను వెంటనే ఎం-ప్యానల్ చేయాలి.
ఆ తర్వాతే అక్రిడేషన్ ప్రక్రియ చేపట్టాలి.చిన్న పత్రికలు, నిజమైన రిపోర్టర్లకు న్యాయం చేయాలి. లేకపోతే ఇది మీడియాపై దాడిగా, స్వేచ్ఛను హరించే చర్యగా చరిత్రలో మిగిలిపోతుందని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం పేర్కొంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టులను చిన్నచూపు చూడడం ద్వారా కాదు
వారికి గౌరవం ఇవ్వడం ద్వారా మాత్రమే ప్రభుత్వం బలపడుతుందని టీజేఎస్ఎస్ సూచించింది.


## బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్న బుట్టంగారి మాధవ రెడ్డికి మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్ ఎలా ఇచ్చింది..?

**» బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కంచిగారి ప్రవీణ్ ముదిరాజ్**



**భారతీయ తెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 6**
బీసీ రిజర్వేషన్లను అడ్డుకున్న బుట్టంగారి మాధవ రెడ్డికి మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్ ఎలా ఇచ్చిందని బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కంచిగారి ప్రవీణ్ ముదిరాజ్ ప్రశ్నించారు. శుక్రవారం కాచిగూడ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... బీసీ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ పిటిషన్ వేసిన వ్యక్తి మాధవ రెడ్డి అని అన్నారు. మాధవ రెడ్డికి టికెట్ ఇవ్వటంతో బీసీ రిజర్వేషన్లకు మేము వ్యతిరేకమని బీఆర్ఎస్ రాజముద్రతో చెప్పినట్లైందని ఆయన పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీలకు అతీతంగా బీసీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.
బీసీలకు విద్య, ఉపాధి, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ల కోసం జాగృతి సహా బీసీ సంఘాలన్నీ పోరాటం చేస్తున్నాయి.
ఎన్ని రోజులు పోరాటం చేసి, ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి 42 శాతం రిజర్వేషన్ల బిల్లు సాధించామని, కానీ బుట్టంగారి మాధవ్ రెడ్డి సహా మరొక వ్యక్తి దీనిపై పిటిషన్ వేసి అడ్డుకున్నారని ఆరోపించారు. హరీష్ రావుకు మాధవ్ రెడ్డి దగ్గరని, హరీష్ రావు పర్సనల్ లాయర్ తో ఈ కేసు వేయించారని ఆరోపించారు. తెలంగాణలో 56 శాతం ఉన్న బీసీల నోటికాడి బుక్క గుంజుకునే ప్రయత్నం చేసిన వ్యక్తికి టికెట్ ఎలా ఇస్తారని అన్నారు.
బీఆర్ఎస్ కు అసలు బీసీల విషయంలో చిత్తశుద్ధితో లేదని విమర్శించారు. బీసీలంతా బీఆర్ఎస్ పార్టీ వైఖరిని గమనించాలని ఆయన కోరారు.
బీఆర్ఎస్ పార్టీ మాధవ్ రెడ్డికి టికెట్ ఎందుకు ఇచ్చిందో ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇక కాంగ్రెస్ పరిస్థితి అయితే నవ్విపోదురుగాక నాకేటీ సిగ్గు అన్నట్లు ఉందన్నారు.
ప్రజలు ఎవరినీ నమ్మాలో, ఎవరినీ నమ్మొద్దో తెలియని పరిస్థితి నెలకొందన్నారు.
బీసీలకు ఏటా 20 వేల కోట్లు బడ్జెట్ పెడతామని కాంగ్రెస్ చెప్పింది. కానీ గత రెండు బడ్జెట్ లు కలిపి ఏడువేల కోట్లు కూడా నిధులు కేటాయించలేదన్నారు.
బీసీ సబ్ ప్లాన్ సహా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను సవరించుకోవటానికి ఈ బడ్జెట్ మంచి అవకాశమని అన్నారు. ఎన్నికలు వస్తుంటాయి, పోతుంటాయి. కానీ పార్టీలు ఎలా వ్యవహరిస్తున్నాయన్నది ప్రజలు గమనించాలి.
కార్యక్రమంలో బీసీ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు అభిలాష్ గౌడ్, బీసీ సంఘం స్టూడెంట్ గ్రేటర్ హైదరాబాద్ వర్కింగ్ ప్రెసిడెంట్ నితిన్ కార్తిక్ యాదవ్, బీసీ సంఘం నాయకులు బత్తిని బాలరాజ్, రాజ్ కుమార్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి ఇవోగా ముద్దాడ రవిచంద్ర బాధ్యతలు శ్రీవారిని దర్శించుకున్నాక వేదాశీర్వచనం

తిరుమల తిరుపతి దేవస్థానం టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవోగా సీఎంవో ముఖ్యకార్యదర్శి ముద్దాడ రవిచంద్ర శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం సతీసమేతంగా భూవరాహ స్వామిని దర్శించుకున్నారు. ఆ తర్వాత వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా ఆలయంలోకి వెళ్లిన ఆయన.. రంగనాయకుల మండపంలో ఇన్‌ఛార్జ్ ఈవోగా బాధ్యతలు స్వీకరించి శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం రవిచంద్ర మీడియాతో మాట్లాడుతూ.. శ్రీవారి భక్తుడిగా ఎంతో మందికి సేవచేసే భాగ్యం దక్కిందన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వం, భక్తుల నమ్మకాన్ని నిలబెడతానని స్పష్టం చేశారు. టీటీడీ బోర్డు, అధికారులతో పాటు అందరి సలహాలు, సూచనలు తీసుకుని సమన్వయంతో ముందుకు సాగుతానన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా ఉండేలా పరిపాలన కొనసాగిస్తానని చెప్పారు. తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వివాదం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం.. టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్‌ను బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రికి ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న ముద్దాడ రవిచంద్రకు టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు. సీఎంవో ముఖ్య కార్యదర్శిగా ఉంటూనే టీటీడీ ఇన్‌ఛార్జ్ ఈవో బాధ్యతలనూ రవిచంద్ర నిర్వర్తించనున్నారు .

# హుజురాబాద్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పిఆర్టియు నూతన సంవత్సర-2026 క్యాలెండర్ ఆవిష్కరణ

» ఆర్కే వెంకట్ ను ఆహ్వానించిన పీజీహెచ్ఎం సమ్మిరెడ్డి

భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 6
హుజురాబాద్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పిఆర్టియు నూతన సంవత్సర-2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం పిఆర్టియు రాష్ట్ర వర్కింగ్ రిప్ ప్రెసిడెంట్ రావుల కార్ వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో జడ్.పి.హెచ్.ఎస్ ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల పీజీహెచ్ఎం సమ్మిరెడ్డి ఆవిష్కరించారు.

పి ఆర్ టి యు తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్కే వెంకట్ ఈ సందర్భంలో మాట్లాడుతూ.. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణం తనకు జన్మనిస్తే ,తన ఉన్నత విద్యాభ్యాసం జెడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ విద్య తనను విద్యావేత్తగా ,ఉపాధ్యాయ సంఘం నేతగా, మార్గదర్శకునిగా ఎదగడానికి ఎంతో దోహదపడ్డాయని తన పవిత్రమైన జెడ్పిహెచ్ఎస్ పాఠశాలను కనుల విందుగా తిలకించి నమస్కరించి "ప్రభుత్వ బడి" బావిభారత పౌరులను తయారుచేసిన అద్భుతమైన దేవాలయం అని,తను కూర్చున్న పాఠశాల తరగతి గదులను చూసి మురిసి సంతోషాన్ని ,గత స్మృతులను గుర్తుకు తెచ్చుకొని ఆనంద భాష్పాలు చిందించారు ఆర్కే వెంకట్.ఈ పాఠశాలలో చదివిన సందర్భంలో మధురానుభూతులను స్నేహితులతో, ఉపాధ్యాయులతో పంచుకున్న అనుభవాలను నెమరు వేసుకున్నారు. చదువుకున్న ఈ పాఠశాలలో నాడు జగన్మోహన చార్యులు ప్రధానోపాధ్యాయులుగా తన తొలి గురువులుగా పాఠశాలకు అమూల్యమైన సేవలు అందించారని విద్యార్థులకు ఇంగ్లీష్ ప్రావీణ్యతను పెంపొందించి ఉత్తమ ఉపాధ్యాయులుగా హుజూరాబాద్ పట్టణ ప్రజలకు,విద్యార్థులకు అమూల్యమైన సేవలను అందించారని వారి బాటలో నేడు సమ్మిరెడ్డి పీజీహెచ్ఎం పయనించడం ఆదర్శనీయమని ,హర్షనీయమని ఆనందం



వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదవడం వల్ల తనను ఉపాధ్యాయ సంఘాలఉద్యమ నేతగా ,సామాజికవేత్తగా,జన హృదయ నేతగా తీర్చిదిద్దడంలో ప్రభుత్వ పాఠశాలల యొక్క పాత్ర గర్వనీయమని ఆనందం వ్యక్తం చేశారు. నైతిక విలువలు పెంపొందించడంలో నే కాక విద్యార్థుల యొక్క సంపూర్ణ మనో వికాస వ్యక్తిత్వానికి ఆటపాటలతోపాటు వారి సామూహిక ,వ్యక్తిగత నైపుణ్యాలను తీర్చిదిద్దడంలో ప్రభుత్వ పాఠశాలల యొక్క పాత్ర గర్వించదగ్గ విషయమని ఈ సందర్భంలో విద్యార్థులకు మిత్రులకు ,పట్టణ ప్రజలకు ,విద్యాభిమానులకు ప్రభుత్వ పాఠశాలల యొక్క ప్రాధాన్యతను గురించి గొప్పగా వివరించారు.ఇటువంటి గురువులకు నేడు ప్రభుత్వం యొక్క ఆదరణ కరువై ,పని ఒత్తిడి పెరిగి దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని వెంటనే వారికి హెల్త్ కార్డులతో పాటు పెండింగ్ డీఏలను ,పిఆర్సి ,కామన్ సర్వీస్ రూల్స్, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ,రిటైర్మెంట్ అయినా ప్రభుత్వ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని రాబోయే



టీచర్స్ ఎమ్మెల్సీ ఎలక్షన్లో ప్రాథమిక ,ప్రాథమికోన్నత పాఠశాలల ఎస్జిటి ఉపాధ్యాయులకు ఓటు హక్కు కల్పించాలని,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి అంశమైన ప్రభుత్వ సర్వీస్ ఉపాధ్యాయుల కు టెట్ పరీక్షను మినహాయించాలని , తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 25 సంవత్సరాలకు మించి ఎస్జీటీ సర్వీసు చేసిన ఉపాధ్యాయులకు అదనంగా పదివేల ఎల్ఎఫ్ఎల్ హెడ్మాస్టర్ పోస్టులను మంజూరు చేసి ఎస్జీటీ ఉపాధ్యాయులను అప్గ్రేడ్ చేయాలని. మోడల్ స్కూల్ టీచర్లకు జీరో వన్ జీరో పద్ధతి కింద వేతనాలు చెల్లించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఈ సందర్భంలో ఆర్కే వెంకట్ విజ్ఞప్తి చేశారు. తదానంతరము పిఆర్టియు తెలంగాణ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ని జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి వారి టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ తో పాటుగా కరాటే రమేష్, నరేష్ (ఓకినవ మార్షల్ ఆర్ట్స్) మిత్రులు, శ్రేయోభిలాషులుపట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు. ?

# హైడ్రా చీఫ్ రంగనాథ్ కలిసిన మణికొండ ఆల్ కాలనీ సభ్యులు

భారతీయ వెలుగు మణికొండ్/ ఫిబ్రవరి 6



మాణికొండలోని అన్ని కాలనీల ఆర్‌డబ్ల్యుఏల సమాఖ్య అధ్యక్షుడు అర్వపల్లి వంశీ, తిరుమల హిల్స్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి, తిరుమల హిల్స్ కాలనీలోని 6,054 చదరపు గజాల ప్రభుత్వ భూమికి సంబంధించిన విషయాలపై హెచ్‌వైడీఆర్ఏఏ కమిషనర్ రంగనాథ్‌ను కలిశారు.ఈ సమావేశంలో, ప్రతినిధి బృందం సదరు ప్రభుత్వ భూమిలో పార్కు అభివృద్ధి పనులను ప్రారంభించాలని అభ్యర్థించింది. అలాగే, ఆ ??ప్రాంతానికి దీర్ఘకాలిక రక్షణ కల్పించడానికి మిగిలిన భాగానికి ఫెన్సింగ్ వేయడానికి మద్దతు కోరింది. రంగనాథ్ సానుకూలంగా స్పందించి, చర్చించిన విషయాలపై తన మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. అవసరమైన సమన్వయం మరియు తదుపరి చర్యలు చేపట్టాలని ఆయన సీనియర్ అధికారి రాజశేఖర్‌ను ఆదేశించారు.ఈ సమావేశంలో తిరుమల హిల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ పి. అవినాష్, ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు, నివాసితులు రంగచారి మరియు సుభాష్ నారాయణ్ పాల్గొన్నారు.సమాజ ప్రయోజనం కోసం ప్రభుత్వ భూముల పరిరక్షణ మరియు అభివృద్ధికి అధికారులతో కలిసి పనిచేయాలనే తమ నిబద్ధతను సమాఖ్య పునరుద్ఘాటించింది.

# వరంగల్ రైతులకు ఎరువుల సరఫరాపై లోక్‌సభలో స్పష్టత కోరిన ఎంపీ డా. కడియం కావ్య

భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 6



వరంగల్ జిల్లా రైతులకు ఎరువుల సరఫరాపై కేంద్ర ప్రభుత్వాన్ని లోక్‌సభలో రైతుల పక్షాన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య ప్రశ్నించారు. ప్రధానంగా సాగు సీజన్‌లో ఎరువులు సమయానికి అందుతున్నాయా? సబ్సిడీ సరైన విధంగా అమలవుతోందా? అంటూ కేంద్రాన్ని వివరణ కోరారు. దీనికి కేంద్ర రసాయనాలు--ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డా ఇచ్చిన లిఖితపూర్వకంగా సమాధానం ఇస్తూ, రాష్ట్ర స్థాయిలో ఎరువుల లభ్యతను కేంద్ర ప్రభుత్వం పర్యవేక్షిస్తుందని, జిల్లా స్థాయిలో పంపిణీ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన లెక్కల ప్రకారం గత మూడేళ్లుగా వరంగల్ జిల్లాలో యూరియా, డీఏపీ, ఎంఓపీ, ఎన్‌పీకే ఎరువుల లభ్యత "సంతృప్తికరంగా" ఉందని కేంద్రం చెబుతోంది. కానీ గ్రౌండ్ లెవెల్‌లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్రం స్పష్టత ఇవ్వలేదన్నారు. ఎరువుల విక్రయాల్లో ఆధార్ ఆధారిత డీబీటీ విధానం అమలు చేస్తున్నామని, రైతులకు ఎస్ఎంఎస్ ద్వారా ధర, సబ్సిడీ వివరాలు పంపుతున్నామని కేంద్రం చెప్పుకొచ్చింది.ఈ నేపథ్యంలో ఎంపీ డా. కడియం కావ్య స్పష్టంగా స్పందిస్తూ, "కాగితాల మీద లెక్కలు కాదు… రైతులకు పొలాల్లో అవసరమైనప్పుడు ఎరువులు అందడమే అసలు ప్రమాణం అన్నారు. వరంగల్ రైతులకు ఇబ్బందులు రాకుండా ఈ అంశాన్ని నిరంతరం పార్లమెంట్‌లో లేవనెత్తుతాను అని తెలిపారు.

# 11వ వార్డు సమగ్ర అభివృద్ధియే మా లక్ష్యం

- 'బ్యాట్" గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి
- 11వ వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేసిన స్వతంత్ర అభ్యర్థి పరకాల సుకుమారి-శ్రీనివాస్ (డిష్)

భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 6
11వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే మా ప్రధాన లక్ష్యమని, ఈనెల 11న స్టేషన్ఘన్పూర్ పట్టణంలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో 'బ్యాట్" గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని 11వ వార్డు స్వతంత్ర అభ్యర్థి పరకాల సుకుమారి-శ్రీనివాస్(డిష్) ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం 11వ వార్డు కాలనీవాసులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆప్యాయంగా పలకరిస్తూ.. గెలుపు ఆవశ్యతను వివరిస్తూ.. ప్రచారంలో ముందుకు సాగారు. అనంతరం స్వతంత్ర అభ్యర్థి పరకాల సుకుమారి మాట్లాడుతూ.. తను ఆదరించి గెలిపిస్తే.. వృద్ధులకు, వికలాంగులకు ఐదు సంవత్సరాల వరకు హాస్పటల్ గాని, గవర్నమెంట్ ఆఫీసులో గాని,



ఉచితంగా ఆటో వసతి కల్పించబడునని, అదేవిధంగా సంవత్సరకాలం వరకు ప్రతి సంవత్సరం ఒక దుప్పటి (చలికాలంలో) మరియు దసరా పండుగకు ధోతి, చీరే అందిస్తామన్నారు. అలాగే 11వ వార్డులోని గర్భిణీ ఆడబిడ్డకు ఆడబిడ్డ జన్మించినచో ఐదు మొక్కలు (ఎర్రచందనం, శ్రీ గంధం, ఆవకాడ, జామ, అల్ల నేరేడు పండ్ల చెట్టు) ఉచితంగా అందిస్తామని, ప్రతి ఇంటి పరిసరాలలో ఇలాంటి చెత్తాచెదారం లేకుండా శుభ్రత పాటించిన వారిని గుర్తించి ప్రతి సంవత్సరం సద్దుల బతుకమ్మ రోజు సన్మానం చేసి ఆడపడుచుకు తీరే మగవారికి ఒక జత బట్టలు ద్వారా అందించడం జరుగుతుందన్నారు. ప్రతి ప్రతి సంవత్సరం ఇంటి పన్ను నల్ల పన్ను సకాలంలో చెల్లించిన వారికి డ్రా ద్వారా ఉచిత బహుమతులు అందిస్తామన్నారు. ముస్లిం సోదరులకు ఐదు సంవత్సరాల వరకు ఇఫ్తార్ విందు ఉచితంగా ఏర్పాటు చేస్తామని, అలాగే ఐదు సంవత్సరాల వరకు కేబుల్ టీవీ లో ప్రతినెలకు 50 50 రూపాయలు ఉచితంగా రాయితీ ఇవ్వబడునన్నారు. ఆప్తులను కోల్పోయిన కుటుంబాలకు 50 కిలో బియ్యం ఐదు సంవత్సరాల వరకు అందజేస్తామని, ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ప్రతి సంవత్సరం స్కూల్ డ్రెస్ పుస్తకాలు ఉచితంగా అందజేస్తామన్నారు. 11 వ వార్డులోని వీర జవాన్లుగా ఉన్న వారి తల్లిదండ్రులకు ప్రతి సంవత్సరం జనవరి 26న వారికి సన్మానం చేసి ఉచితంగా బట్టలు అందజేస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. నిరంతర మీ సేవకై మీకు అండగా నిలబడే మాకు అవకాశం కల్పించాలని, బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని స్వతంత్ర అభ్యర్థి పరకాల సుకుమారి శ్రీనివాసు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

# విస్తృతంగా.. ఇంటింటి ప్రచారం నిర్వహించిన 13వ వార్డు స్వతంత్ర అభ్యర్థి రడపాక ఆరోగ్యం



- బ్యాటరీ టార్చ్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేసిన రడపాక ఆరోగ్యం

భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 6
మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో స్వతంత్ర అభ్యర్థి రడపాక ఆరోగ్యం విస్తృతంగా ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డులోని ప్రతి వీధి, ప్రతి గల్లీ తిరుగుతూ ప్రజలను కలుసుకుని తమ సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికుల నుంచి మంచి



స్పందన లభించింది.
ప్రజలతో మమేకమై మాట్లాడుతూ.. రాజకీయాలు లాభాల కోసం కాకుండా సేవాభావంతో చేయాలని తాను స్వతంత్రంగా పోటీ చేస్తున్నానని రడపాక ఆరోగ్యం తెలిపారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరించడమే తన ప్రధాన లక్ష్యమన్నారు. ఎన్నికల్లో గెలిపిస్తే వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉండే కౌన్సిలర్‌గా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు అధికారంలో ఉన్నవారు ప్రజల సమస్యలను పట్టించుకోలేదని



విమర్శించిన ఆయన, స్వతంత్ర అభ్యర్థికి ఓటు వేసి అవకాశం ఇస్తే నిజాయితీతో, భయమూ భేదభావమూ లేకుండా పని చేస్తానని పేర్కొన్నారు. ప్రజలే తన బలం, వారి ఆశీర్వాదమే తన విజయమని అన్నారు. ఈనెల 11న స్టేషన్ఘన్పూర్ పట్టణంలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో బ్యాటరీ టార్చ్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాల్సిందిగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాతంగి కుమార్ సింగపురం రవి రాజారపు రవీందర్ జీడీ ప్రసాద్ ప్రతిష్ శేషి కుమార్ రంజిత్ నవీన్ రంజిత్ చింటూ రాజ్ ప్రశాంత్ కుమార్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# 5వ వార్డు అభివృద్ధి, సంక్షేమమే మా లక్ష్యం

- కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి
- 5వ ఓటర్లకు విజ్ఞప్తి చేసిన బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి పాలకుర్తి రాధిక-సోమశేఖర్

భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 6



5వ వార్డు అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని, స్టేషన్ఘన్పూర్ లోనే 5వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతామని, ఈ నెల 11న స్టేషన్ఘన్పూర్ పట్టణంలో జరిగే మున్సిపల్ ఎన్నికలలో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని 5వ వార్డు బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి పాలకుర్తి రాధిక- సోమశేఖర్ వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం బిజెపి పార్టీ నేతలు, నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లను ఆప్యాయంగా పలకరిస్తూ.. బిజెపి గెలుపు ఆవశ్యకతను వివరిస్తూ.. ఎన్నికల ప్రచారంలో ముందుకు సాగారు. అనంతరం బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి పాలకుర్తి రాధిక-సోమశేఖర్ మాట్లాడుతూ.. 5వ వార్డును అభివృద్ధి పథంలో నడిపించడమే కాకుండా ప్రతి అర్హత కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.
వార్డులో నెలకొన్న తాగునీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే మహిళలు, యువత, వృద్ధులు, పేదల సంక్షేమానికి ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తామని పేర్కొన్నారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధులుగా పనిచేస్తామని స్పష్టం చేశారు.
బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయడంలో తాము కృషి చేస్తామని చెప్పారు. ప్రజల సహకారం, ఆశీర్వాదాలతో 5వ వార్డును ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు, కాలనీవాసులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# హడలెత్తించిన పెద్దపులిని పట్టివేత మత్తు ఇంజెక్షన్ ద్వారా బోనులో పెట్టేశారు

- విశాఖకు తరలించనున్నట్లు వెల్లడి
- ఊపిరి పీల్చుకున్న పరిసర గ్రామాల ప్రజలు

రాజమహేంద్రవరం,ఫిబ్రవరి 6 భారతీయ వెలుగు
కొన్ని రోజులుగా హడలెత్తించడంతో పాటు, కంటిమీద కునకు లేకుండా చేసిన పెద్దపులిని ఎట్టకేలకు పట్టుకున్నారు. రాజానగరం మండలం జి.ఎర్రంపాలెం కృష్ణయ్య కాలనీ సమీప పొలాల్లో పులి సంచరిస్తున్నట్లు అటవీశాఖ అధికారులకు సమాచారం అందింది. అప్రమత్తమైన అధికారులు వెంటనే అక్కడికి చేరుకున్నారు. పులికి మత్తు ఇంజక్షన్ ఇచ్చి బోనులో పెట్టేశారు. దీంతో ఆయా ప్రాంతాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. హమ్మయ్య అంటూ అధికారులకు కృతజ్ఞతల తెలిపారు. గత ఆరు రోజులుగా పులి దాడుల్లో పశువులు మృతిచెందడంతో, ప్రజల భద్రత దృష్ట్యా అటవీ శాఖ 'ఆపరేషన్ టైగర్'ని చేపట్టారు. మొత్తానికి ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించి పులిని పట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. నాలుగు గంటలపాటు రెస్క్యూ ఆపరేషన్ చేసి పులిని సురక్షితంగా బంధించినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. మత్తు ఇంజక్షన్ ఇచ్చిన తర్వాత పులి స్పృహ కోల్పోయిందని.. బోన్లో సురక్షితంగా బంధించి విశాఖకు తరలించినట్లు చెప్పారు. ఈ రెస్క్యూ ఆపరేషన్‌ను కన్జర్వేటివ్ ఆఫ్ ఫారెస్ట్ మూర్తి నేతృత్వంలో నిర్వహించారు. అనుభవజ్ఞులైన సిబ్బంది.. పొలాలు, అటవీ ప్రాంతాలు, పశువులపై దాడులు జరిగిన ప్రాంతాల్లో విస్తృతంగా గాలింపు చేపట్టి పులి ఆచూకీ కనుగొన్నారు. పూణెలి నుంచి ఐదుగురు సభ్యులతో కూడిన ప్రత్యేక నిపుణుల బృందం రాజమహేంద్రవరానికి చేరుకుని 'ఆపరేషన్ టైగర్' సక్సెస్ ఫుల్ గా పూర్తి చేశారు. 17 రోజుల తర్వాత పులిని సురక్షితంగా బంధించడంతో స్థానికులు, అధికారులంతా ఊపిరి పీల్చుకున్నారు.

# ప్రభుత్వం మనదే... అధికారం మనదే... అభివృద్ధి చేసే బాధ్యత కూడా మనదే

- స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధి చేసే సత్తా కాంగ్రెస్ ప్రభుత్వానికే ఉంది
- వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ
- ఫిబ్రవరి 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 'చేతి గుర్తు'కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి
- వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య






**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 6**
స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 14, 15వ వార్డుల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎంపీ డా.కడియం కావ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇంటి ఇంటికీ వెళ్లి స్థానిక ప్రజలు, వ్యాపారులు, మహిళలు, వృద్ధులు, చిన్నారులను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వరంగల్ పార్లమెంటు సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ..
ప్రభుత్వం మనదే... అధికారం మనదే... అభివృద్ధి చేసే బాధ్యత కూడా మనదేనని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య స్పష్టం చేశారు. స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ సమగ్రాభివృద్ధి చేసే సత్తా కాంగ్రెస్ ప్రభుత్వానికే ఉందని, అధికారం మన చేతుల్లో ఉన్నప్పుడు మాత్రమే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంపీ పేర్కొన్నారు. ప్రతిపక్షం అభివృద్ధి చేయకపోగా నిధులను దుర్వినియోగం చేస్తుందని విమర్శించారు. ఈ నెల 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేసి ఘనపూర్ మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. రెండేళ్ల క్రితం ప్రజల ఆశీర్వాదాలతో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం పంపిణీ, 200 యూనిట్ల ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం, రైతు భరోసా, రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని వివరించారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధిదీపాలు, విద్యుత్ వంటి మౌలిక వసతుల సమస్యలపై కాంగ్రెస్ అభ్యర్థులకు పూర్తి అవగాహన ఉందని తెలిపారు. వారిని గెలిపిస్తే మున్సిపాలిటీని మరింత అభివృద్ధి పథంలో నడిపించగలమన్నారు. గతంలో కడియం శ్రీహరిని నమ్మి ఓటేసిన ప్రజల విశ్వాసాన్ని ఆయన అభివృద్ధి పనులతో నిలబెట్టుకున్నారని పేర్కొన్నారు. గత పాలకులు మాటలకే పరిమితమైతే, ఎమ్మెల్యే కడియం శ్రీహరి చేసిన పనులు ప్రజల ముందే కనిపిస్తున్నాయని అన్నారు. ఇప్పటికే స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీలో రూ.50 కోట్లతో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని వెల్లడించారు. కేవలం ఏడాది కాలంలోనే రూ.50 కోట్లతో పనులు చేపట్టడం కాంగ్రెస్ పాలనకు నిదర్శనమని చెప్పారు. మరో రూ.50 కోట్లతో మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేయాలంటే ఈ ఎన్నికల్లో 18కి 18 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. స్టేషన్ ఘనపూర్ ప్రజలు అవినీతిపరులను పక్కనపెట్టి అభివృద్ధికి అండగా నిలుస్తున్నారని తెలిపారు. అందుకే ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాల్లో విజయం సాధించిందని గుర్తు చేశారు. ప్రస్తుతం లక్ష్యం ఒక్కటేనని, రూ.100 కోట్లతో స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీని అభివృద్ధి చేయడమే తమ ధ్యేయమని డా.కడియం కావ్య స్పష్టం చేశారు. స్టేషన్ ఘనపూర్ పట్టణాభివృద్ధికి తన ఎంపీ నిధుల నుంచి రూ.3.5 కోట్లను మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఇంటి బాధ్యతలను సమర్థంగా నిర్వహించిన మహిళలు అభివృద్ధి కోసం ముందుకు వచ్చిన వార్డు అభ్యర్థులను ప్రజలు ఆదరించి అండగా నిలవాలని ఎంపీ కోరారు. ఈ ఎన్నికల్లో కార్యకర్తలు వీరసైనికుల్లా పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం శ్రమించాలని పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 'చేతి గుర్తు'కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని డా.కడియం కావ్య ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు అభ్యర్థి పెసరు క్రిష్ణవేణి, 15 వార్డు అభ్యర్థి బొల్లు లక్ష్మీ, వార్డు అబ్జర్వర్లు, ఇంచార్జ్ లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఖాజీపేట దర్గా లో ఘనంగా 'ఫైజాన్ గరీబ్ నవాజ్' 20వ వార్షిక జల్సా




**భారతీయ వెలుగు వరంగల్, ఫిబ్రవరి 6**
ఖాజీపేటలోని ప్రసిద్ధ హజ్రత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబానీ దర్గా షరీఫ్ ఆవరణలో బుధవారం రాత్రి 'ఫైజాన్ గరీబ్ నవాజ్' 20వ వార్షిక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.దారుల్ ఉలూమ్ హనఫియా గరీబ్ నవాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ జల్సాలో ప్రపంచ ప్రఖ్యాత పీర్ తారీఖత్ హజ్రత్ అల్లామా అల్హాజ్ ముఫ్తీ సల్మాన్ అజారీ సాహిబ్ ఖిబ్లా (ముంబై) ప్రత్యేక ప్రసంగం చేశారు.అలాగే హజ్రత్ మౌలానా ఖుస్రో పాషా ముఖ్య ప్రసంగం చేశారు.ఈ కార్యక్రమం ఖుస్రో పాషా అల్మరూఫ్ హజ్రత్ అల్లామా మౌలానా సయ్యద్ గులాం అఫ్జల్ బియాబానీ రిఫాయ్ అధ్యక్షతన నిర్వహించబడింది.సజ్జాదా నషీన్ బర్గా అఫ్జాలియా ఖాజీపేట ఈ సమావేశంలో పాల్గొని వాలి అల్లాహ్ జీవన విధానం,ఇస్లాం సందేశాన్ని వివరించారు.ప్రముఖ పండితుల ప్రసంగాలు ఈ జల్సాలో పలువురు ప్రముఖ ఉలమా, మషాయిఖ్‌లు ప్రసంగించారు. ముఖ్యంగా:
హజ్రత్ మౌలానా ముహమ్మద్ అన్వర్ ముషాహిదీ(యూపీ)
హజ్రత్ మౌలానా సాజిద్ రజా షమ్సీ (సుల్తాన్‌పూర్,యూపీ)
ముఫ్తీ మీర్జా ఆసిఫ్ బేగ్ మిస్బాహి ఖ్వాజా జాఫర్ ఆబిదీన్ ఖ్వాజా ఫసీహుద్దీన్ నిజామీ (వరంగల్)మౌలానా హుసాముద్దీన్ రిజ్వీ ఖాద్రీ మౌలానా సయీద్ అహ్మద్ రిజ్వీ (మెహబూబాబాద్)హాఫీజ్,ఖారీ ముహమ్మద్ తాకీ అన్వర్ తదితరులు.ప్రత్యేక ఏర్పాట్లు,కార్యక్రమ కన్వీనర్‌గా హజ్రత్ ముఫ్తీ ముహమ్మద్ షరాఫుద్దీన్ షాఖాఫీ అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు.మదర్సా విద్యార్థులకు పండితులు తల పాగాలు కట్టారు. మహిళలకు ప్రత్యేక ఏర్పాట్లు చేయగా, 2000 మందికి పైగా లంగర్ ఏర్పాటు చేశారు.ఈ జల్సాకు వేలాది మంది భక్తులు హాజరై ప్రసంగాలు విని ఆనందం వ్యక్తం చేశారు.దర్గా ఖాదీములు, స్థానికులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 8న వేలాది మంది భక్తులతో శ్రీ శ్యామ్ బాబా రథయాత్ర

- బాబా శ్యామ్ రథశోభ యాత్ర కమిటీ చైర్మన్ ఇంద్రకరణ్ అగర్వాల్



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 6**
బాబా శ్యామ్ కు అత్యంత ఇష్టమైన ఫాల్గుణ మాసం ఫిబ్రవరి 8, 2026 న వేలాదిమంది భక్తులతో శ్రీ బాబా శ్యామ్ భారీ రథ్ యాత్రను నిర్వహిస్తున్నట్లు బాబా శ్యామ్ రథశోభ యాత్ర కమిటీ చైర్మన్ ఇంద్రకరణ్ అగర్వాల్, వైస్ చైర్మన్‌లు రామ్‌దేవ్ అగర్వాల్, పురుషోత్తం దాస్ గోయల్ లు తెలిపారు. హైదరాబాద్, బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కమిటీ సలహాదారు చంద్రకాంత్ డకోటియా. కన్వీనర్‌లు అమిత్ అగర్వాల్, రాంనిరంజన్ అగర్వాల్, సంతోష్ అగర్వాల్, నర్సింగ్ జైస్వాల్, జీవన్ భాటి, అభిషేక్ శర్మ, సుశీల్ అగర్వాల్, గోవింద్ పొద్దార్, శ్రీ శ్యామ్ మందిర్ సేవా సమితి అధ్యక్షులు చంద్రకాంత్ డకోటియా, ఉపాధ్యక్షులు కృష్ణ కుమార్ బడేగావ్‌వాలే, కార్యదర్శి ఇంద్రకరణ్ అగర్వాల్, సంయుక్త కార్యదర్శులు రామ్‌దేవ్ అగర్వాల్, రాజ్‌కుమార్ విగ్, కోశాధికారి కపిల్ అగర్వాల్ లతో కలసి వారు మాట్లాడారు. మహాభారతంలోని పాండవులలో ఒకరైన భీముని మనవడైన బర్బరీకుడికి అంకితం చేయబడిన ఖాటు శ్యామ్ జీ ఆలయం భారతదేశం లోని రాజస్థాన్ రాష్ట్రం, సికర్ జిల్లా, ఖాటు గ్రామంలో ఉందని, దక్షిణ భారతదేశంలో మొదటి ఖాటు శ్యామ్ జీ ఆలయం హైదరాబాద్‌లోని కాచిగూడ, వీరన్న గుట్ట పై ప్రసిద్ధి చెందిందని వారు తెలిపారు. ఈ ఆలయాన్ని శ్రీ కంచి కామకోటి పీఠం, శ్రీ శ్యామ్ మందిర్ సేవా సమితి నిర్వహిస్తుందని, ఇక్కడ నిత్యం పూజలు, అభిషేకం, భక్తులకు శ్యామ్ జల్ (పవిత్ర జలం), ప్రసాదాలు పంపిణీ చేస్తున్నామని, శ్రీ శ్యామ్ సంకీర్తన, దీనితోపాటు ప్రతిరోజూ ఆలయ ప్రాంగణంలో ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తుల అన్ని రకాల కోరికలను తీరుస్తున్న బాబా శ్యామ్ కు అత్యంత ఇష్టమైన ఫాల్గుణ మాసంలో శ్రీ శ్యామ్ మందిర్ సేవా సమితి ఆధ్వర్యంలో బాబా శ్యామ్ రథ్ శోభ యాత్ర, జెండాల ఊరేగింపు ను ఫిబ్రవరి 8, 2026న ఉదయం చార్మినార్, మహాదేవ్ ఆలయం నుండి ప్రారంభమై, ఆఫ్జల్ గూంజ్, గౌలిగూడ, చాదర్ ఘాట్, నింబోలి అడ్డా మీదుగా కాచిగూడ లోని వీరన్న గుట్ట శ్రీ శ్యామ్ మందిర్ కు చేరుకుంటుందని, అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించబడుతాయని చెప్పారు. హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల నుండి వేలాదిమంది భక్తులు ప్రత్యేక ప్రాముఖ్యత ఉన్న జెండా (నిషాన్) లతో పాల్గొని రథయాత్ర అనంతరం ఆలయంలో జెండాలను సమర్పిస్తారని అన్నారు. ఈ రథయాత్రలో భక్తులు జండాలు చేతబూని సంగీత వాయిద్యాలతో వచ్చి, భజనలు, కీర్తనలు పాడుతూ, నృత్యాలు చేస్తూ బాబాను ప్రసన్నం చేసుకుని, ఆలయంలో జెండాలను సమర్పిస్తారని, జెండాలు తీసుకువచ్చే భక్తుల కోసం ఆలయ కమిటీ భోజన ఏర్పాట్లను చేసిందని తెలిపారు. అత్యంత వైభవోపేతంగా జరిగే ఈ రథయాత్రను కనులారా వీక్షించడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబా శ్యామ్ ను ప్రసన్నం చేసుకోవాలని వారు కోరారు.

## 15వ వార్డు సమగ్ర అభివృద్ధియే నా లక్ష్యం

- చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి






**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 6**
15వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే మా ప్రధాన లక్ష్యమని, ఈనెల 11న స్టేషన్ఘన్పూర్ పట్టణంలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో 'బ్యాట్' గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బొల్లు లక్ష్మి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పార్టీ నేతలు, కాలనీవాసులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆప్యాయంగా పలకరిస్తూ.. కాంగ్రెస్ పార్టీ గెలుపు ఆవశ్యతను వివరిస్తూ.. ప్రచారంలో ముందుకు సాగారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బొల్లు లక్ష్మి మాట్లాడుతూ..15వ వార్డును అభివృద్ధి పథంలో నడిపించడమే కాకుండా ప్రతి అర్హత కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. వార్డులో నెలకొన్న తాగునీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక సమస్యలను ప్రాధాన్యతగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే మహిళలు, యువత, వృద్ధులు, పేదల సంక్షేమానికి ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తామని పేర్కొన్నారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండే ప్రజా ప్రతినిధులుగా పనిచేస్తామని స్పష్టం చేశారు.
కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయడంలో తాము కృషి చేస్తామని చెప్పారు. ప్రజల సహకారం, ఆశీర్వాదాలతో 5వ వార్డును ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీవాసులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సేవకుడిగా వచ్చాను.. అభివృద్ధియే నా లక్ష్యం

- చేతి గుర్తు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి
- 21వ వార్డు ఓటర్లకు విజ్ఞప్తి
- చేసిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి నాగుల ప్రేమ్ సాయి





**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 6**
మీ వాడిగా.. మీ సేవకుడిగా వచ్చాను 21వ వార్డు అభివృద్ధి నా లక్ష్యం అని, ఈ నెల 11న జమ్మికుంట పట్టణంలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి నాగుల ప్రేమ్ సాయి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పార్టీ నేతలు, నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆప్యాయంగా పలకరిస్తూ.. కాంగ్రెస్ పార్టీ గెలుపు ఆవశ్యకతను వివరిస్తూ.. ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అభ్యర్థి నాగుల ప్రేమ్ సాయి మాట్లాడుతూ.. ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించడమే తన మొదటి ప్రాధాన్యమని పేర్కొన్న ఆయన, తాగునీరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు, వీధి దీపాలు, పారిశుధ్యం, ఆరోగ్యం, విద్య వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ప్రతి సమస్యపై వెంటనే స్పందించే ప్రజా ప్రతినిధిగా ఉండి, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు.
కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన సంక్షేమ పథకాలను గుర్తు చేస్తూ, భవిష్యత్తులో కూడా పేదలు, మధ్యతరగతి ప్రజల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. తనను గెలిపిస్తే పార్టీ నాయకత్వంతో సమన్వయం చేసుకుంటూ 21వ వార్డును ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాలనీవాసులు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 15వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతాం..

- 'కారు" గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి
- 15వ వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేసిన బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి నీలం సుజాత-సుధాకర్
- 15 వార్డులో పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించిన బిఆర్ఎస్ అభ్యర్థి నీలం సుజాత సుధాకర్





**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 6**
ఈనెల 11న స్టేషన్ఘన్పూర్ పట్టణంలో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో తమను ఆదరించి, 'కారు" గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని, గెలిచిన వెంటనే 15వ వార్డును సమగ్రంగా అభివృద్ధి పరిచి, ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతామని టిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి నీలం సుజాత సుధాకర్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లతో కలిసి బిఆర్ఎస్ అభ్యర్థి నీలం సుజాత-సుధాకర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆప్యాయంగా పలకరిస్తూ.. టిఆర్ఎస్ గెలుపు ఆవశ్యతను వివరిస్తూ.. ప్రచారంలో ముందుకు సాగారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ.. ప్రజల ఆశలు- ఆకాంక్షలకు అనుగుణంగా 15వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. వార్డులో డ్రైనేజీ, తాగునీరు, రహదారులు, పారిశుధ్యం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి తొలి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. అలాగే వీధి దీపాలు, పార్కుల అభివృద్ధి, సీసీ రోడ్లు, పేదలకు సంక్షేమ పథకాలు సమర్థంగా అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికి చేరవేయడమే తన బాధ్యతగా భావిస్తున్నానని చెప్పారు. మహిళలు, యువత, వృద్ధుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వెంటనే పరిష్కారం చూపే కౌన్సిలర్‌గా నిలుస్తానని తెలిపారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వృథా చేయకుండా నిజాయితీగా సేవ చేస్తానని, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, నాయకులు, మహిళా నాయకురాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ తోనే హుజురాబాద్ అభివృద్ధి సాధ్యం..

- హుజురాబాద్ మున్సిపల్ పై బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం
- బిఆర్ఎస్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడవెల్లి కొండల్ రెడ్డి



**భారతీయ వెలుగు - హుజురాబాద్:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని బిఆర్ఎస్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎడవల్లి కొండల్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం హుజూరాబాద్ పట్టణంలోని పలు వార్డుల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ విస్తృత ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. బిఆర్ఎస్ చేసిన అభివృద్ధి, అమలు చేసిన పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలోనే హుజురాబాద్ ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిన హుజురాబాద్ కు చేసింది శూన్యం అన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల్లో ఏ ఒక్క పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే తమ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తాయని, హుజురాబాద్ మున్సిపల్ పై బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. హుజురాబాద్ పట్టణ ప్రజలు ఆలోచించి బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# ఎన్నికల్లో పోటీలో ఉన్న ఆర్యవైశ్య అభ్యర్థులను గెలిపించాలి



**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 06:** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీలో ఉన్న ఆర్యవైశ్య అభ్యర్థులను గెలిపించాలని ఆర్యవైశ్య సంఘం నాయకులు ఓటర్లను అభ్యర్థించారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వెనిశెట్టి నటరాజ శేఖర్ మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్ పరిధిలో వైశ్యుల సంఖ్యాపరంగా బాగున్నా ఇప్పటివరకు తమకు ఎక్కువగా ప్రాతినిధ్యం లేకుండా పోయిందని అన్నారు. ఈసారి ఆర్యవైశ్యలకు కొన్ని పార్టీలు అవకాశం కల్పించాయని వెల్లడించారు. రామగుండం కార్పొరేషన్ లోని 52వ డివిజన్ నుండి పోటీ చేస్తున్న చిదురాల నాగరాజుకు, 60వ డివిజన్ నుండి పోటీ చేస్తున్న మోతుపాటి స్వప్న - ఆనంద్ బాబు, 4వ డివిజన్ నుండి పోటీ చేస్తున్న కంకణాల మౌనిక - రాజు, 50వ డివిజన్ నుండి పోటీ చేస్తున్న నగునూరి లక్ష్మీనారాయణ లకు ఆర్యవైశ్య ఓటర్లతో పాటు డివిజన్ ప్రజలు అండగా నిలబడి గెలిపించాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆవునూరి శంకర్, కేసెట్టి శ్రీరాములు, తాటిపెల్లి వెంకన్న, ఆవునూరి శ్రీనివాస్, నీల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సామాన్య కుటుంబ అభ్యర్థి..

- తిరుమల రమేష్ ను కార్పొరేటర్ గా గెలిపించండి



**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 06:** సామాన్య కుటుంబ నేపథ్యం కలిగిన ఆకునూరి తిరుమల రమేష్ ను బీజేపీ పార్టీ 8వ డివిజన్ కార్పొరేటర్ గా గెలిపించండనీ బీజేపీ రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షురాలు బల్మూరి వనిత ఓటర్లను అభ్యర్థించారు. రామగుండం కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 8వ డివిజన్ బాపూజీ నగర్ లో రాజస్థాన్ ఎమ్మెల్యే బద్రి జాట్, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్ తో కలిసి ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం డివిజన్ లో భారీ ర్యాలీ చేపడుతూ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. సామాన్య కుటుంబం నుండి వచ్చిన వ్యక్తిగా, ప్రజల కష్టసుఖాలను చూసిన వారిగా మీ డివిజన్ సమస్యలు తెలిసిన తిరుమల - రమేష్ లను ప్రజలు గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ లీగల్ సెల్ తెలంగాణ కార్యవర్గసభ్యులు అమరేందర్ రావు, ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, రాజస్థాన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ సింగ్, ఎలక్షన్ కన్వీనర్ మెరుగు హనుమంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరులో పలువురు బిఆర్ఎస్‌లో చేరిక

మున్సిపల్ ఎన్నికల వేళ పటాన్‌చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీలు దేవానందం, యాదగిరి యాదవ్, వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ లతో పాటు 500 మంది కార్యకర్తలు మాజీ మంత్రి హరీశ్ రావు నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు. కేసీఆర్ నాయకత్వంలో పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలను బీఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# జమ్మికుంట ఫ్లైఓవర్‌పై బస్సు ప్రమాదం... తృటిలో తప్పిన పెను ప్రమాదం

» ప్రయాణికుల్లో భయాందోళనలు -- ప్రాణనష్టం లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు





**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట: ఫిబ్రవరి 6** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో శుక్రవారం ఫ్లైఓవర్‌పై చోటుచేసుకున్న బస్సు ప్రమాదం తీవ్ర కలకలం సృష్టించింది. హుజురాబాద్ నుంచి జమ్మికుంట పట్టణానికి వస్తున్న ఆర్టీసీ బస్సు ఫ్లైఓవర్‌పై ప్రయాణిస్తున్న సమయంలో అకస్మాత్తుగా అదుపు తప్పి రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన రక్షణ గోడను బలంగా ఢీకొట్టినట్లు ప్రాథమిక సమాచారం.

ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో మహిళలు, వృద్ధులు, ఉద్యోగులు, విద్యార్థులు సహా పలువురు ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తోంది. ఒక్కసారిగా బస్సు అదుపు తప్పడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. బస్సు లోపల ప్రయాణికుల కేకలు, అరుపులు వినిపించడంతో ఫ్లైఓవర్ సమీపంలో ఉన్న ప్రజలు అప్రమత్తమయ్యారు.

స్థానికుల మానవతా స్పందన

ఘటన జరిగిన వెంటనే సమీప ప్రాంత ప్రజలు, దారి వెళ్లే వాహనదారులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. బస్సులో చిక్కుకున్న ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీసేందుకు స్థానికులు ఎంతో చొరవ చూపారు. కొందరు ప్రయాణికులు షాక్‌కు గురవగా, మరికొందరికి స్వల్ప గాయాలు అయినట్లు సమాచారం.

అదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు. అయితే గాయపడిన వారి వివరాలు ఇంకా అధికారికంగా నిర్ధారణ కావాల్సి ఉందని చెప్పారు. కొందరు ప్రయాణికులను జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించినట్లు సమాచారం.

ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు

ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే జమ్మికుంట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. ఫ్లైఓవర్‌పై వాహనాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేసి ట్రాఫిక్‌ను మళ్లించారు. ప్రమాదానికి గురైన బస్సును క్రేన్ సహాయంతో పక్కకు తరలించిన అనంతరం ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

ప్రమాదానికి గల కారణాలపై విచారణ

ఈ ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు విచారణ ప్రారంభించారు. డ్రైవర్ నిర్లక్ష్యం, అధిక వేగం, బ్రేక్ ఫెయిల్యూర్ లేదా రోడ్డుపై జారుడు పరిస్థితుల కారణమా అనే అంశాలపై దర్యాప్తు కొనసాగుతోంది. బస్సు డ్రైవర్‌ను పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం. పూర్తి వివరాలు విచారణ అనంతరం వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.

ఫ్లైఓవర్ భద్రతపై ప్రశ్నలు

జమ్మికుంట ఫ్లైఓవర్‌పై గతంలో కూడా ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్న నేపథ్యంలో, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫ్లైఓవర్‌పై వేగ నియంత్రణ చర్యలు, హెచ్చరిక బోర్డులు, రోడ్డు భద్రత చర్యలను మరింత కఠినంగా అమలు చేయాలని ప్రజలు అధికారులను కోరుతున్నారు.

ఈ ప్రమాదం తృటిలో పెద్ద విషాదంగా మారకుండా తప్పిందని స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కేజీబీవీ పాఠశాలలో వార్షికోత్సవం విద్యార్థినిల చేసాంస్కృతిక కార్యక్రమాల కళా ప్రదర్శన

- విద్యార్థినిలకు ప్రథమ ద్వితీయ బహుమతుల అందజేసిన
- వెల్దుర్తి గ్రామ సర్పంచ్ ఆదర్శ్
- కేజీబీవీ పాఠశాల స్పెషల్ అధికారి ఫాతిమా



**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 6** మెదక్ జిల్లా వెల్దుర్తిమండల కేంద్రంలో గల కేజీబీవీ పాఠశాలలో వార్షికోత్సవ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు కేజీబీవీ ప్రిన్సిపల్ ఫాతిమా బేగం కృష్ణ తేజ మండల విద్యాధికారి సీతారాం పాఠశాల ఉపాధ్యాయ బృందంతో కలిసి జ్యోతి ప్రజ్ఞాపనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీలచ్చే సాంస్కృతిక కళా ప్రదర్శన నిర్వహించి అలరింపజేసి కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. స్థానిక సర్పంచ్ దండం ఆదర్శ్ బిజెపి రాష్ట్ర నాయకుడు అంగడిపేట శ్రీనివాస్ గౌడ్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కార్పొరేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలోనే మంచి విద్యాబోధన జరుగుతుందని కేజీబీవీ విద్యార్థిలను చూస్తే తేటతెల్లమైందని అన్నారు. కేజీబీవీ లో చదివే విద్యార్థినిలు మంచి నైపుణ్యం గల మేధాశక్తితో బయటకు వచ్చి ఉన్నత శిఖరాలను చేరుకొని మీ తల్లిదండ్రుల పేరు ఉపాధ్యాయుల కాకుండా వెల్దుర్తి కేజీబీవీ పాఠశాలను జిల్లా స్థాయిలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో కూడా స్థిరస్థాయిగా నిలిపే విధంగా ఎదగాలని సూచించారు. అనంతరం 2024- 25 సంవత్సరంలో ప్రథమ ద్వితీయ స్థానంలో మంచి మార్కులతో పాసైన విద్యార్థుల ను శాలువలతో సన్మానించి మెమోరండాలను బహుకరించారు. అనంతరం ప్రస్తుతం చదువుతున్న అర్ధవార్షిక పరీక్షల్లో ప్రథమ ద్వితీయ శ్రేణిలో పాసైన విద్యార్థినిలకు మెమొంటోలను బహుకరించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని మిగతా విద్యార్థినిలు కూడా బాగా కష్టపడి చదివి మీరందరూ ప్రథమ స్థానంలో మంచి మార్కులతో సన్మానాలు పొందాలని సూచించారు. అనంతరం కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ ఫాతిమా మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాల మాకు మా విద్యార్థులకు వెల్దుర్తి గ్రామ ప్రజలు అధికారులు నాయకుల అండ దండలు ఉండాలని కేజీబీవీ ల లో ఎటువంటి సమస్యలు ఉన్న అందరి దృష్టికి తీసుకువస్తే ఆ సమస్యను అందరూ కలిసి కేజీబీవీ పాఠశాలలో జరుగుతున్న విద్యార్థుల భవిష్యత్తు కోసం అందరం కృషి చేయాలని ఆమె కొనియాడారుఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం విద్యార్థినిలుపాల్గొన్నారు.

# నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించాలని

- భారతీయ జనతాపార్టీఆధ్వర్యంలో విజయ సంకల్ప సభ కార్యక్రమానికి హాజరైన
- బిజెపి పార్టీ అధ్యక్షులు రామచంద్రరావు
- మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవ నేను రఘునందన్ రావు
- బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్ వాల్దాసుమల్లేష్ గౌడ్
- నర్సాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మురళీధర్ యాదవ్



**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 6** మెదక్ జిల్లా నర్సాపూర్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నర్సాపూర్ మున్సిపల్ విజయ సంకల్ప సభ కార్యక్రమానికి తెలంగాణ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రామచందర్ రావు మెదక్ ఎంపీ రఘునందన్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఓటర్లు ఓటు వేసి గెలిపించాలని వారు తెలియజేశారు కేంద్ర ప్రభుత్వం లో బిజెపి పార్టీ గత మూడు సంవత్సరాల నుండి పరిపాలన తాగుతుంది అంటే భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నని ఆయన భారతదేశానికి చేస్తున్నటువంటి అభివృద్ధి పనులను చూసి బిజెపి పార్టీలో పలు పార్టీల నుండి భారీగా చేరికలు జరుగుతున్నాయని తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనపై తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎంతో వ్యతిరేకత ఏర్పడిందని రైతులు పండించుకునే పంటకు సరైన సమయంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఖాతాలలో రైతు భరోసా ఇప్పటివరకు వేయకపోవడంతో రైతులు అప్పులు చేసి పంట పెట్టుబడికి అత్యధిక వడ్డీలతో డబ్బులను తెచ్చుకొని పంట సాగు చేసుకుంటున్నారు కనికరం లేని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా రైతు ఖాతాలో రైతు భరోసా వేయాలని వారు తెలియజేశారుఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీధర్ యాదవ్ , జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్ నర్సాపూర్ మున్సిపల్ భారతీయ జనతా పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు ,జిల్లా ఇంచార్జ్ బొక్క నరసింహారెడ్డి నర్సాపూర్ మున్సిపల్ ప్రబారి పాపయ్య గౌడ్ మెదక్ జిల్లా బిజెపి నాయకులు, నర్సాపూర్ నియోజకవర్గ బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# నర్సాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీఅభ్యర్థి 12వ వార్డులో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న

- మెదక్ జిల్లా గ్రంధాలయ శాఖ చైర్మన్ తిరుమల సువాసిన్ రెడ్డి



**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 6** మెదక్ జిల్లా నర్సాపూర్ మున్సిపాలిటీ 12 వ వార్డు లో శుక్రవారం నాడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుమ్మరి చెల్మెటి లక్ష్మి నాగేష్ గారికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మున్సిపాలిటీలో సమగ్ర అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ప్రజలు హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ సావిత్రి రెడ్డి, శివంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ ,సీనియర్ నాయకులు రాధా కృష్ణ గౌడ్, శ్రీశైలంయాదవ్, ఫైజాబాద్ శ్రీనివాస్ రెడ్డి, తుల్జారాంపేట్ సర్పంచ్ కిషన్ నాయక్,దాడిగే నరేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు దొబ్బల రాజు, మనోహర్,సునీల్ యాదవ్ కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో ప్రచారం లో పాల్గొని విజయవంతం చేశారు

# నేనున్నాను అంటూ మానవతా దుప్రథంతో ప్రతిపక్ష పార్టీ కార్యకర్త అని ఆలోచించకుండా తమ పార్టీ కార్యకర్తలతో రక్తదానం

» మంగళపర్తి గ్రామంలో ఎవరికి ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకువస్తే తీర్చ గల శక్తి తనకు ఉన్నదని తెలిపిన

» మంగళపర్తి గ్రామ సర్పంచ్ సంధ్య రామకృష్ణ రావు



**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 6**

ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలి అని మానవతమనస్తత్వం అందరికీ ఉండదు నేటి పరిస్థితులను బట్టి ఎవరికి వారే యమునా తేరే అనే స్వార్థపరంగా రక్త బంధాలను లెక్కచేయకుండా బంధాలను తెంచుకొని మానవతాన్ని మరిచినటువంటి ఈరోజుల్లో మానవతాన్ని చాటిన మంగళపర్తి సర్పంచ్ బాలయ్య గారి సంధ్య రామకృష్ణారావు మంగళపర్తి గ్రామానికి చెందిన నీరుడి లక్ష్మయ్యకు రక్తం కావాలని వారికి తెలిపిన వెంటనే తన స్నేహసహకారాలతో సరైన సమయాలలో రక్తాన్ని అందించడం జరిగిందని వారు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గ సమీపంలోని ఉన్నటువంటి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సూరారం మల్లారెడ్డి ఆసుపత్రికి కు తన మిత్రులను తీసుకువచ్చి రక్తదానం ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు మంగళపర్తి గ్రామ ప్రజలు వారి గురించి భారతీయ వెలుగు ప్రతినిధి తో చరవాణి ద్వారా మాట్లాడుతూ మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మంగల్పర్తి గ్రామ సర్పంచ్ గా గతంలో గ్రామంలోని ఎన్నో పనులను చేసిన ఆయనకు తెలంగాణ రాష్ట్రంలో మూడవసారి జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన లో స్థానిక సంస్థ సర్పంచ్ ఎన్నికలలో వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని గ్రామ ప్రజలు పలువురు తెలియజేశారు రిజర్వేషన్ల పర్వంతో మళ్లీ ఓసి మహిళ రావడంతో తాను మరి మంగళపర్తి గ్రామాని మరింత అభివృద్ధి చేయాలని మనస్తత్వంతోనే మళ్లీ సర్పంచ్గా నిలబడితే గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ప్రతిపక్ష కార్యకర్తఅయినా ఆలోచించకుండా తాను ఒక మానవత్వ మనస్తత్వంతో తాను స్వయంగా తన అనుచరులతో ఆసుపత్రికి వెళ్లి సహాయ సహకారాలను అందించారు అంటే ఆయన ఎటువంటి వ్యక్తి అనేది అందరికీ అర్థం చేసుకోవాలని వారు తెలియజేశారు మంగళపర్తి గ్రామంలో ఏ పార్టీ వారైనా తనకి ఆపద వస్తే ముందు ఉండి తన సొంత నిధులతోసహాయం చేసే ఒకే ఒకే వ్యక్తి బాలయ్య గారి రామకృష్ణారావు అని మంగళపర్తి గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు రానున్న రోజుల్లో మంగళపర్తి గ్రామాన్ని వారు ఎంతో అభివృద్ధి చేసే విధంగానే పరిపాలన ఉన్న ప్రభుత్వం ఎటువంటి నిధులు ఇవ్వకుండా కూడా తన సొంత నిధులతో గ్రామాన్ని అభివృద్ధి చేసే విధంగానే వారు పరిపాలన చేస్తారని ఉద్దేశంతోనే మంగళపర్తి గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అభివృద్ధి పనుల్లో ఆలస్యం అయినా అభివృద్ధి పనుల్లో అలతత్వం లేకుండా గ్రామ అభివృద్ధి కోసమే తాను మళ్లీ రెండోసారి సర్పంచ్ గా నిలబడడం జరిగిందని గతంలో వారుచేసిన అభివృద్ధి పనులే వారిని మంగళపర్తి గ్రామ పంచాయతీ సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని అదే కృతజ్ఞతతో మంగళపర్తి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసే ప్రయత్నంలోనే తాను పరిపాలనను సాగిస్తానని తెలియజేశారు

# ఆదరించి ఆశీర్వదించండి..

- అభివృద్ధి చేసే అవకాశం కల్పించండి
- కాంగ్రెస్ పార్టీ 21వ వార్డు అభ్యర్థి గుర్రం హరిబాబు



**భారతీయ వెలుగు -హుజురాబాద్:** హుజురాబాద్ పట్టణంలోని 21వ వార్డు అభివృద్ధి కోసం తనను ఆదరించి ఆశీర్వదిస్తే వార్డును మరింత అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుర్రం హరిబాబు పేర్కొన్నారు. శుక్రవారం 21 వ వార్డులో ఇంటింటికి విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. వార్డులో ప్రజల మద్దతును పొందుతూ ముందుకు సాగుతున్నారు. నేరుగా ఓటర్ల వద్దకు వెళ్లి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో వార్డును మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. వార్డులో మౌలిక సౌకర్యాల ఏర్పాటుతోపాటు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. హుజురాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరం ఖాయమని తనను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వార్డును అభివృద్ధి చేసి చూయిస్తానని స్పష్టం చేశారు.

# భీమేశ్వరాలయ హుండీ ఆదాయం 2.74 కోట్లు

» రెండు రోజులు లెక్కించిన ఆలయ అధికారులు



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయ హుండీల లెక్కింపు శుక్రవారం రెండవ రోజు భీమేశ్వర సదన్ లోని పార్కింగ్ ప్లేస్ లో ఆలయ అధికారులు నిర్వహించారు. 13 రోజులకు గాను రెండవ రోజు 1,01,86,296, మొదటిరోజు 1,72,469 మొత్తం 2,74,62,765 రూపాయల నగదు, బంగారం 75 గ్రాములు 300 మిల్లి గ్రాములు,బంగారం 43 గ్రాముల 500 మిల్లి గ్రాములు,మొత్తం118 గ్రాముల 800మిల్లి గ్రాములు, మొదటి రోజు వెండి 06 కిలోల 800 గ్రాములు, రెండవ రోజు వెండి 4 కిలోల 200 గ్రాములు మొత్తం11 కిలోలు వచ్చినట్లు ఆలయ ఈవో ఎల్. రమాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ హుండీల లెక్కింపులో ఆలయ సిబ్బంది తో పాటు శ్రీ రాజరాజేశ్వర సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

# 22వ వార్డులో బీఆర్ఎస్ దూకుడు...

- అభివృద్ధే అజెండాగా రంగంలోకి తలకొక్కుల శ్యామల-ప్రసాద్
- మాటలతోనే కాదు... రాజకీయ పోరాటంతోనూ ఓటర్లను కదిలిస్తున్న అభ్యర్థి





**భారతీయ వెలుగు -హుజురాబాద్:**

మున్సిపల్ ఎన్నికల వేళ 22వ వార్డు రాజకీయంగా హీట్ పెంచుకుంటోంది. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తలకొక్కుల శ్యామల-ప్రసాద్ ప్రచారంలో చూపిస్తున్న రాజకీయ దూకుడు ప్రత్యర్థి శిబిరాల్లో కలవరం రేపుతోంది. ఇంటింటి ప్రచారం నుంచి వీధి సమావేశాల వరకూ ఆమె చేస్తున్న వ్యాఖ్యలు, అభివృద్ధిపై గట్టి స్వరం, గత పాలనపై పరోక్ష విమర్శలు ఓటర్లలో చర్చకు దారి తీస్తున్నాయి.

ప్రచార వేదికలపై శ్యామల మాట్లాడే తీరులో స్పష్టమైన రాజకీయ పోరాటం కనిపిస్తోంది. “వార్డును ఎవరు పట్టించుకున్నారు? ఎవరు పట్టించుకోలేదు? ప్రజలే గుర్తించాలి” అంటూ ఆమె వేసే ప్రశ్నలు జనాన్ని ఆలోచింపజేస్తున్నాయి. రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక సమస్యలను ప్రస్తావిస్తూ, గతంలో జరిగిన నిర్లక్ష్యాన్ని ఎత్తిచూపడం ప్రచారంలో ప్రధానంగా మారింది.

“ఓటు అడగడానికి మాత్రమే వచ్చే నాయకులు కాదు... గెలిచాక కూడా మీ మధ్యే ఉండే కౌన్సిలర్ కావాలి” అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా బలమైన సందేశాన్ని ఇస్తున్నాయి. ప్రత్యర్థుల పేర్లు చెప్పకుండా, “ఫ్లెక్సీలతో కాదు... పనులతో గుర్తింపు తెచ్చుకున్న నాయకత్వం కావాలి” అంటూ చేసిన వ్యాఖ్యలు వార్డులో చర్చనీయాంశంగా మారాయి.

బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రస్తావిస్తూ, అదే అభివృద్ధి మున్సిపల్ స్థాయిలోనూ కొనసాగాలంటే పార్టీ అభ్యర్థిని గెలిపించాల్సిందేనని ఆమె స్పష్టంగా చెబుతున్నారు. “రాష్ట్ర అభివృద్ధికి బలం బీఆర్ఎస్... వార్డు అభివృద్ధికి అదే బలం కావాలి” అన్న నినాదంతో ప్రచారాన్ని ఉధృతం చేస్తున్నారు.

వీధి సమావేశాల్లో శ్యామల మాటలు మరింత రాజకీయ పదునుతో వినిపిస్తున్నాయి. “ఐదేళ్లు కనిపించని నాయకత్వం మళ్లీ ఇప్పుడు ఎందుకు గుర్తొస్తోంది?” అంటూ ప్రశ్నించడం, “వార్డు ప్రజలకు అందుబాటులో ఉండే కౌన్సిలర్ ఎవరో ఈసారి తేల్చాలి” అంటూ పిలుపునివ్వడం ఓటర్ల నుంచి చప్పట్లు పొందుతోంది. ఈ వ్యాఖ్యలు ప్రత్యర్థులపై నేరుగా కాకపోయినా తీవ్ర ప్రభావం చూపుతున్నాయని రాజకీయ వర్గాలు అంటున్నాయి.

మహిళలు, యువత, వృద్ధుల వద్దకు వెళ్లినప్పుడు కూడా ఆమె రాజకీయ సందేశాన్ని స్పష్టంగా ఉంచుతున్నారు. మహిళలతో “భద్రత, పారిశుధ్యం రాజకీయ హామీలు కాదు... మౌలిక హక్కులు” అంటూ మాట్లాడుతుండగా, యువతతో “వార్డు అభివృద్ధి లేకుంటే ఉపాధి అవకాశాలు రావు” అన్న అంశాన్ని బలంగా వినిపిస్తున్నారు. వృద్ధులతో “మీ సమస్యలు పట్టించుకునే నాయకత్వం ఉండాలి” అంటూ భావోద్వేగంగా మాట్లాడుతున్నారు.

శ్యామల ప్రచారం రోజురోజుకీ దూకుడు పెంచుకుంటుండటంతో ప్రత్యర్థి వర్గాలు డిఫెన్స్‌లోకి వెళ్లినట్టు కనిపిస్తోంది. సాధారణంగా వార్డు ఎన్నికల్లో మౌన ప్రచారమే ఎక్కువగా కనిపించినా, ఈసారి మాత్రం రాజకీయ వాగ్ధాటితో కూడిన ప్రచారం సాగుతుండటం విశేషంగా మారింది. పార్టీ గుర్తుకన్నా అభ్యర్థి రాజకీయ స్పష్టతే కీలకమవుతోందన్న అభిప్రాయం ఓటర్లలో వినిపిస్తోంది. అయితే ప్రస్తుతం మాత్రం 22వ వార్డు ఎన్నికల్లో తలకొక్కల శ్యామల ప్రసాద్ పేరు గట్టిగానే వినిపిస్తోంది.

# మహా జాతరకు పటిష్ట భద్రత

» రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం తో పాటు భీమేశ్వర స్వామి ఆలయంలో ఈనెల14, 15, 16 తేదీల్లో నిర్వహించనున్న మహా శివరాత్రి జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ తరుపున పటిష్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. గురువారం భీమేశ్వరస్వామి ఆలయంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన ఎంట్రీ--ఎగ్జిట్ మార్గాలు, క్యూలైన్లను ఆలయ అధికారులు పోలీస్ సిబ్బందితో కలిసి ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆలయ ప్రాంగణంలో సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జనరల్, వీఐపీ, వీవీఐపీ పార్కింగ్ ప్రదేశాల్లో ట్రాఫిక్ నియంత్రణ చర్యలను పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రశాంత వాతావరణంలో దర్శనం జరిగేలా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. పట్టణంలోని ప్రధాన మార్గాల్లో రూట్ మ్యాప్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి భక్తులకు సులభంగా దర్శనం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లక్షలాది మంది భక్తులు తరలిరానున్న నేపథ్యంలో రహదారులు, పార్కింగ్ సదుపాయాలు, క్యూలైన్ క్రమబద్ధీకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట అదనపు ఎస్పీ చంద్రయ్య, పట్టణ,రూరల్ సీఐలు వీరప్రసాద్, శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు, ఆలయ ఈఈ రాజేష్, డీఈ మైపాల్ రెడ్డి, ఏఈ రామ్ కిషన్ రావు, ఆలయ ఇన్స్పెక్టర్ ఎడ్ల శివసాయి అధికారులు పాల్గొన్నారు.

# భక్తులకు సులభంగా భీమేశ్వర స్వామి దర్శనం

- రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
-వేములవాడలో మహా జాతర ఏర్పాట్ల పరిశీలన



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**

మహా శివరాత్రి జాతర సందర్భంగా భక్తులకు భీమేశ్వర స్వామి దర్శనం సులభంగా అయ్యేలా ఏర్పాట్లు చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు.మహా శివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ శ్రీ భీమేశ్వరస్వామి ఆలయంలో చేస్తున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో ఇంచార్జి కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ముందుగా వీఐపీ దర్శనాల కోసం చేసిన ప్రత్యేక ద్వారం, బారికేడింగ్ ను పరిశీలించి ఆలయ ఈఈ రాజేష్ కు సూచనలు చేశారు. క్యూ లైన్లు పరిశీలించి, నీటి సదుపాయం ఏర్పాట్లను సందర్శించి ఎక్కువ చోట్ల తాగునీటి పాయింట్లు పెట్టి భక్తులకు అందించాలని సూచించారు. అక్కడి నుండి బద్ది పోచమ్మ ఆలయ నిర్మాణం వద్ద ఉన్న ఖాళీ స్థలంలో స్వామివారి ప్రసాదం కౌంటర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కళ్యాణకట్టను పరిశీలించి, పలు సూచనలు చేశారు. మొబైల్ టాయిలెట్ల సంఖ్య మరింత పెంచాలని ఆదేశించారు.

**జాతర వైభవంగా నిర్వహించాలి**

మహా శివరాత్రి సందర్భంగా స్వామి వారి ఆలయాన్ని రంగురంగుల పూలతో అందంగా ముస్తాబు చేసి జాతరను వైభవంగా నిర్వహించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆలయ అధికారులను ఆదేశించారు. పార్కింగ్ స్థలం వద్ద కోడెల టికెట్ కౌంటర్, పందిర్లు, శివార్చన స్టేజీని పరిశీలించారు. మహా శివరాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రణాళిక ప్రకారం ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓ రాధాభాయి, ఆలయ ఈఈ రాజేష్, డీఈలు మధు రఘునందన్, మైపాల్ రెడ్డి,తహసీల్దార్ జయంత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, పట్టణ సీఐ వీరప్రసాద్ వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

# అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తుల ఆహ్వానం

- రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ఈ నెల 9 నుంచి ఆన్లైన్ లో దరఖాస్తులు సమర్పించాలి



**భారతీయ వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల, వేములవాడ**

సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 2026--28 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్ పర్సన్, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఈ నెల 28వ తేదీతో ముగియనున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను జిల్లా పౌరసంబంధాల అధికారికి సమర్పించాలని సూచించారు. యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ http://ipr.telangana.gov.in ద్వారా ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలలో ఆన్ లైన్ దరఖాస్తులను ఈ నెల 9వ తేదీ నుంచి సమర్పించాలని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని

# ముమ్మాటికీ కెసిఆర్ జాతిపితనే... ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి





**మహేశ్వరం: చేవెళ్ల, ఫిబ్రవరి 6. భారతీయ వెలుగు ప్రతినిధి.**

చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చేవెళ్ల టౌన్‌లో ఆమె ఇంటింటి ప్రచారం, రోడ్ షో నిర్వహిస్తూ ప్రజలతో నేరుగా మమేకమయ్యారు.ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, చేవెళ్లలో ఎవరిని అడిగినా మళ్లీ కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. రైతు బంధు, ఇంటింటికి తాగునీరు, పేదల సంక్షేమం కోసం అమలు చేసిన అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు ఇప్పటికీ గుర్తున్నాయని అన్నారు.

పేదల పెద్ద కొడుకులా కేసీఆర్ పింఛన్లను రూ.200 నుంచి రూ.2,000కు పెంచి లక్షలాది కుటుంబాలకు భరోసా కల్పించారని గుర్తుచేశారు. కేసీఆర్ పాలన ఒక స్వర్ణయుగంలా సాగిందని, ఆ పాలనలో ప్రజలకు భద్రత, స్థిరత్వం ఉండేదని పేర్కొన్నారు.ప్రస్తుత ప్రజాపాలన ప్రజాకంఠక పాలనగా మారిందని తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష అని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ప్రతిష్ఠను దెబ్బతీయాలని కొందరు ప్రయత్నిస్తున్నా, ప్రజల గుండెల్లో కేసీఆర్ నిలిచిపోయారని స్పష్టం చేశారు.తమ స్కాంలను ప్రజలు మర్చిపోవాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ కేసీఆర్‌ను దూషిస్తూ తిరుగుతోందని ఆరోపించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మానపల్లి అంగన్వాడీ కేంద్రంలో అన్న ప్రసాన సామూహిక శ్రీమంతాలు అక్షరాభ్యాసనకార్యక్రమంలో పాల్గొన్న

- అంగన్వాడి సూపర్వైజర్ వరలక్ష్మి
- గ్రామ సర్పంచ్ బంజ సోమప్ప

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 6**
మెదక్ జిల్లా వెల్దుర్తిమండల పరిధి మానేపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం నాడు అన్నప్రాసన సామూహిక సీమంతాలు అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొన్న అంగన్వాడి సూపర్వైజర్ వరలక్ష్మి మానేపల్లి గ్రామ సర్పంచ్ బంజ సోమప్ప లు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ జన్మలో స్త్రీజన్మ ఎంతో అపురూపమైనదని ఎన్నో జన్మల పుణ్యఫలమే ఒక బిడ్డకు తల్లి కావడం ఎంతో ఒక అదృష్టంగాభావించే స్త్రీ గర్భిణిగా ఉన్నప్పుడే పుట్టబోయే బిడ్డ




ఆరోగ్యంగా పుట్టాలి అంటే ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాలి అని అంగన్వాడి ఉపాధ్యాయు రాలు గర్భిణీ స్త్రీలకు ఎటువంటి జాగ్రత్తలు ఉంటే పుట్టబోయే శిశువు ఆరోగ్యంగా ఉంటారని నియమ నిబంధన వారు చెప్పినటువంటి గా నిత్యం పాటిస్తే తమకు పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా జన్మిస్తారని వారు తెలియజేశారు నిరుపేదలైనటువంటి గర్భిణీ స్త్రీలకు ఇలాంటి ఇబ్బందులు పడకుండా అంగన్వాడి ఉపాధ్యాయురాలతో ఇంటింటికి తిరిగి వారి ఆరోగ్యం ఎలా ఉందో తెలుసుకోవడమే కాకుండా వారికి శ్రీమంతాలు చేస్తూవారికి పుట్టినటువంటి శిశువులకు అక్షరాభ్యాసం అన్న ప్రసన్న నిర్వహించడం జరుగుతుందని వారు తెలియజేశారు గర్భిణీ స్త్రీలు ఉపాధ్యాయురాలు చెప్పే విధంగా ప్రతి బాలింత క్రమం తప్పకుండా వారు చెప్పినటువంటి నియమ నిబంధనలను పాటిస్తే ఆరోగ్యంగా ఉంటారని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు మంజుల సురేఖ మహేశ్వరి నిర్వహించారు ఐసిడిఎస్ సూపర్వైజర్లు వరలక్ష్మి మాధవి స్థానిక సర్పంచి బంజ సోమప్ప గ్రామస్తులు పాల్గొన్నారు

# అంగన్వాడి భవన నిర్మాణం కోసం ముగ్గు పోసి ప్రారంభోత్సవం చేసిన

- నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి

**భారతీయ వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి ఫిబ్రవరి 6**
ప్రజా పాలన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం మెదక్ జిల్లాలోని నర్సాపూర్ నియోజకవర్గంలో అత్యధిక అభివృద్ధి పనులు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ కె దక్కిందని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. శుక్రవారం మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలో సాయిబాబా దేవాలయ పరిసరాల ప్రాంతంలో అంగన్వాడి భవన నిర్మాణం కోసం స్థానిక సర్పంచి వీరన్నగారికృష్ణారెడ్డి తో కలిసి ముగ్గు పోసి భూమి పూజ కార్యక్రమాలను



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అదనపు తరగతి గదులు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి అభివృద్ధి పరుస్తుందన్నారు. స్థానిక సర్పంచ్ వీరన్న గారికృష్ణారెడ్డి మాట్లాడుతూ. గ్రామంలో తాగునీటి సౌకర్యం వీధిలైట్లు డ్రైనేజ్ సౌకర్యం సిసి రోడ్ నిర్మాణం కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మాసాయిపేట గ్రామాన్ని జిల్లాలోనే కాకుండా రాష్ట్ర స్థాయిలో ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దే విధంగానే తాన పరిపాలనను చేస్తానని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల సహకారంతో ముందుకు మాసాయిపేట గ్రామపంచాయతీని అభివృద్ధి దిశలోనే తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తానని నేను చేస్తున్నటువంటి పనులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తమ కు సహకరించాలని పత్రిక ముఖంగా తెలియజేస్తున్నాను కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరం సమిష్టిగా ఉంటూ ప్రతి ఒక్క అభివృద్ధి పనులను చేసే విధంగా తనకు సహకరిస్తే మాసాయిపేట మండల కేంద్రాన్ని ఎంతో అభివృద్ధి చేసే విధంగానే తాను పరిపాలన సాగిస్తాను అని తెలియజేశారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎటువంటి విభేదాలను పెట్టుకోకుండా తనకు సహకారం ఇవ్వాలని తెలియజేశారుఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారని ఆయన తెలియజేశారు

# పులి జాడ కోసం వెదుకులాట

- కెమెరా ట్రాప్స్.. థర్మల్ డ్రోన్‌లతో పరిశీలన
- నిడిగొండ వైపు వెళ్లినట్లు అధికారుల వెల్లడి

మహారాష్ట్రలోని తిప్పేశ్వర్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ నుంచి బయలుదేరిన మగ పులి లింగాలఘణపురం మండలం కుందారం శివారుకు చేరుకున్నట్లు అటవీశాఖాధికారులు గుర్తించారు. బుధవారం రాత్రి కుందారం శివారులో సంచరించినట్లు స్థానిక రైతులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో లింగాలఘణపురం ఎస్సై బండి శ్రవణ్‌కుమార్ వణ్యప్రాణుల సంరక్షణా విభాగానికి సమాచారాన్ని
చేరవేశారు. దీంతో గురువారం నాడు కుందారం చేరుకున్న అటవీశాఖాధికారులు పులి తిరిగిన ప్రదేశాన్ని పాదముద్రల (పగ్ మార్క్స్) ఆధారంగా పరిశీలించి పులి సంచరిస్తున్నట్లు నిర్ధారించారు.
÷ఔబ్గీ÷తి.తూణవారం పదిరోజులుగా యాదాద్రిభువనగిరి, సిద్ధిపేట జిల్లాలో సంచరించిన పులి.. తాజాగా రెండు రోజుల కిందట జనగామ జిల్లాలోకి ప్ర వేశించింది. మొదట బచ్చన్నపేట మండలంలోకి ప్రవేశించి తిరిగి యాదాద్రిభువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు, శారాజీపేట మీదుగా జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం జీడికల్ నుంచి బుధవారం నాటికి కుందారం శివారులోకి ప్రవేశించింది. అప్పటికే పగ్‌మార్క్స్ ద్వారా పులి ట్రాకర్‌ను పరిశీలిస్తున్న అటవీశాఖాధికారులు.. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ కచ్చితమైన కదలికలను తెలుసుకునేందుకు కెమెరా ట్రాప్స్, థర్మల్ డ్రోన్స్‌తో అన్వేషిస్తుండటం గమనార్హం. కాగా, పులి సంచారం నేపథ్యంలో జిల్లా ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. పులి ఎక్కడి నుంచి ఎటు వైపు వెళుతుందో అర్థంకాక బావుల వద్ద ఉన్న డెయిరీ ఫామ్‌లు, పాడిగేదెలతో పాటుగా ఇతర ప శువులను కాపాడుకునేందుకు రైతులు కంటిమీద కును కు లేకుండా అష్టకష్టాలు పడుతున్నారు. అయితే కుందారం మీదుగా రఘునాథపల్లి మండలం నిడిగొండ వైపుకు పులి వెళ్లినట్లు పాదముద్రల ఆధారంగా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కొండల్‌రెడ్డి నిర్ధారించారు.

# జమ్మికుంటలో కాంగ్రెస్ ప్రచారం హోరెత్తింపు...
# మోతుకులగూడెం చౌరస్తా జనసంద్రంగా మారిన ప్రచార సభ

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట ఫిబ్రవరి 6**
కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో జరుగుతున్న పురపాలక సంఘం ఎన్నికల ప్రచారం రోజురోజుకూ ఉత్కంఠభరితంగా మారుతోంది. ఈ నేపథ్యంలో జమ్మికుంట పట్టణంలోని మోతుకులగూడెం చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎన్నికల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఒడితల ప్రణవ్ బాబు ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రచారాన్ని ముమ్మరం చేశారు.
ఈ సందర్భంగా ఒడితల ప్రణవ్ బాబు మాట్లాడుతూ, జమ్మికుంట పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాల్సిన అవసరం ఉందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల పట్టణం అనేక సమస్యలతో ఇబ్బంది పడుతోందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పారిశుధ్యం వంటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.
ఈ ఎన్నికల ప్రచారంలో 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొనగంటి మధు, 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ



అభ్యర్థి ములుగురి సదయ్య పాల్గొని తమ తమ వార్డుల ప్రజలతో నేరుగా మాట్లాడారు. వార్డు అభ్యర్థులు మాట్లాడుతూ, ప్రజల సమస్యలను దగ్గరుండి తెలుసుకొని పరిష్కరించేందుకు తాము ఎప్పుడూ అందుబాటులో ఉంటామని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.
మోతుకులగూడెం చౌరస్తా వద్ద నిర్వహించిన ఈ ప్రచార కార్యక్రమం జనసంద్రంగా మారింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రచారాన్ని ఉత్సాహంగా కొనసాగించారు. కాంగ్రెస్ పార్టీ జెండాలు, నినాదాలతో ఆ ప్రాంతం మొత్తం కాంగ్రెస్ మయంగా మారింది.
ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాయిని రవి, కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, గుడేపు సారంగపాణి, పంతాటి రవీందర్,



చిన్నింటి నాగేందర్, ఎగ్గని శ్రీనివాస్, ఎనిమిదో వార్డు ఇన్‌చార్జి సాహెబ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.
ప్రచార కార్యక్రమంలో మహిళల పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మహిళలు కాంగ్రెస్ పార్టీ విధానాలకు మద్దతుగా నినాదాలు చేస్తూ అభ్యర్థులకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. యువత కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ నాయకులకు ఉత్సాహం అందించారు.
మొత్తంగా జమ్మికుంట మోతుకులగూడెం చౌరస్తాలో జరిగిన ఈ ఎన్నికల ప్రచారం కాంగ్రెస్ పార్టీ శక్తిని చాటిచెప్పిందని స్థానికులు అభిప్రాయపడ్డారు. రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహంగా ప్రచారం కొనసాగిస్తామని కాంగ్రెస్ నాయకులు వెల్లడించారు.

# అందోలు-జోగిపేట మున్సిపాలిటీలో హోరేత్తుతున్న ఎన్నికల ప్రచారం







- ప్రచారానికి రెండు రోజులే సమయం
- రంగంలోకి దిగుతున్న అధినేతలు
- ఉత్కంఠ రేపుతున్న పురపోరు

**భారతీయ వెలుగు , సంగారెడ్డి ప్రతినిధి**
ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని అగ్ర నేతలను రంగంలోకి దించాలని ప్రయత్నిస్తున్నాయి. ఈ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ తన రెండేళ్ల పాలనకు రెపరెండంగా భావిస్తుంది. దూకుడు మీద బీఆర్ఎస్ పార్టీ ఉండగా బిజెపి పార్టీ చాప కింద నీరులా కొనసాగుతుంది. ఈ మున్సిపాలిటీలో అధికారాన్ని నిలబెట్టుకోవడానికి.. బీఆర్ఎస్ తన ఉనికిని చాటుకోవడానికి సర్వశక్తులను ఒడుగడుతుంటే బిజెపి కూడా తన సత్తాను చాటేందుకు ప్రయత్నిస్తుంది.
శుక్రవారం జోగిపేట పట్టణంలోని 17వ వార్డులో ఉన్న మదీనా మజీద్ వద్ద కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలు వద్ద 17, 18 వ వార్డులకు సంబంధించిన ముస్లింలు ప్రార్థనలు చేసేందుకు వచ్చిన వారిని కలుస్తూ పోటా పోటీగా కోరారు. ఓటర్లను కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలంటూ ఒకపక్క బీఆర్ఎస్ నాయకులు కారు గుర్తుకు, మరోపక్క హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలంటూ కాంగ్రెస్ నాయకులు అభ్యర్థించారు.



కానీ ముస్లింలు మాత్రం బీఆర్ఎస్ పార్టీ వైపు మొగ్గు చూపినట్టు కనిపించింది. ముస్లిం అభ్యర్థులకు ఒక్క సీటు కేటాయించని కాంగ్రెస్ పార్టీపై వారు అసంతృప్తిని వ్యక్తం చేసినట్లునట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా ముస్లింలు ఏ పార్టీకి మద్దతు తెలిపి ఓటు వేస్తారో వేచి చూడాల్సిందే.

# బాండ్ పేపర్ మీద రాసిచ్చిన జేమ్స్ బాండ్ హామీలు ఏమయ్యాయి...

» ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు చురకలంటించిన కేటీఆర్
» గత బిఆర్ఎస్ పాలనలోనే వేములవాడ అభివృద్ధి
» హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ వైఫల్యం
» బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్

**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**
కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీలను అధికారంలోకి రాగానే అమలు చేస్తానని బాండ్ పేపర్ రాసిచ్చిన జేమ్స్ బాండ్ హామీలు ఏమయ్యాయని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ చురకలంటించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం వేములవాడ



పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్, మహంకాళి గుడి చౌరస్తా, చెక్కపల్లి చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటుచేసిన కౌన్సిలర్ అభ్యర్థుల కార్నర్ మీటింగ్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో వేములవాడ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో వేములవాడ అభివృద్ధి కుంటుపడిందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో నాలుగుసార్లు ఓడిపోయి 2023 సాధారణ ఎన్నికల్లో మీరు ఓటు వేయకుంటే చనిపోతానని అనడంతో సానుభూతి పొంది ఎమ్మెల్యే ఎన్నికల్లో గెలుపొందారని, ఎన్నికల సమయంలో ప్రజలకు వంద రూపాయల బాండ్ పేపర్ మీద కాంగ్రెస్ ప్రభుత్వ హామీలను అమలు చేస్తానని మాట ఇచ్చి, మాట తప్పడాని ఎన్నికల బాండ్ పేపర్ హామీని ప్రజలకు చదివి వినిపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంతో అభివృద్ధి సాధ్యం కాదని, ఢిల్లీకి మూటలు మోయడం,ఆర్థికంగా లాభపడం మాత్రమే జరుగుతుందని అన్నారు. మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ గూడూరి ప్రవీణ్, ఏనుగు మనోహర్ రెడ్డి, బిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి

- పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తా...
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**భారతీయ వెలుగు -హుజురాబాద్:**
కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఓటు వేసి మోసపోతే గోసపడుతరని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శుక్రవారం హుజరాబాద్ పట్టణంలోని బీసీ ఎంఎస్ సూపర్ బజార్ రోడ్డులో మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఆయన ఆరోపించారు. రైతుబంధు, వృద్ధులకు రూ.4000 పెన్షన్, మహిళలకు రూ.2500 ఆర్థిక సాయం, తులం బంగారం వంటి హామీలలో ఒక్కటీ ఇప్పటివరకు అమలు కాలేదన్నారు. రైతులకు అవసరమైన యూరియా బస్తాల సరఫరాలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలిపారు. ఎన్నికల సమయం దగ్గరపడగానే ప్రజల



ముందుకు వచ్చి మాయమాటలతో ఓట్లు అడుగుతున్న కాంగ్రెస్ నాయకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి, హామీల అమలుపై గట్టిగా ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతుబంధు బకాయిలు, సన్నబియ్యానికి బోనస్ బకాయిలు, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేకపోవడం, నిరుద్యోగ భృతి గల్లంతు, విద్యా భరోసా కార్డ్ అమలు



కాకపోవడం, ఫీజు రీయింబర్స్‌మెంట్ రెండేళ్లుగా చెల్లించకపోవడం వంటి అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, బీడీ, ఆటో కార్మికులకు ప్రభుత్వం తగిన న్యాయం చేయలేదన్నారు. అభివృద్ధి కొనసాగాలంటే, హుజురాబాద్ నియోజకవర్గ గౌరవం నిలబెట్టాలంటే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి,

**మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకుడు కె.గంగాధర్, జిల్లా విద్యాధికారి యాదయ్య లతో కలిసి 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల సిబ్బంది రాండమైజేషన్ ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ మంచిర్యాల, జిల్లాలో 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఒక బృందానికి 1 పి.ఓ., 1 ఎ.పి.ఓ., 3 ఓ.పి.ఓ. ల చొప్పున బెల్లంపల్లి మున్సిపాలిటీకి 68 బృందాలు, చెన్నూరు మున్సిపాలిటీకి 36 బృందాలు, క్యాతనపల్లి మున్సిపాలిటీకి 45 బృందాలు, లక్షెట్టిపేట మున్సిపాలిటీకి 30 బృందాలు, మంచిర్యాల నగరపాలక సంస్థకు 265 బృందాలు రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సిబ్బంది వారికి కేటాయించిన స్థానాలలో ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేలా సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల విధులు



కేటాయించబడిన సర్వీస్ ఓటర్లు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోవాలని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం బెల్లంపల్లిలో మున్సిపల్ కార్యాలయంలో, చెన్నూర్ లో మున్సిపల్ కార్యాలయంలో, లక్షెట్టిపేటలో మున్సిపల్ కార్యాలయంలో, క్యాతనపల్లిలో మున్సిపల్ కార్యాలయంలో, మంచిర్యాల నగరపాలక సంస్థకు సంబంధించి నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని, 8, 9 తేదీలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని తెలిపారు. సర్వీస్ ఓటర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగం కోసం ఫారం 12, ఓటరు ఎపిక్ కార్డ్ తీసుకువెళ్లవలసి ఉంటుందని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముల్కల్లలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని చెన్నూర్ పట్టణంలో గల అటవీశాఖ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సూపర్ బజార్ ఏరియాలో గల ఆర్.కె.సి.ఓ.ఎ. క్లబ్ లో సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని పాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రం, ఓట్ల లెక్కింపు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులను బానిసలుగా మార్చేందుకే లేబర్ కోడులు : రాష్ట్ర కార్యదర్శి బి. మధు.



– ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులు కాంట్రాక్ట్ కార్మికుల హక్కులను హరించి వారిని కట్టుబానిసలుగా మార్చే విధంగా ఉన్నాయని సీఐటీయు రాష్ట్ర కార్యదర్శి బి. మధు విమర్శించారు. లేబర్ కోడులకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరుగనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఆయన కాంట్రాక్ట్ కార్మికులకు పిలుపునిచ్చారు. మణుగూరు ఏరియా పరిధిలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను కలుసుకొని సమ్మె ప్రచారాన్ని నిర్వహించిన బి. మధు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ తీసుకొచ్చిన లేబర్ కోడుల వల్ల పనిగంటలను 8 నుంచి 12 గంటలకు పెంచే అవకాశం కల్పించారని, అదనపు గంటలకు ఓవర్‌టైమ్ రద్దు చేయడంతో కార్మికుల శ్రమ దోపిడీకి గురవుతోందని అన్నారు. 50 మందికంటే తక్కువ కార్మికులు ఉన్న కాంట్రాక్టర్లకు లైసెన్స్ అవసరం లేకుండా చేయడం వల్ల కాంట్రాక్ట్ కార్మికులకు చట్టబద్ధత లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు.

పాత చట్టాల ప్రకారం కాంట్రాక్టర్ జీతాలు ఇవ్వకపోతే ప్రిన్సిపల్ ఎంప్లాయర్ లేదా ప్రభుత్వంపై బాధ్యత ఉండేదని, కొత్త లేబర్ కోడుల్లో ఆ బాధ్యతను తొలగించడంతో యాజమాన్యాలు జీతాలు ఎగ్గొట్టే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. దీంతో కాంట్రాక్ట్ కార్మికుల పరిస్థితి "పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్టుగా" మారిందని అన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత కోసం ఫిబ్రవరి 12 సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొనాలని సీఐటియు విజ్ఞప్తి చేసింది. సమ్మె ప్రచార కార్యక్రమంలో సీఐటియు జిల్లా అధ్యక్షులు కే. బ్రహ్మాచారి, పినపాక నియోజకవర్గ కన్వీనర్ గద్దల శ్రీను, మణుగూరు మండల కన్వీనర్ కొడిశాల రాములు, సీఐటియు నాయకులు సత్రం పల్లి సాంబశివరావు, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సాయి సుమన్, సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు ఇమాంబి హతిరామ్, భీమయ్య, శ్రీవాణి, గట్టమ్మ, అమృతరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి : కలెక్టర్ జితేష్.వి.పాటిల్

**ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత అన్ని రంగాల్లో ముందుండేలా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుంది. ఎస్పీ రోహిత్ రాజు.**

**చర్ల మండలంలో పోలీసుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన క్రీడా మైదానంలో సిఎం కప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్,ఎస్పీ.**





చర్ల మండలం పూజారి గూడెం శివార్లలో ఎస్సీ ఏ స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్ నిధుల సహకారంతో చర్ల పోలీసుల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మితమైన క్రీడా మైదానంలో సిఎం కప్ ప్రారంభోత్సవానికి శుక్రవారం నాడు జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్,ఎస్పీ రోహిత్ రాజు లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.చర్ల మండలంలోని ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత క్రీడల్లో రాణించాలనే లక్ష్యంతో 75 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించబడిన క్రీడామైదానంలో ఈ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి.భద్రాచలం,దుమ్ముగూడెం,చర్ల మండలాల్లోని యువ క్రీడాకారులు ఈ పోటీలలో పాల్గొననున్నారు.కబడ్డీ,ఖోఖో,వాలీబాల్,అథ్లెటిక్స్, క్యారమ్స్,బ్యాడ్మింటన్ పోటీలలో భద్రాచలం డివిజన్లోని క్రీడాకారులు ఉత్సాహంగా ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.ముందుగా జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని అన్నారు.క్రీడల పట్ల మక్కువ ఉన్న ఏజెన్సీ ప్రాంత యువత తమ ప్రతిభను చాటుకోవడానికి ఈ క్రీడా పోటీలు మంచి అవకాశం అని తెలిపారు. ఇప్పటికే భద్రాచలం,దుమ్ముగూడెం,చర్ల మండలాల్లోని ఎంతోమంది క్రీడాకారులు రాష్ట్రస్థాయి,జాతీయస్థాయి,అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో తమ సత్తాను చాటుకుంటున్నారని,ఇంకా ఎంతో మంది క్రీడాకారులు ఈ ప్రాంతం నుండి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.చర్ల సిఐ రాజు వర్మ కృషితోనే ఈ క్రీడామైదానం త్వరగా క్రీడాకారులకు అందుబాటులోకి వచ్చిందని, ఆయన కృషికి ధన్యవాదాలు తెలియజేశారు.

అనంతరం ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే యువత అన్ని రంగాల్లో రాణించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు.జిల్లాలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే మారుమూల గ్రామాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని,ఇక ముందు కూడా ఏజెన్సీ ప్రాంతవాసుల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు.ఆదివాసీ ప్రజలకు విద్య,వైద్యం,రవాణా సౌకర్యాలను అందించడంలో ఇతర శాఖల సమన్వయంతో పోలీస్ అధికారులు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. ముఖ్యంగా భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఆధ్వర్యంలో చర్ల సీఐ రాజువర్మ నిరంతర కృషితోనే ఈ మైదానం త్వరితగతిన మన ముందుకు వచ్చిందని తెలిపారు.భద్రాచలం డివిజన్లోని క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత స్థాయికి చేరాలని కోరారు.ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక కానున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ సెక్రటరీ పరందామయ్య రెడ్డి,చర్ల సిఐ రాజువర్మ,ఎస్సైలు నర్సిరెడ్డి,కేశవ మరియు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# మీ కష్టాన్ని నా భుజాన వేసుకుంటా ప్రతి ఇంటికి అండగా ఉంటా :. వార్డు సమస్యలను తీరుస్తా..

**సంజీవనగర్18వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పిట్టల బాలరాజ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.. కోఆర్డినేటర్ పరమేశ్వర్ రెడ్డి**

**గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం. ఇంచార్జ్ నూతి రమేష్ ముదిరాజ్ బోళ్ల శ్రీనివాస్**

**వార్డ్ అభివృద్ధి కి కృషి చేస్తా... అభివృద్ధి నా ధ్యేయం ..**



రాష్ట్ర మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు భువనగిరి మున్సిపల్ పరిధిలోని బోనగిరి మున్సిపల్ కోఆర్డినేటర్ ఉప్పల్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే మందమల్ల పరమేశ్వర్ రెడ్డి వార్డ్ ఇంచార్జ్ మాజీ ఎంపీపీ నూతి రమేష్ ముదిరాజ్ మాజీ వలిగొండ సర్పంచ్ బొల్ల శ్రీనివాస్ వారికి స్వాగతం పలికి చాలువతో ఘనంగా సన్మానించారు. 18వ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పిట్టల బాలారాజు గెలిపించాలని ప్రచారంలో నిర్వహించారు. స్థానిక.కార్యకర్తలు,నాయకులతో కలిసి గడపగడపకు వెళ్తూ, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెయ్యి గుర్తుకు ఓటేసి మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించిన భువనగిరి మున్సిపల్ కోఆర్డినేటర్ మందమల్ల పరమేశ్వర్ రెడ్డి నూతిన ముదిరాజ్ బోల్ల శ్రీనివాస్ ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలబడి పనిచేస్తోందని, పేదలు, మధ్యతరగతి వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు.భువనగిరి మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి విజయం సాధిస్తే పట్టణాభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని తెలిపారు.భువనగిరి పట్టణంలోని 18వ వార్డులో ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించడమే తమ ప్రధాన లక్ష్యమని, త్రాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పిట్టల బాలారాజు కి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి అపూర్వమైన మద్దతు లభిస్తోందని, ప్రతి వార్డులో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మాజీ కౌన్సిలర్ పిట్టల సునీత అభ్యర్థులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కానుకూరి ప్రేమ్ కుమార్ మహేష్ ఎడమ పవన్ శివకుమార్ నాగరాజు శేఖర్ కుమార్ చింటూ కార్యకర్తలు, మహిళా నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచులు కృషి చేయాలి,,

**నూతన సర్పంచులను సన్మానించిన ప్రభుత్వ అధికారులు,,**



భీమారం మండల వ్యాప్తంగా నూతనంగా ఎన్నికైన 11 గ్రామపంచాయతీల సర్పంచులను భీమారం మండల ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో భీమారం మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం రోజున ఘనంగా సన్మానించారు, నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంచిర్యాల జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేఖ హాజరయ్యారు, భీమారం మండల ఎంపీడీవో మధుసూదన్ మాట్లాడుతూ నూతన సర్పంచులందరూ ప్రభుత్వం నిర్వహించిన శిక్షణ తరగతులకు హాజరై, తమ యొక్క విధులు బాధ్యతలను తెలుసుకున్నారని, గ్రామంలో ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే సమన్వయంతో సమస్యలను పరిష్కరించడానికి వీలవుతుందని అన్నారు, భీమారం మండల తహసిల్దార్ సదానందం మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచులందరికీ అభినందనలు తెలుపుతున్నట్టు, గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన విషయాలలో రెవెన్యూ శాఖ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు, ఐకెపి ఎపిఎం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతున్నట్టు, మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్టు గ్రామాల్లో సర్పంచులు ప్రజలను సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయాలని అన్నారు, వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్టు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లో ప్రజలు వినియోగించుకునేలా కృషి చేయాలని అన్నారు, భీమారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి వంశీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి పెద్ద పీట వేస్తున్నట్టు గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజల సంక్షేమానికి ఎప్పుడు ముందుంటామని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల పంచాయత్ అధికారి సతీష్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ అంజమ్మ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రజిత, జైపూర్ వైద్యాధికారి ముస్తఫా, ఉపాధి హామీ ఎపిఓ జీనత్, ఎంపీడీవో కార్యాలయ సూపర్డెంట్ సంజీవ స్వామి, పంచాయతీరాజ్ ఏఈ. రాజ్ కుమార్, భీమారం సర్పంచ్ ఉష్క మల్ల విజయలక్ష్మి,



పోలంపల్లి సర్పంచ్ దర్శనాల ప్రమీల, నర్సింగాపూర్ సర్పంచ్ పెద్దల రూప, కాజిపల్లి సర్పంచ్ కొండ శ్యామల, దాంపూర్ సర్పంచ్ చేగొండ కుమార్, ధర్మారం సర్పంచ్ దాసరి మణిదీప్, బూరుగుపల్లి సర్పంచ్ మాడె మల్లేష్, మద్దికల్ సర్పంచ్ పోతం సమ్మన్న, ఆరెపల్లి సర్పంచ్ ఆకుదారి వీరయ్య, వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# పినపాక సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక .



పినపాక మండల కేంద్రంలో సత్యమేవ జయతే పినపాక ప్రెస్ క్లబ్ (రిజిస్ట్రేషన్ నెం. 65/22) నూతన కమిటీని శుక్రవారం రాళ్లవాగు పెద్దమ్మ గుడి వద్ద ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మొత్తం 16 మంది సభ్యులతో ఈ కమిటీ ఏర్పాటైంది. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా కొంపెల్లి సంతోష్ గెలుపొందగా, ఉపాధ్యక్షులుగా గొడిశాల యోగి ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా గుడికందుల రాజశేఖర్, కోశాధికారిగా గాడుదుల దిలీప్ కుమార్, గౌరవ అధ్యక్షులుగా నిట్ట వెంకటేశ్వర్లు ఎంపికయ్యారు.

అలాగే గౌరవ సలహాదారుగా నిమ్మ లింగారెడ్డి, సాంస్కృతిక--క్రీడా విభాగం బాధ్యతలను బోడ లక్ష్మణరావు చేపట్టారు. సహాయ కార్యదర్శిగా రేసు కోటేశ్వరరావు, సలహాదారులుగా కొంపెల్లి మల్లేష్, నాగేష్ కొంపెల్లి నియమితులయ్యారు. సభ్యులుగా గుమాస్ వెంకటేశ్వర్లు, దొడ్డ శ్రీనివాసరావు, తోకల శంకర్, మహమ్మద్ రియాజ్, వీరముష్టి ఉదయ్ కుమార్, అండం యాకన్నలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా గౌరవ న్యాయ సలహాదారులు ప్రముఖ న్యాయవాది కర్నే రవి, సీనియర్ జర్నలిస్టులు బిల్లా నాగేంద్రబాబు, శ్రీరామ్ బృహస్పతి, కర్నే బాబు, సుధీర్ బాబు తదితరులు హాజరై నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కొంపెల్లి సంతోష్ మాట్లాడుతూ పాత్రికేయుల హక్కులు, సమస్యల పరిష్కారానికి తమ ప్రెస్ క్లబ్ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. పినపాక మండలంలోని పాత్రికేయులందరికీ అక్రిడేషన్‌తో సంబంధం లేకుండా ఇంటి స్థలాలు కేటాయించి, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని గౌరవ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లును కోరారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకువస్తే, అధికారుల వరకు చేరవేసే బాధ్యతను సత్యమేవ జయతే ప్రెస్ క్లబ్ తీసుకుంటుందని స్పష్టం చేశారు.

Publishers Gunnala lavanya Printers VASISTA PRINTERS Pothuganti Rajanna, 18-97#306, 3rd Floor, Rajini gandha Complex , kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Aditar Gunnala Anilreddy Phone 9642844456, 9705043131